# సూర్య

జాతీయ తెలుగు దినపత్రిక

తెలుగు

3rd ANNIVERSARY

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | మంగళవారం 12 నవంబర్, 2024 | సంపుటి : 03 / సంచిక : 285/ పేజీలు : 8 / వెల : రూ.5/-





మెగా డీఎస్సీ ఉచిత కోచింగ్ స్క్రీనింగ్ పరీక్ష వాయిదా..!



## బడ్జెట్‌కు ఏపీ క్యాబినెట్ ఆమోదం

- ఎన్టీఆర్ విగ్రహానికి సీఎం చంద్రబాబు నివాళి అర్పించారు
- రాజధాని రైతులను మంత్రి నారా లోకేశ్ ఆప్యాయంగా పలకరించారు
- అమరావతి ఉద్యమంలో కీలక పాత్ర పోషించారంటూ అభినందించారు
- సూపర్ సిక్స్ హామీలు నెరవేర్చే దిశగా బడ్జెట్ ఉంటుంది : తెదేపా నేతలు

**అమరావతి:** సీఎం చంద్రబాబు అధ్యక్షతన ఏపీ రాష్ట్ర మంత్రివర్గ సమావేశం నిర్వహించారు. ఇందులో 2024-25 వార్షిక బడ్జెట్‌కు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. మరికాసేపట్లో ఏపీ అసెంబ్లీలో బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. అంతకుముందు వెంకటపాలెంలో ఎన్టీఆర్ విగ్రహానికి సీఎం చంద్రబాబు నివాళి అర్పించారు. మంత్రులు నారా లోకేశ్, నారాయణ, పార్థసారథి, కొండపల్లి శ్రీనివాస్, సవిత, తెదేపా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నివాళి అర్పించారు. రాజధాని రైతులను మంత్రి నారా లోకేశ్ ఆప్యాయంగా పలకరించారు. అమరావతి ఉద్యమంలో కీలక పాత్ర పోషించారంటూ అభినందించారు. సూపర్ సిక్స్ హామీలు నెరవేర్చే దిశగా బడ్జెట్ ఉంటుందని తెదేపా నేతలు తెలిపారు.



## తెలుగు రాష్ట్రాలకు ఉగ్ర ముప్పు..

**పోలీస్, భద్రతా సంస్థలను అలెర్ట్ చేసిన NIA..!**

**దేశంలో రోజురోజుకూ పెరుగుతున్న ఉగ్రవాద సంస్థ హిజ్బ్-ఉత్-తహ్రీర్ నెట్‌వర్క్‌పై జాతీయ దర్యాప్తు సంస్థ అప్రమత్తమైంది. ఐసిస్ తర్వాత భారత్‌కు ఈ ఉగ్రవాద సంస్థ అతిపెద్ద ముప్పుగా మారుతోంది. ఇటీవల జరిగిన రెండు రోజుల ఉగ్రవాద వ్యతిరేక సదస్సులో ఈ సంస్థ దేశానికి పెద్ద ముప్పుగా NIA అభివర్ణించింది.**

పేర్లు మారతాయి..కానీ ఆ ఉగ్రమూకల లక్ష్యం ఒక్కటే. భారత్‌లో విధ్వంసాలు సృష్టిస్తూ దేశాన్ని అన్ని విధాలుగా అస్థిరపర్చడమే ఆ ఉగ్రసంస్థల ఉమ్మడి ఎజెండా. నేరుగా సరిహద్దుల్లో భారత్‌తో తలపడలేని పాకిస్తాన్ వంటి శత్రు దేశాలు భారత్‌లోనే ఉగ్రవాద భావజాలాన్ని పెంచి పోషిస్తూ.. వారికి అవసరమైన ఆయుధాలు, పేలుడు పదార్థాలు, ఇతర సాంకేతిక, ఆర్థిక సహాయం అందజేస్తున్నాయి. ఈ క్రమంలో లష్కర్-ఏ-తోయిబా, హిజ్బుల్ ముజాహిదీన్, జైష్-ఏ-మహ్మద్, ఇండియన్ ముజాహిదీన్.. ఇలా ఎన్నో ఇస్లామిక్ ఉగ్రవాద సంస్థలు భారత్‌లో విధ్వంసాలకు ప్రయత్నించాయి. స్థానికంగా ఉన్నకొందరు యువకులనే మానవ వనరులుగా మార్చుకుని, ఉగ్రవాదం నూరిపోసి విధ్వంసాలు సైతం సృష్టించాయి. ముంబై మారణహోమం, హైదరాబాద్ గోకుల్ చాట్ పేలుడు.. ఇలా

..2వ పేజీలో

## రూ.2.94 లక్షల కోట్లతో..


# ఏపీ బడ్జెట్..!

**తల్లికి వందనం.. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం...**

ఏపీ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. శాసనసభలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు.

- వివిధ రంగాలకు కేటాయింపులిలా..
- పాఠశాల విద్య - రూ.29,909 కోట్లు
- వ్యవసాయం, అనుబంధ రంగాలు - రూ.11,855 కోట్లు
- ఎస్సీ సంక్షేమం - రూ.18,497 కోట్లు
- ఎస్టీ సంక్షేమం - రూ.7,557 కోట్లు
- బీసీ సంక్షేమం - రూ.39,007కోట్లు
- మైనార్టీల సంక్షేమం - రూ.4,376 కోట్లు
- మహిళా శిశు సంక్షేమం - రూ.4,285 కోట్లు
- మానవ వనరుల అభివృద్ధి - రూ.1,215 కోట్లు
- ఉన్నత విద్య - రూ.2,326 కోట్లు
- ఆరోగ్య రంగం - రూ.18,421 కోట్లు
- పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధికి - రూ.16,739 కోట్లు
- పట్టణాభివృద్ధి - రూ.11490 కోట్లు
- గృహ నిర్మాణం - రూ.4,012 కోట్లు
- జలవనరులు - రూ.16,705 కోట్లు
- పరిశ్రమలు, వాణిజ్యం - రూ.3,127 కోట్లు
- ఇంధన రంగం - రూ.8,207 కోట్లు
- రవాణా, రోడ్లు, భవనాలు - రూ.9,554 కోట్లు
- యువజన, పర్యాటక, సాంస్కృతికం - రూ.322 కోట్లు
- పోలీస్ శాఖ - రూ.8,495 కోట్లు
- పర్యావరణ, అటవీ, శాస్త్ర, సాంకేతిక శాఖ - రూ.687 కోట్లు
- శాసనసభలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్

2 లో



**అమరావతి :** ఏపీ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. శాసనసభలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. 2024-2025 ఆర్థిక సంవత్సరానికి రూ.2,94,427.25 కోట్లతో వార్షిక బడ్జెట్‌ను సభ ముందుకు తీసుకొచ్చారు. బడ్జెట్‌లో రెవెన్యూ వ్యయం అంచనా రూ.2,35,916.99 కోట్లు, మూలధన వ్యయం అంచనా రూ. 32,712.84 కోట్లుగా పేర్కొన్నారు. రెవెన్యూ లోటు రూ. 34,743.38 కోట్లు, ద్రవ్య లోటు రూ. 68,742.65 కోట్లుగా పయ్యావుల తన బడ్జెట్ ప్రసంగం ద్వారా వెల్లడించారు. బడ్జెట్‌లో వివిధ కీలక రంగాలకు పెద్ద మొత్తంలో నిధులు కేటాయించారు.

**తల్లికి వందనం.. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం...** ఎన్ని సవాళ్లు ఎదురైనా ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు సీఎం చంద్రబాబు నాయకత్వంలో కృషి చేస్తామని మంత్రి పయ్యావుల పేర్కొన్నారు. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా 'తల్లికి వందనం' పథకానికి నిధులు కేటాయిస్తామన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదివే 1-12వ తరగతి విద్యార్థుల తల్లులకు ఆర్థిక సహాయం అందిస్తామని తెలిపారు. పేదరికం కారణంగా ఏ ఒక్కరూ విద్యకు దూరం కాకూడదనేది తమ ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. త్వరలోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని ప్రారంభిస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. ఆ తర్వాత వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు వ్యవసాయ బడ్జెట్‌ను సభలో ప్రవేశపెట్టారు. అనంతరం సభను ఎల్లుండికి వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ అయ్యన్నపాత్రుడు ప్రకటించారు.

**శాఖల వారీగా కేటాయింపులు ఇవీ..**

పాఠశాల విద్య - రూ.29,909 కోట్లు

వ్యవసాయం, అనుబంధ రంగాలు - రూ.11,855 కోట్లు

ఎస్సీ సంక్షేమం - రూ.18,497 కోట్లు

ఎస్టీ సంక్షేమం - రూ.7,557 కోట్లు

బీసీ సంక్షేమం - రూ.39,007కోట్లు

## ప్రతిపక్ష హోదా ఇస్తేనే..

# అసెంబ్లీకి వస్తాననడం సిగ్గుచేటు

**ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీలో అడుగు పెడతాననడం వైకాపా అధ్యక్షుడు జగన్ అవివేకం**

- ఆయన తీరు అత్త మీద కోపం దుత్తపై చూపినట్లుగా ఉందని ఎద్దేవా
- ప్రజలు ఓట్లేసింది.. అసెంబ్లీ మీద అలగడానికో, మైకు ఇస్తేనే వెళ్తానని మారాం చేయడానికో కాదు
- మిమ్మల్ని ఎమ్మెల్యేగా గెలిపించింది ఇంట్లో కూర్చొని సొంత మైకుల్లో మాట్లాడేందుకు కాదు
- ప్రజా సమస్యల పట్ల అధికార పక్షాన్ని నిలదీసేందుకు ప్రజలు ఇచ్చిన గొప్ప అవకాశం
- ప్రతిపక్షం లేకుంటే సభలోనే ప్రజాపక్షం అవ్వాలనే ఇంగితం కూడా లేకపోవడం బాధాకరం
- 1994లో కాంగ్రెస్ పార్టీ 26 సీట్లకే పరిమితమైనా కుంగిపోలేదు
- మీలా హోదా కావాలని మారాం చేయలేదు. 26 మంది సభ్యులతో సభలో ప్రజల పక్షంగా నిలబడ్డాం
- హోదా లేకున్నా రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గే ప్రజా సమస్యలపై తమ గొంతు వినిపించారు
- అసెంబ్లీ ప్రజాస్వామ్య దేవాలయం..ఇప్పటికైనా అసెంబ్లీకి వెళ్లండి. ప్రభుత్వ వైఫల్యాలపై నిలదీయండి..
- ధైర్యం లేకుంటే వైకాపా శాసనసభా పక్షం మొత్తం రాజీనామాలు చేయండి..
- అప్పుడు ఇంట్లో కాదు.. ఎక్కడైనా కూర్చుని తాపీగా మాట్లాడుకోండి" : ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల

2 లో

**విజయవాడ:** ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీలో అడుగు పెడతాననడం వైకాపా అధ్యక్షుడు జగన్ అవివేకం, అజ్ఞానానికి నిదర్శనమని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల విమర్శించారు. ఆయన తీరు అత్త మీద కోపం దుత్తపై చూపినట్లుగా ఉందని ఎద్దేవా చేశారు. ఈ మేరకు జగన్‌ను ఉద్దేశిస్తూ షర్మిల ఓ ప్రకటన విడుదల చేశారు. "ప్రజలు ఓట్లేసింది.. అసెంబ్లీ మీద అలగడానికో, మైకు ఇస్తేనే వెళ్తానని మారాం చేయడానికో కాదు. మిమ్మల్ని ఎమ్మెల్యేగా గెలిపించింది ఇంట్లో కూర్చొని సొంత మైకుల్లో మాట్లాడేందుకు కాదు. మీ స్వయం కృతాపరాధం ప్రతిపక్ష హోదాకి దూరం చేస్తే.. ఆ హోదా



ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీలో అడుగు పెడతాననడం వైకాపా అధ్యక్షుడు జగన్ అవివేకం, అజ్ఞానానికి నిదర్శనమని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల విమర్శించారు.

## వర్రా అసభ్యకర పోస్టులు..

**తాడేపల్లి కార్యాలయం నుంచే..**

- నిందితులు వాడిన భాష అసభ్యకరంగా ఉంది
- అరబ్ దేశాల్లో అయితే తీవ్ర శిక్షలు ఉంటాయి
- సీఎం, డిప్యూటీ సీఎం కుటుంబాలపై తీవ్రమైన దూషణలు
- వర్రా రవీందర్‌రెడ్డి గతంలో భారతి సిమెంట్స్‌లో పని చేశాడు
- న్యాయమూర్తులకు వ్యతిరేకంగా కూడా పోస్టులు పెట్టారు
- మహిళా కుటుంబసభ్యులు, వారి పిల్లలపై పోస్టులు పెట్టారు
- ఇలాంటి వారిని 45 మందిని గుర్తించాం
- నిందితులపై పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశాం
- నాయకుల ఫొటోలు మార్ఫింగ్ చేసి పోస్టులు పెట్టేవారు
- నిందితులకు 40 యూట్యూబ్ ఛానెళ్లు ఉన్నట్లు గుర్తించాం
- సభ్య సమాజం అసహ్యించుకునేలా వారి పోస్టులు ఉన్నాయి
- మహిళలపై ఇలాంటి పోస్టులు పెట్టిన వారిని రాక్షసజాతికి చెందినవారిగా భావిస్తున్నాం : కర్నూల్ రేంజ్ డీఐజీ ప్రవీణ్

**కడప:** సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, హోం మంత్రి అనిత తదితరులపై అసభ్యకర పోస్టుల కేసులో నిందితులను పట్టుకునేందుకు బృందాలుగా ఏర్పడి గాలింపు చర్యలు చేపట్టినట్లు కర్నూల్ రేంజ్ డీఐజీ కోయా ప్రవీణ్ తెలిపారు. ఆదివారం మార్కాపురం సమీపంలో నిందితులను అదుపులోకి తీసుకున్నామన్నారు. అసభ్యకర పోస్టుల కేసులో

..2వ పేజీలో



సూర్య

మంగళవారం 12 నవంబర్, 2024

## ప్రతిపక్ష హోదా ఇస్తేనే..

# అసెంబ్లీకి వస్తాననడం సిగ్గుచేటు: షర్మిల

(మొదటిపేజి తరువాయి)

ఇస్తేనే అసెంబ్లీలో అడుగు పెడతాననడం మీ అవివేకం, అజ్ఞానానికి నిదర్శనం. అసెంబ్లీ ప్రజాస్వామ్య దేవాలయం. ప్రజా సమస్యల పట్ల అధికార పక్షాన్ని నిలదీసేందుకు ప్రజలు ఇచ్చిన గొప్ప అవకాశం. ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజా గొంతుకయ్యే అవకాశం వైకాపాకు ప్రజలు ఇస్తే.. ప్రతిపక్ష హోదా ఇస్తేనే వస్తామనడం సిగ్గు చేటు. ప్రతిపక్షం లేకుంటే సభలోనే ప్రజాపక్షం అవ్వాలనే ఇంగితం కూడా లేకపోవడం బాధాకరం. 1994లో కాంగ్రెస్ పార్టీ 26 సీట్లకే పరిమితమైనా కుంగిపోలేదు. మీలా హోదా కావాలని మారాం చేయలేదు. 26 మంది సభ్యులతో సభలో ప్రజల పక్షంగా నిలబడ్డాం. 2014లో కేంద్రంలో 44 సీట్లకే పరిమితమైనా.. 2019లో 52 సీట్లే వచ్చినా ప్రతిపక్ష హోదా కావాలని అడగలేదు. హోదా లేకున్నా రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గే ప్రజా సమస్యలపై తమ గొంతు వినిపించారు. ఇప్పటికైనా అసెంబ్లీకి వెళ్లండి. ప్రభుత్వ వైఫల్యాలపై నిలదీయండి. అసెంబ్లీకి వెళ్లే దమ్ము, ధైర్యం లేకుంటే వైకాపా శాసనసభా పక్షం మొత్తం రాజీనామాలు చేయండి. అప్పుడు ఇంట్లో కాదు.. ఎక్కడైనా కూర్చుని తాపీగా మాట్లాడుకోండి" అని షర్మిల ఘాటుగా పేర్కొన్నారు.

## రూ.2.94 లక్షల కోట్లతో

# ఏపీ బడ్జెట్..!

(మొదటిపేజి తరువాయి)

మైనార్టీల సంక్షేమం – రూ.4,376 కోట్లు
మహిళా శిశు సంక్షేమం – రూ.4,285 కోట్లు
మానవ వనరుల అభివృద్ధి – రూ.1,215 కోట్లు
ఉన్నత విద్య – రూ.2,326 కోట్లు
ఆరోగ్య రంగం – రూ.18,421 కోట్లు
పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధికి – రూ.16,739 కోట్లు
పట్టణాభివృద్ధి – రూ.11490 కోట్లు
గృహ నిర్మాణం – రూ.4,012 కోట్లు
జలవనరులు – రూ.16,705 కోట్లు
పరిశ్రమలు, వాణిజ్యం – రూ.3,127 కోట్లు
ఇంధన రంగం – రూ.8,207 కోట్లు
రవాణా, రోడ్లు, భవనాలు – రూ.9,554 కోట్లు
యువజన, పర్యాటక, సాంస్కృతికం – రూ.322 కోట్లు
పోలీస్ శాఖ – రూ.8,495 కోట్లు
పర్యావరణ, అటవీ, శాస్త్ర, సాంకేతిక శాఖ – రూ.687 కోట్లు

## మెగా డీఎస్సీ ఉచిత కోచింగ్ స్క్రీనింగ్

# పరీక్ష వాయిదా..!

### కొత్త తేదీపై ఉత్కంఠ

**రాష్ట్రంలోని నిరుపేద నిరుద్యోగులకు మెగా డీఎస్సీకి ఉచిత కోచింగ్ ఇచ్చేందుకు కూటమి సర్కార్ ముందుకొచ్చిన సంగతి తెలిసిందే. ఇప్పటికే దరఖాస్తు ప్రక్రియ పూర్తికాగా అదివారం స్క్రీనింగ్ టెస్ట్ జరగాల్సి ఉంది. కానీ ఈ పరీక్ష వాయిదా పడింది. దీంతో కొత్త తేదీ ఎప్పుడో.. కోచింగ్ ఎప్పటి నుంచి ప్రారంభం అవుతుందో తెలియక అభ్యర్థులు గందరగోళం పడుతున్నారు..**

**అమరావతి :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మెగా డీఎస్సీ ఉచిత శిక్షణ కోసం రాష్ట్ర వ్యాప్తంగా దరఖాస్తులు స్వీకరించిన సంగతి తెలిసిందే. స్క్రీనింగ్ పరీక్ష ద్వారా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులందరికీ నవంబర్ 10న స్క్రీనింగ్ పరీక్ష నిర్వహించాల్సి ఉంది. కానీ ఈ పరీక్ష వాయిదా వేస్తున్నట్లు రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల



సంక్షేమ శాఖ ఓ ప్రకటనలో వెల్లడించారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున పరీక్షను వాయిదా వేస్తున్నట్లు ప్రకటనలో పేర్కొంది. పరీక్షను నిర్వహించే తేదీని త్వరలోనే వెల్లడిస్తామని, అభ్యర్థులు ఈ విషయాన్ని గమనించాలని ప్రకటనలో తెలిపింది. స్క్రీనింగ్ పరీక్షలో అర్హత సాధించిన వారిలో మొత్తం 5,050 మంది అభ్యర్థులను ఎంపిక చేస్తారు. అందులో ఎస్సీలకు 3,050, ఎస్టీలకు 2,000 సీట్లు కేటాయిస్తారు. ఎంపికైన వారికి ఉచితంగా బోధన, భోజనం, వసతి సౌకర్యాలు కూడా కల్పిస్తారు. వీరందరికీ అనుభవజ్ఞులైన బోధనా సిబ్బందితో ఆయా జిల్లాల్లో 3 నెలల పాటు గురుకులాల్లో తరగతులు నిర్వహించనున్నారు. ఎస్జీటీ, స్కూల్ అసిస్టెంట్ పరీక్షలకు సంబంధించి కోచింగ్ అందిస్తారు. మెగా డీఎస్సీ ఫ్రీ కోచింగ్‌కు సంబంధించిన పూర్తి వివరాల కోసం అధికారిక వెబ్‌సైట్ చెక్ చేసుకుంటూ ఉండాలని అధికారులు సూచించారు. తెలంగాణ మెడికల్, హెల్త్ సర్వీసుల నియామక బోర్డు నవంబరు నవంబర్ 10 (ఆదివారం)న గ్రేడ్ 2 ల్యాబ్ టెక్నీషియన్ పోస్టులకు కంప్యూటర్ ఆధారిత పరీక్ష (సీబీటీ) నిర్వహించింది. ఈ పరీక్షకు రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 24,045 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా.. వారిలో 23,323 మంది అంటే 97 శాతం మంది పరీక్షకు హాజరైనట్లు బోర్డు ఓ ప్రకటనలో తెలిపింది. తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య సేవల నియామక బోర్డు నిర్వహించే 'ఎంపీహెచ్ఏ(ఎఫ్)' కంప్యూటర్ ఆధారిత రాత పరీక్ష తేదీని వైద్యారోగ్య శాఖ వెల్లడిం చింది. డిసెంబరు 29న రాత పరీక్ష నిర్వహించనున్నట్లు బోర్డు ఒక ప్రకటనలో తెలిపింది.

# తెలుగు రాష్ట్రాలకు ఉగ్ర ముప్పు..

### పోలీస్, భద్రతా సంస్థలను అలెర్ట్ చేసిన NIA..!

**(మొదటిపేజి తరువాయి)** దేశవ్యాప్తంగా అనేక నగరాలపై ఉగ్రవాద రక్తపు మరకలు ఉన్నాయి. అయితే గత దశాబ్దకాలంగా భారత ప్రభుత్వం ఉగ్రవాదంపై అనుసరిస్తున్న కఠిన వైఖరి కారణంగా ఈ తరహా విద్రోహ చర్యల్ని నిఘా సంస్థలు, భద్రతా బలగాలు ముందుగానే పసిగట్టి అడ్డుకుంటున్నాయి. పాకిస్తాన్ ప్రేరేపిత సీమాంతర ఇస్లామిక్ ఉగ్రవాద సంస్థలు ముస్లిం జనాభా ఎక్కువగా ఉన్న కాశ్మీర్‌లో కేవలం భద్రతా బలగాలను, పర్యాటకులను లక్ష్యంగా చేసుకుని దాడులకు చేస్తుంటాయి. కాశ్మీర్ వెలుపల సామాన్య పౌరులే లక్ష్యంగా భారీ ప్రాణనష్టం సృష్టించేందుకు విధ్వంస రచన చేస్తుంటాయి. ఈ తరహా దుశ్చర్యలను నిఘా సంస్థలు, దర్యాప్తు సంస్థలు, భద్రతా బలగాలు ముందుగానే పసిగడితే భారీ విధ్వంసాలను అడ్డుకోవచ్చు. ఇప్పుడు తాజాగా అలాంటి ఉదంతమే దేశంలో చోటుచేసుకుంది. హిజ్బ్–ఉత్–తాహిర్ పేరుతో భారత్‌లో ఉగ్రవాద కార్యకలాపాలను చాపకింద నీరులా విస్తరిస్తున్నట్టు నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ గుర్తించింది. ఈ మేరకు దేశవ్యాప్తంగా పోలీస్, భద్రతా సంస్థలను అప్రమత్తం చేసింది.

**తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సహా 4 రాష్ట్రాల్లో స్లీపర్ సెల్స్..** దేశంలో పెరుగుతున్న ఉగ్రవాద సంస్థ హిజ్బ్–ఉత్–తహ్రీర్ నెట్‌వర్క్‌పై జాతీయ దర్యాప్తు సంస్థ అప్రమత్తమైంది. ఇస్లామిక్ స్టేట్ ఉగ్రవాద సంస్థ తర్వాత భారత్‌కు ఈ ఉగ్రవాద సంస్థ అతిపెద్ద ముప్పుగా మారుతోందని ఆందోళన వ్యక్తం చేసింది. ఇటీవల జరిగిన రెండు రోజుల ఉగ్రవాద వ్యతిరేక సదస్సులో ఈ సంస్థ దేశానికి పెద్ద ముప్పుగా పరిణమిస్తోందని NIA అభిప్రాయపడింది. దేశంలో ముఖ్యంగా దక్షిణాదిన ఉన్న తెలంగాణ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌తో పాటు మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో హిజ్బ్–ఉత్–తహ్రీర్ సంస్థకు స్లీపర్ సెల్స్ ఉన్నట్లు కేంద్ర ఏజెన్సీ అనుమానిస్తోంది. ఈ సంస్థ బంగ్లాదేశ్‌లోనూ చురుగ్గా కార్యాకలాపాలు సాగిస్తోంది. ఇటీవలనే కేంద్ర ప్రభుత్వం ఈ సంస్థను ఉగ్రవాద సంస్థగా ప్రకటించి నిషేధించింది. ఈ సంస్థ అనేక ఉగ్రవాద కార్యకలాపాలలో పాల్గొంటున్నదని, అమాయక యువతను ఉగ్రవాద సంస్థల్లో చేరేలా ప్రేరేపించడం, ఉగ్రవాద కార్యకలాపాలకు నిధులు సమీకరించడం వంటి కార్యాకలాపాలకు పాల్పడుతోందని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ సంస్థ జాతీయ భద్రతకు, దేశ సార్వభౌమత్వానికి తీవ్రమైన ముప్పుగా పేర్కొంది. జిహాద్, ఉగ్రవాద కార్యకలాపాల ద్వారా ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికైన ప్రభుత్వాలను కూలదోయడం ద్వారా భారతదేశంతో సహా ప్రపంచవ్యాప్తంగా ఇస్లామిక్ దేశాలను స్థాపించడమే హిజ్బ్–ఉత్–తాహిర్ ఉగ్రవాద సంస్థ లక్ష్యం అని కేంద్ర ప్రభుత్వం చెబుతోంది. ప్రజాస్వామ్య వ్యవస్థకు, దేశ అంతర్గత భద్రతకు తీవ్ర ముప్పుగా పరిణమిస్తోందని వెల్లడించింది. ఇందులో భారతీయ పౌరులను మతం పేరుతో ఆకట్టుకుంటూ మైండ్ వాష్ చేసి ఉగ్రవాదులుగా మార్చుతోంది. ఇందుకోసం సామాజిక మాధ్యమాలను విస్తృతంగా ఉపయోగించుకుంటోందని ఎన్ఐఏ దర్యాప్తులో తేలింది. ఈ సంస్థతో సంబంధం ఉన్న పలువురు అనుమానిత ఉగ్రవాదులను ఎన్ఐఏ అరెస్టు చేసింది. హిజ్బ్–ఉత్–తహ్రీర్ ప్రధాన కార్యాలయం లెబనాన్‌లో ఉంది. భారతదేశాన్ని ఇస్లామిక్ దేశంగా మార్చడం కోసం పనిచేస్తోంది. తాజాగా ఈ సంస్థతో సంబంధం ఉన్న 17 మంది అనుమానిత ఉగ్రవాదులపై ఎన్ఐఏ ఛార్జ్ షీట్ కూడా దాఖలు చేసింది.

## పరిగడుపున నానబెట్టిన బాదం పప్పులు తింటే ఏమవుతుంది? కళ్లు చెదిరే నిజాలు

**నానబెట్టిన బాదంపప్పులు తింటే ఏం జరుగుతుంది? నానబెట్టిన బాదం పొద్దునే తింటే కలిగే ఆరోగ్యకరమైన లాభాలు ఏంటి? బాదం పప్పుల్లో ఇంతకీ ఏం ఉంటాయి?**

అధిక పోషక విలువలు, ఆరోగ్య ప్రయోజనాల కారణంగా బాదం ప్రపంచవ్యాప్తంగా అత్యంత



ప్రియమైన గింజలలో ఒకటికి మారింది. ఈ గింజల్లో ఆరోగ్యకరమైన కొవ్వులు, యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు మరియు ఖనిజాలతో నిండి ఉంటాయి. మనం పొద్దున్నే లేవగానే నానబెట్టిన బాదం పప్పులను పొట్టు తీసి తింటుంటాం. చాలా మంది డైటీషియన్లు బాదంపప్పులు తినాలని మనకు సూచిస్తుంటారు. నానబెట్టిన బాదంపప్పులు పొద్దునే తింటే కలిగే ఆరోగ్యకరమైన లాభాలేంటో చూద్దాం.. నానబెట్టిన బాదంపప్పులు తింటే జీర్ణక్రియ మెరుగుపడుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఈ బాదం పప్పులు జీర్ణక్రియకు కావాల్సిన ఎంజైమ్‌లను ఉత్పత్తి చేయడంలో సాయపడుతాయి. మలబద్ధకం సమస్యకు చెక్ పెట్టొచ్చు అని పలువురు నిపుణులు అంటున్నారు. నానబెట్టిన బాదం పప్పుల్లో యాంటీఆక్సిడెంట్లు, ఆరోగ్యకరమైన కొవ్వులు పుష్కలంగా ఉంటాయి. ఇవి రక్తప్రసరణ, చెడు కొలెస్ట్రాల్‌ను నిరోధిస్తాయి. ఆరోగ్యకరమైన గుండె పనితీరుకు డైటీషియన్లు నానబెట్టిన బాదం పప్పులు తినాలని సూచిస్తారు. ఇక బరువు తగ్గాలని అనుకునేవారికి కూడా ఇవి బెటరే అని చెప్పవచ్చు. బాదం పప్పుల్లో ఫైబర్, ప్రోటీన్లు ఎక్కువగా ఉంటాయి. ఇవి తినడం వల్ల మన పొట్ట నిండుగా అనిపించడంతో ఆకలి అనిపించదు. దీంతో అనవసరమైన ఆహారం తీసుకోకుండా నియంత్రించవచ్చు. ఈ నేపథ్యంలో బరువు కంట్రోల్‌లో ఉంటుంది. నానబెట్టిన బాదంపప్పుల్లో విటమిన్ ఇ, యాంటిఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి చర్మాన్ని ఆరోగ్యకరంగా ప్రకాశవంతంగా ఉంచుతాయి. గుప్పెడు బాదంపప్పులు రాత్రిపూట నానబెట్టి ఉదయం లేవగానే పరగడుపున పొట్టు తీసి తింటే ఎంతో ఆరోగ్యమని, చిన్న పిల్లలకైతే 3 నుంచి 4 బాదం పప్పులు తీసుకుంటే చాలు అని నిపుణులు సూచిస్తున్నారు.

## వర్రా అసభ్యకర పోస్టులు..

# తాడేపల్లి కార్యాలయం నుంచే..

(మొదటిపేజి తరువాయి)

అరెస్టయిన వైకాపా సోషల్ మీడియా కార్యకర్త వర్రా రవీందర్‌రెడ్డితోపాటు మరో ఇద్దరు నిందితులు సుబ్బారెడ్డి, ఉదయ్‌లను పోలీసులు మీడియా ఎదుట ప్రవేశపెట్టారు. కేసుకు సంబంధించిన వివరాలను కోయా ప్రవీణ్, కడప ఎస్పీ విద్యాసాగర్ నాయుడు మీడియాకు వివరించారు. "నిందితులు వాడిన భాష అసభ్యకరంగా ఉంది. అరబ్ దేశాల్లో అయితే తీవ్ర శిక్షలు ఉంటాయి. సీఎం, డిప్యూడీ సీఎం కుటుంబాలపై తీవ్రమైన దూషణలు వాడారు. వర్రా రవీందర్‌రెడ్డి గతంలో భారతి సిమెంట్స్‌లో పని చేశాడు. మరో ఇద్దరు కూడా వైకాపా సోషల్ మీడియాలో పని చేస్తున్నారు. డిజిటల్ కార్పొరేషన్ ఉద్యోగులను వైకాపాకి అనుకూలంగా వినియోగించుకున్నారని నిందితులు తమ వాంగ్మూలంలో చెప్పారు. న్యాయమూర్తులకు వ్యతిరేకంగా కూడా పోస్టులు పెట్టారు. మహిళా కుటుంబసభ్యులు, వారి పిల్లలపై పోస్టులు పెట్టారు. ఇలాంటి వారిని 45 మందిని గుర్తించాం. నిందితులపై పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశాం. నాయకుల ఫొటోలు మార్ఫింగ్ చేసి పోస్టులు పెట్టేవారు. నిందితులకు 40 యూట్యూబ్ ఛానెళ్లు ఉన్నట్లు గుర్తించాం. వాటి ద్వారా అసభ్యకర వ్యాఖ్యలు చేసేవారు. తాడేపల్లిలోని వైకాపా కార్యాలయం నుంచి వీటిని నడిపేవారు. జిల్లా కన్వీనర్ ఆధ్వర్యంలో వీరంతా పని చేసేవారు. తాడేపల్లిలోని పీవీఆర్ ఐకాన్ బిల్డింగ్ నుంచే పోస్టులు పెట్టేవారు. అధికారంలో ఉన్న మహిళా నేతలనే టార్గెట్ చేసుకొని పోస్టులు పెట్టారు. నిందితులు ఇచ్చిన వాంగ్మూలాన్ని లోతుగా పరిశీలించాల్సి ఉంది. వారు పెట్టిన పోస్టులను సాధారణంగా చదవలేం. సభ్య సమాజం అసహ్యించుకునేలా వారి పోస్టులు ఉన్నాయి. మహిళలపై ఇలాంటి పోస్టులు పెట్టిన వారిని రాక్షసజాతికి చెందినవారిగా భావిస్తున్నాం" అని ప్రవీణ్ వివరించారు.

## బాబోయ్.. మళ్లీనా.. ఏపీలోని ఈ జిల్లాల్లో

# 4 రోజులు భారీ వర్షాలు...

**నైరుతి బంగాళాఖాతంలో కొనసాగుతున్న ఆవర్తనం రానున్న 36 గంటల్లో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వెదర్ డిపార్ట్‌మెంట్ తెలిపింది. ఈ క్రమంలో రాబోయే 4 రోజులపాటు ఏపీలో పలు జిల్లాలకు వర్షసూచన చేసింది.**

ఐఎండి సూచనల ప్రకారం నైరుతి బంగాళాఖాతంలోని ఆవర్తనం ప్రభావంతో అదే ప్రాంతంలో అల్పపీడనం ఏర్పడిందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్



రోణంకి కూర్మనాథ్ తెలిపారు. ఇది తదుపరి రెండు రోజుల్లో పశ్చిమ దిశగా నెమ్మదిగా తమిళనాడు/శ్రీలంక తీరాల వైపు కదిలేందుకు అవకాశం ఉందని వెల్లడించారు. మరోపక్క నైరుతి బంగాళాఖాతం మీదుగా ఉత్తరాంధ్ర నుండి పశ్చిమమధ్య బంగాళాఖాతం వరకు ద్రోణి విస్తరించి ఉందన్నారు. దీని ప్రభావంతో మంగళ, బుధ,గురువారాల్లో(12,13,14 తేదీల్లో) రాయలసీమ, దక్షిణకోస్తా జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు, మిగిలిన చోట్ల అక్కడక్కడ తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. వర్షాల నేపథ్యంలో వరి కోతలు, ఇతర వ్యవసాయ పనుల్లో రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. రాబోయే నాలుగు రోజులు వాతావరణం క్రింద విధంగా ఉండనున్నట్లు విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ వివరించారు.

**నవంబర్ 12, మంగళవారం :** పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, నంద్యాల, వైఎస్ఆర్ , అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో మోస్తరు నుండి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. కర్నూలు, అనంతపురం మరియు శ్రీ సత్యసాయి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉంది.

**నవంబర్ 13 బుధవారం :** అల్లూరి సీతారామరాజు, కోనసీమ, పశ్చిమగోదావరి, కృష్ణా, బాపట్ల, పల్నాడు, నెల్లూరు, కర్నూలు మరియు నంద్యాల జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో మోస్తరు నుండి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, తూర్పుగోదావరి, ఏలూరు, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, ప్రకాశం, అనంతపురం, శ్రీ సత్యసాయి, వైఎస్ఆర్, అన్నమయ్య, చిత్తూరు మరియు తిరుపతి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉంది.

**నవంబర్ 14 గురువారం :** కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో మోస్తరు నుండి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. అల్లూరి సీతారామరాజు, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీ సత్యసాయి, వైఎస్ఆర్, అన్నమయ్య, చిత్తూరు మరియు తిరుపతి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉంది.

**నవంబర్ 15, శుక్రవారం:** అల్లూరి సీతారామరాజు, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీ సత్యసాయి, వైఎస్ఆర్, అన్నమయ్య, చిత్తూరు మరియు తిరుపతి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు.

## ఏం మనుషులురా బాబు..

# 80 పందెం కోళ్లను అగ్గికి ఆహుతి

**ఈర్ష్య, ద్వేషం.. ఒకడు బాగుపడితే ఓర్వలేనితనం.. ఎప్పుడు పక్కోడి మీద పడే ఏడుపు. కనీసం విలువలు ప్రజంట్ జనరేషన్‌లో చాలామంది వద్ద. లేకపోతే ఏంటండీ.. ఏకంగా 80 పందెం కోళ్లు ఉన్న మకాంకు నిప్పు పెట్టారు దుండగులు...**

సంక్రాంతి సమీపిస్తుంది. ప్రతి ఏడాదిలాగానే ఈసారి కూడా పందెం కోళ్లను సిద్ధం



చేస్తున్నారు కోడిపుంజుల పెంపకం దారులు. జాతి పందెం కోడి లక్షకు పైగా ధర పలుకుతుంది. వీటి ఎగ్ బ్రీడ్, పోషణ, పెంపకం ప్రత్యేకంగా ఉంటాయి. పందెం కోడి ధర మినిమం పదివేల నుంచి మొదలవుతుంది. అదే నాటుకోడి పుంజు బరువును బట్టి రూ.2వేలకు పైమాటే. అందుకే కోడి పుంజుల పోషణను చాలా మంది గోదావరి జిల్లాల్లో ప్రధాన వ్యాపకంగా మార్చుకున్నారు. హోదా , పేద %–% ధనిక భేదం లేకుండా రైతులు తమ కొబ్బరి, పామాయిల్%ొ% ఇతర తోటలు, వ్యవసాయ క్షేత్రాలు , ఖాళీ స్థలాల్లో కోడిపుంజులు పోషణ కోసం మకాంలు ఏర్పాటు చేసుకున్నారు. అయితే వీటిలోనూ పోటీ తత్వమో, ఈర్ష్య కారణంగానో ప్రత్యర్థులు ఆస్తి నష్టానికి సైతం వెనకాడడం లేదు. ఒక వైపు సంక్రాంతి సమీపిస్తున్న కొద్దీ పందెం కోళ్లు దొంగతనాలు ఎక్కువగా జరుగుతుంటాయి. మకాంలో సిబ్బంది నిద్రలో జారుకోగానే బుట్ట కింద కోళ్లను దొంగలు మాయం చేస్తుంటారు. దీంతో బాధితులు లబోదిబోమంటూ పోలీసులను ఆశ్రయిస్తారు. అయితే పశ్చిమగోదావరి జిల్లాలో ఆదివారం అర్ధరాత్రి దారుణం జరిగింది. అగంతకులు మొగల్తూరు మండలం కొత్తోట గ్రామంలో పందెం కోళ్ళ పెంపకం మకాంకు నిప్పు పెట్టారు. ఈ ఘటనలో కోళ్ల రైతు కౌరు గోకన్నకు చెందిన 80 పందెం కోళ్ళు పూర్తిగా ఖాళీ బూడిద అయ్యాయి. కోడిపుంజులు సజీవ దహనం అయ్యి పాక పూర్తిగా కాలి పోవడంతో లక్షల్లో ఆస్తి నష్టం జరిగినట్లు రైతు గోకన్న పోలీసులకు ఫిర్యాదు చేశారు. సంక్రాంతి పండుగ సమయంలో విక్రయించుకునేందుకు రూ. ఐదు లక్షలతో కోళ్లను కొనుగోలు చేసి పెంచుకుంటున్నానని ఈ ఘటనతో తీవ్రంగా నష్ట పోయానని బాధితుడు చెబుతున్నారు. ప్రభుత్వ అధికారులు తనకు న్యాయం చేయాలని ఆయన కోరుతున్నాడు. చాలా పందెం కోళ్లు ఐరన్ కేజ్, బుట్టల్లోనే తగలబడి సజీవ దహనమయ్యాయి. తాళ్లతో కట్టి వేసి ఉండటం, బయటకు రావటానికి వీలు లేకుండా బుట్టల్లో ఉండటం వీటికి శాపంగా మారింది. ఈ ఘటన మొగల్తూరు ప్రాంతంలో ఇపుడు కలకలం రేపుతోంది.

## ఉరుకుంద దేవస్థానానికి...
# రూ.1,00,116 విరాళం



**మంత్రాలయం నవంబర్ 11 సూర్య న్యూస్** మంత్రాలయం నియోజకవర్గం కౌతాళం మండల పరిధిలోని ఉరుకుంద లో వెలసిన శ్రీ నరసింహ ఈరన్న స్వామి (ఉరుకుంద)దేవస్థాన రాజాగోపురం నిర్మాణం కొరకు కోడుమూరు వాస్తవ్యులైన కే. శ్రీనివాసులు 1, 00, 116 రూపాయలను విరాళంగా దేవస్థానం అధికారులకు అందజేశారు.వీరికి దేవస్థానం అధికారులు ప్రత్యేక దర్శనం, స్వామి వారి వస్త్రము, ప్రసాదాలు, ఆశీర్వాదాలు కల్పించి బాండు పేపర్ పూలమాలలతో సత్కరించారు. ఈకార్యక్రమంలో దేవస్థానం సూపర్డెంట్ మలిఖార్జున, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

## పేదల పట్ల దాతృత్వం చాటుకున్న
# ఈఎంసీ ఫౌండేషన్


**చలి ఎక్కువగా ఉన్నందున వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేసిన వైనం**

**దుత్తలూరు నవంబర్ 11సూర్య న్యూస్** మండలంలోని ఎద్నమ్మ మెమోరియల్ క్రిస్టియన్ ఫౌండేషన్ వారు సైదాపురం మండలంలోని సైదాపురం, షామీయాన ,జోగిపల్లి, ఎర్రగుంటపాలెం, మరియు రాపూరు మండలం, జోరేపల్లి , ఊటుకూరు, చాగణం గ్రామాలలో గల చర్చి సంఘ విశ్వాసులకు అలాగే పేదలకు పేదలకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది .ఈ సందర్భంగా చర్చి సంఘ కాపరులు పాస్టర్ సుధాకర్, పాస్టర్ మరియన్ కుమార్, పాస్టర్ ప్రశాంత్, పాస్టర్ గమనీయులు, పాస్టర్ రాజు, పాస్టర్ యేసు రత్నం, పాస్టర్ డానియల్, వీరి సూచనలు , సలహాలు మేరకు పేదలకు ,వృద్ధులకు వారి చేతుల మీదుగా దుప్పట్లు పంపిణీ చేయడమైనదని పి ఎడ్వర్డ్ అన్నారు. అనంతరం కార్యనిర్వాహకులు పి ఎడ్వర్డ్ మాట్లాడుతూ,చలి తీవ్రతగా ఎక్కువగా ఉన్నందువలన వృద్ధులు గా ఉన్న వారికి దుప్పట్లు పంపిణీ చేయడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేశారు.




## ఆలూరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్-చార్జ్‌గా
# లక్ష్మీనారాయణ నియామకం

**గుంతకల్లు నవంబర్ 11 సూర్య న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గం ఇన్ చార్జ్ గా నియమిస్తూ పార్టీ హైకమాండ్ నిర్ణయం తీసుకుని ప్రకటించడం జరిగింది. గుంతకల్లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హెచ్.ఎం.ఓ కార్యాలయం నందు చిప్పగిరి లక్ష్మీనారాయణ ను సన్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ గుంతకల్లు నియోజకవర్గం నాయకులు షేక్ ఆలం నవాజ్ ,గాలి మల్లికార్జున, ఎం.మహేంద్ర, వై.వి.రహమతుల్లా, కోరి చంద్రశేఖర్ , మస్తాన్,నరసప్ప జిలాని, కిష్టప్ప,టి.శ్రీనివాసంలు ఎం. ఎర్రి స్వామి , కుమార్, తదితరులు పాల్గొని చిప్పగిరి లక్ష్మీనారాయణ కి శాలువా కప్పి పూల మాలలతో సన్మానించడం జరిగినది.




## బదిలీపై వెళ్లుతున్న టౌన్ సిఐ సుదర్శన్ రెడ్డికు
# ఘనంగా సన్మానం

**ఎమ్మిగనూరు టౌన్ నవంబర్ 11 సూర్య న్యూస్** ఎమ్మిగనూరు పట్టణంలో టౌన్ సిఐ సుదర్శన్ రెడ్డి విధులు నిర్వహించి విజయవాడకు బదిలీపై వెళ్లుతున్న సుదర్శన్ రెడ్డి కు సోమవారం ఆత్మీయ వీడ్కోలు ఘనంగా శాలువాతో విలేకరులు సన్మానించారు ప్రభుత్వ ఉద్యోగాల్లో బదిలీలు సహజమన్నారు. ఎమ్మిగనూరు టౌన్ సిఐ సుదర్శన్ రెడ్డి అందించిన సేవలు భేష్ అని తెలిపారు. విధి నిర్వహణ చాలా కష్టతరమైనప్పటికీ అందరి సహకారంతో పూర్తి స్థాయిలో లక్ష్యాలు చేరుకున్నట్టు తెలిపారు. తన విధి నిర్వహణకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజతలు తెలుపుతున్నానన్నారు.ఈ కార్యక్రమంలో వెంకటేష్, విజయ్, హరి, రాజు, అల్లాబకష్ పాల్గొన్నారు.




## తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం

**హిందూపురం నవంబర్ 11సూర్య న్యూస్ :** స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆదేశాలమేరకు పట్టణ మున్సిపల్ పరిధిలోని 1వ వార్డు కొట్నూర్ లో సోమవారం తెలుగుదేశం పార్టీ (2024-26 సం) సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డులోని తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పార్టీలో ఉన్న ప్రతి ఒక్క నాయకులు కార్యకర్తలు కుటుంబ సభ్యులందరికీ సభ్యత్వ నమోదు చేయిద్దామని పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు పార్టీలో ఉన్న ప్రతి ఒక్కరికి లబ్ది చేకూరాలని సభ్యత్వ నమోదు చేసుకున్న వారికి ప్రమాద బీమా ఐదు లక్షల రూపాయలు నేరుగా బాధితులు కుటుంబానికి పార్టీ అందిస్తుందని ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని కావున ప్రతి ఒక్కరు సభ్యత్వ నమోదు చేసుకోవాలని ప్రజలకు తెలియచేయండం జరిగింది .ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు వార్డు ఇంచార్జ్ చంద్రశేఖర్,తెలుగు వాణిజ్య విభాగం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కొట్నూర్ నాగభూషణ, బూత్ ఇన్చార్జి లక్ష్మణ్,ఐ టి డి పి నవీన్,స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు

**విజయవాడ నవంబర్ 11 సూర్య న్యూస్ :** స్థానిక 1టౌన్ బ్రాహ్మణ వీధిలోని వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ విజయవాడ పశ్చిమ నియోజకవర్గ కార్యాలయం నందు సోమవారం నాడు ఘనంగా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి, విజయవాడ పశ్చిమ వైసిపి ఇంచార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావు , నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి అబుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి, అబుల్ కలాం ఈ దేశానికి అందించిన సేవలను స్మరించుకున్నారు ఈ సందర్భంగా వెలంపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ భారత రత్న, భారత దేశానికి తోలి విద్యా శాఖ మంత్రిగా సేవలందించిన అబుల్ కలాం ఆజాద్ గారి జయంతి సందర్భంగా విజయవాడ పశ్చిమ నియోజకవర్గ వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు ఘనంగా నివాళులర్పించడం జరిగిందన్నారు. అబుల్ కలాం భారత దేశం కోసం అనేక సేవలు అందించారని ఎన్నో త్యాగాలు చేశారని, స్వతంత్ర సమరయోధుడని అయన సేవలు చిరస్మరణీయమన్నారు.అబుల్‌కలం లాంటి మహనీయులను అందరు గుర్తుపెట్టుకోవాలని అందరూ అతని అడుగుజాడల్లో నడిచి వారి యొక్క ఆశయాలను ప్రతి ఒక్కరు ముందుకు తీసుకువెళ్లాలన్నారు. అబుల్ కలాం మహనీయుల ఆశయాలు ఈ రాష్ట్రంలో ముందుకు తీసుకువెళ్లాలంటే అది కేవలం జగన్ మోహన్ రెడ్డి కే సాధ్యమని అన్నారు. భారత దేశ తొలి విద్యాశాఖ మంత్రిగా ఎనలేని సేవలందించారని, విద్యా వ్యవస్థలో అనేక సంస్కరణలు చేశారన్నారు. అబుల్ కలాం ఆజాద్ బాటలో మాజీ ముఖ్య మంత్రివర్యులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి నడిచి విద్యా విధానంలో అనేక కార్యక్రమాలు చేపట్టారన్నారు. కానీ నేడు కూటమి ప్రభుత్వం వాటిని కొనసాగించకపోవడం చాల బాధాకరం అన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఇర్ఫాన్, బాపతి కోటిరెడ్డి, శిరంశెట్టి పూర్ణచంద్రరావు , హయత్, మైనారిటీ నాయకులు బాజీ బాబా , నజీర్, మస్తాన్, క్వాలిటీ ఖాదర్, షఫీఉల్లా, సుభాని ఖాన్, హబిబుల్లా నాయకులు పొలిమెట్ల శరత్, బూదాల శ్రీను, విశ్వనాథ రవి, మాజీ శ్రీనివాసరావు, తనబుద్ధి చంద్ర శేఖర్ రెడ్డి , భట్టిపాటి శివ బత్తుల పండు , పైడాడ శ్రీను. రుద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## మఠం శివాలయం నిర్మాణానికి
# కృష్ణశిలల ఆగమనం

**జగ్గయ్యపేట నవంబర్11 సూర్యన్యూస్ :** పాలేటి ఒడ్డున ఉన్న మఠం శివాలయం పునర్నిర్మాణంలో భాగంగా సోమవారం ఉదయం కృష్ణశిలలు జగ్గయ్యపేటకు వచ్చాయి.స్థానిక శ్రీకృష్ణ దేవాలయం వద్ద ఉంచిన ఈ శిలలకు తాత్వికులు చిట్టా లక్ష్మీనరసింహ శాస్త్రి,నెట్టెం శ్రీరాం చినబాబు, కీసర రాంబాబు తదితరులు పూజలు నిర్వహించారు.కంచి పీఠం ఆస్థాన సిద్ధాంతి లక్కావజ్జల సుబ్రమణ్య సిద్ధాంతి బృందం ఆధ్వర్యంలోశాస్త్రోక్తంగా పూజలు జరిపిన అనంతరం ఈ శిలలను మఠం శివాలయం వద్ద కు ఊరేగింపుగా తరలించారు.భక్తులు అపూర్వ స్వాగతం పలికారు.కేరళ వాయిద్య కారుల విన్యా సాలు, చిన్నారుల భరతనాట్యం, కోలాట బృందాల నృత్యాలతోపట్టణంలో పండగ సందడి నెలకొంది.శోభాయాత్రలో భక్తులు, పుర ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నిర్మాణ కమిటీ ప్రతినిధులు నీలిశెట్టి వాసు, సంకా భాస్కర్, డోగుపర్తి రాము, కొంకిమళ్ల మల్లికార్జునరావు,యన్నాకుల శ్రీధర్, నోముల కృష్ణ ప్రసాద్ ,సిమ్మ సత్తి మల్లి తదితరులు శిల్పులను సత్కరించి స్వాగతం పలికారు.





## కాటికాపురుల సమస్యలు పరిష్కరించాలి: కేజిబిఎస్

**నందవరం నవంబర్ 11 సూర్య న్యూస్** కటికాపురుల సమస్యలు పరిష్కరించాలని, కేజిబిఎస్ రాష్ట్ర నాయకులు ఆనంద్ బాబు, కేజిబిఎస్ మండల అధ్యక్షులు నరసింహులు అన్నారు. సోమవారం నందవరం లో స్థానిక బస్టాండ్ ప్రాంగణం నుండి ఎంపీడీఓ కార్యలయం వరకు కటికాపుల సంఘం ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో నివసించే మేము, చనిపోయిన వారికి స్మశానంలో గుంతలు తీసి పూడుస్తూ, కట్టెలు పేర్చి కాల్చే వృత్తిని అనాదిగా నిర్వహిస్తూ వస్తున్నామని, కరోనా కంటే భయంకరమైన వివిద వ్యాధులు ప్రబలే స్మశానాల్లో తరతరాలుగా ఈ వృత్తిని నిర్వహిస్తున్నా.. ఇప్పటికీ మమ్మల్ని ఒక వృత్తిదారులుగా గుర్తించి, ఆడుకునే ప్రయత్నం చేయడం లేదని, స్మశానంలో వృత్తిని నిర్వహించే వారందరినీ 4వ తరగతి ఉద్యోగులుగా నియమించాలని, జీఓ నెం 1235 ప్రకారం ప్రతి దళిత పేటకు రెండెకరాల స్మశాన స్థలం కేటాయించాలని,ప్రభుత్వం కాటికాపుల వృత్తిదారులుగా గుర్తించాలని, అన్నారు. అలాగే కాటికాపుల ప్రమాద భీమా సౌకర్యాన్ని కల్పించి వృత్తి పరికరాలను అందజేయాలని కోరారు.కేజిబిఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.







# బ్రహ్మంగారి గుడిలో చోరీ

**జగ్గయ్యపేట నవంబర్ 11 సూర్యన్యూస్** స్థానిక శివాలయం వీధిలో ఉన్న బ్రహ్మంగారి గుడిలో చోరీ జరిగింది.సోమవారం ఉదయం దేవాలయం తెరిచేందుకు వెళ్లిన అర్చకులకు తాళం పగలగొట్టి ఉండడంతో చోరీ సంఘటన బహిర్గతమైంది. దుండగులు హుండీ పగలగొట్టి కానుకలు అపహరించారు.రూ15000 పైగా నగదు, వెండి నాణేలు,రాగి నాణేలు కూడా ఉంటాయనిపట్టణ పోలీసులకు దేవస్థానం నిర్వాహకులు, కామాక్షి సువర్ణ,రజిత వస్తు నిర్మాణ సంఘం అధ్యక్షుడు కర్రి చిన్న ఫిర్యాదు చేసినట్లుగా తెలిసింది.



## పవర్ లిఫ్టింగ్ విజేతను అభినందించిన
# ఎమ్మెల్యే తాతయ్య

**జగ్గయ్యపేట నవంబర్11 సూర్యన్యూస్ :** పట్టణంలో లిటిల్ ఏంజిల్స్ స్కూల్లో అమరావతి పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వారి ఆధ్వర్యంలో గత మూడు రోజుల నుండి నిర్వహిస్తున్న పోటీలలో జగ్గయ్యపేట పట్టణం 15వ వార్డు చెరువు బజారునకు చెందిన శీలం గోపి పవర్ లిఫ్టింగ్ సీనియర్స్ బాడీ వెయిట్ 93 కేజీల విభాగంలో మొదటి బహుమతి గోల్డ్ మెడల్ ను కైవసం చేసుకున్నాడు.ఈ సందర్భంగా గోపి సోమవారం ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య)ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా గోపిని తాతయ్య అభినందించి భవిష్యత్తులో మరిన్ని విజయాలతో మంచి పేరు తెచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ ఇర్రి నరసింహారావు, నాగేశ్వరరావు, రమణ,పాపారావు తదితరులు పాల్గొన్నారు.



## పనులను పరీక్షించిన రీజినల్ డైరెక్టర్ రఫిక్

**పామిడి నవంబర్ 11 సూర్య న్యూస్** మండలంలో ఉన్నటువంటి వికలాంగుల అందరూ గత ప్రభుత్వంలో వికలాంగుల కోసం ప్రత్యేకంగా కార్యం కావాలని తెలియజేసినందుకు వెంటనే స్పందించిన అధికారులు మండలంలో మీకు కచ్చితంగా భవనం నిర్మిస్తామని చెప్పారు అందులో భాగంగానే సోమవారం విశాల్ వికలాంగుల సమైక్య భవన నిర్మాణం చేపట్టిన పనులు పరీక్షించేందుకు ఆర్డిటి సమస్త రీజినల్ డైరెక్టర్ రఫీక్ కృష్ణయ్య పర్యవేక్షణ వచ్చారు. వికలాంగులు అందరు కలిసి అధికారులు సన్మానించి మీరు ఎలాగైనా మాపై దయవుంచి వెంటనే బిల్లులు చేయించి ఆదుకోవాలని తెలియజేశారు స్పందించిన అధికారులు మీకు త్వరలో అన్ని విధాల ఆర్డిటి సమస్త ఆదుకుంటుందో తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కేశవాచారి ,ఏలూరు సుధాకర్ రెడ్డి ,సర్వేష్ ,నాగభూషణ ,శివన్న, కేశవ ,నల్ల బోతుల శ్రీనివాసులు ,తదితరులు పాల్గొన్నారు.



# ఆర్యవైశ్యులు ఐక్యతతో ముందుకు సాగాలి

**మణుగూరు నవంబర్ 11 సూర్య న్యూస్: :** ఆర్యవైశ్యులు ఐక్యతతో ముందుకు సాగుతూ రాజకీయ, వైద్య, విద్య తదితర అన్ని రంగాల్లో ముందుంటూ సమాజ సేవకు పాటుపడాలని ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దోస పాటి వెంకటేశ్వరరావు అన్నారు. ఆదివారం మండలంలోని వెన్నెల జలపాతం వద్ద ఆర్యవైశ్య కార్తీక మాస వనభోజనం మహోత్సవ కార్యక్రమానికి ఆయన ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షుడు ధారా రమేష్, జిల్లా గౌరవ అధ్యక్షురాలు పెండ్యాల రోజా లక్ష్మి లతో కలిసి హాజరై మాట్లాడారు. ఆర్య వైశ్యులు సమాజ సేవలో ముందున్నారని తెలిపారు. వరద బాధితులకు ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో 300 నిత్యావసర కిట్లు అందించామని, వాసవి క్లబ్ నుండి అన్ని వర్గాల ప్రజలకు ఎన్నో సేవా కార్యక్రమాలు నిత్యం చేస్తూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నామన్నారు. అదే ఒరవడిని కొనసాగిస్తూ భవిష్యత్తులో ఆర్యవైశ్యులందరూ ఏకతాటి పైకి వచ్చి ఒకరికొకరు సహాయ సహకారం అందిస్తూ ఆర్యవైశ్యులు అభ్యున్నతికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. అంగ రంగ వైభవంగా జరిగిన వన మహోత్సవ కార్యక్రమంలో వందలాది ఆర్యవైశ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మణుగూరు, అశ్వాపురం, పినపాక, కరకగూడెం మండల ఆర్యవైశ్య అధ్యక్ష కార్యదర్శులను, మణుగూరు వాసవి, వనిత వైభవం క్లబ్ అధ్యక్ష కార్యదర్శులను ఘనంగా సన్మానించి వారి సేవలను కొనియాడారు. పిల్లలకు ఆట పాట కార్యక్రమాలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహిళా జిల్లా అధ్యక్షురాలు చిత్తలూరి ఉమ, జిల్లా నాయకులు ఎలుగూరి నగేశ్ కుమార్, నియోజకవర్గ, మండల, పట్టణ ఆర్యవైశ్య ప్రతినిధులు కత్తి రాము, కోలేటి భవాని శంకర్ , చిత్తలూరి రమేష్, బండారు నరసింహారావు, కడవండి విశ్వనాథ గుప్త, స్వరాజ్యరావు, కోటగిరి సందీప్, రేపాక వెంకన్న, చిన్న మస్తాన్, గాదం శెట్టి సుబ్రహ్మణ్యం, వందనపు వాసు, చిట్టురి శేషు బాబు, దింటకుర్తి బ్రహ్మయ్య, కేశ రాజేంద్రప్రసాద్, బొగ్గవరపు అంజలి, కొత్త ఇందుమతి, సుగ్గల బాను తదితరులు పాల్గొన్నారు.



సూర్య

మంగళవారం 12 నవంబర్, 2024

### రాష్ట్ర స్థాయి అండర్ 14 బౌలింగ్ పోటీలకు

# ఎంపికైన విద్యార్థి షాజాద్

**దేవనకొండ నవంబర్ 11 సూర్య న్యూస్ :** రాష్ట్ర స్థాయి అండర్ 14 బౌలింగ్ పోటీలకు దేవనకొండ గ్రామానికి చెందిన షాజాద్ విద్యార్థి ఎంపికైనట్లు వాలి తల్లిదండ్రులు



హుస్సేన్ భాష మరియు సబియా తెలిపారు.అనంతరం వారు సూర్య న్యూస్ ప్రతినిధి తో మాట్లాడుతూ కర్నూలు నగరంలో శ్రీ శాంతి నికేతన్ స్కూల్ లో 8వ తరగతి చదువుతున్న షాజాద్ అండర్ 14 బౌలింగ్ క్రీడలు ఈనెల 25 నుంచి 29 వరకు అమలాపురంలో నిర్వహించే పోటీలకు పాల్గొంటున్నట్లు తెలిపారు.రాష్ట్రస్థాయి పోటీల్లో సత్తా చాటాలని మండల ప్రజలు వాళ్ళ తల్లిదండ్రులు, స్కూల్ యాజమాన్యం వారు కోరారు.అండర్ 14 బౌలింగ్ కు ఎంపిక అయినందుకు వారు తల్లిదండ్రులు,గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. ఇంకా ఉన్నత శిఖరాలకు చేరాలని వారు కోరారు.

### పలు హొటళ్లు,బేకరీలను తనిఖీలు చేసిన

# ఫుడ్ సేఫ్టీ అధికారిణి

**రెండు మూడు రోజుల క్రితం వండిన ఆహారం ఉండడంపై ఆగ్రహం**

**మరోసారి రిపీటైతే హొటళ్లను సీజ్ చేస్తాం**

**ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ తస్లీమా హెచ్చరిక**







**సోమందేపల్లి నవంబర్ 11 సుర్య న్యూస్** మండల కేంద్రంలోని పెద్దమ్మ గుడి, వైయస్సార్ సర్కిల్, కన్యకా పరమేశ్వరి దేవాలయం వెనకాల ఉన్న బేకరీ తయారీ కేంద్రంతో పాటు పలు హొటళ్లను ఫుడ్ సేఫ్టీ ఇన్స్పెక్టర్ తస్లీమా సోమవారం తనిఖీలు నిర్వహించారు. వంటకాల్లో కాలం చెల్లిన రసాయన పదార్థాలు వాడుతున్నట్లు గుర్తిం చారు. హొటల్ కిచెన్ రూములలో, కుళ్లిపోయిన టమాటాలు, పాడైన ఉల్లి పాయలు, ఆలుగడ్డలు, గడువు ముగిసిన పరోటా ప్యాకెట్స్, మష్రూమ్ ప్యాకెట్ల ను ఫుడ్ సేఫ్టీ అధికారులు గుర్తించారు. అనంతరం నిర్వాహకులకు వార్నింగ్ ఇచ్చారు. ప్రజల ఆరోగ్యాలతో చెలగాట మాడొద్దన్నారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ హెచ్చరించారు. అదేవిధంగా ఎఫ్.ఎస్.ఎస్.ఏఐ లైసెన్సు లేకపోవడంతో నోటీసు ఇవ్వడం జరిగింది,మరోసారి ఇలాంటి ఘటనలు పునరావృతమైతే హొటళ్లను సీజ్ చేస్తామని హెచ్చరించారు.

## పనులను పరీక్షించిన రీజినల్ డైరెక్టర్ రఫిక్

**పామిడి నవంబర్ 11 సూర్య న్యూస్** మండలంలో ఉన్నటువంటి వికలాంగుల అందరూ గత ప్రభుత్వంలో వికలాంగుల కోసం ప్రత్యేకంగా కార్యం కావాలని తెలియజేసినందుకు




వెంటనే స్పందించిన అధికారులు మండలంలో మీకు కచ్చితంగా భవనం నిర్మిస్తామని చెప్పారు అందులో భాగంగానే సోమవారం విశాల్ వికలాంగుల సమైక్య భవన నిర్మాణం చేపట్టిన పనులు పరీక్షించేందుకు ఆర్డిటి సమస్త రీజినల్ డైరెక్టర్ రఫీక్ కృష్ణయ్య పర్యవేక్షణ వచ్చారు వికలాంగులు అందరు కలిసి అధికారులు సన్మానించి మీరు ఎలాగైనా మాపై దయవుంచి వెంటనే బిల్లులు చేయించి ఆదుకోవాలని తెలియజేశారు స్పందించిన అధికారులు మీకు త్వరలో అన్ని విధాల ఆర్డిటి సమస్త ఆదుకుంటుందో తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కేశవాచారి ,ఏలూరు సుధాకర్ రెడ్డి ,సర్వేష్ ,నాగభూషణ ,శివన్న, కేశవ ,నల్ల బోతుల శ్రీనివాసులు ,తదితరులు పాల్గొన్నారు.

### అమ్మవారికి బంగారు కాసుల

# హారం బహుకరణ

**మహానంది నవంబర్ 11సూర్య న్యూస్ :** జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన మహానంది లోని శ్రీ కామేశ్వరి అమ్మవారి కి కర్నూలు జిల్లా పెద్దపాడు గ్రామ వాస్తవ్యులు రెడ్డి




చంద్రకళాధర్ రెడ్డి వారి కుమారుడు లోకేష్ రెడ్డి,మాధవి దంపతుల ద్వారా 17.5 గ్రాముల బంగారు కాసుల హారం శ్రీ కామేశ్వరీ అమ్మవారికి భక్తితో ఆలయ కార్యనిర్వహ ణాధికారి ఎన్ శ్రీనివాసరెడ్డి భక్తితో అందించారు. అనంతరం వారికి వేద పండితులు వేద ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ వేద పండితుల రవిశంకర్ అవధాని, దేవస్థాన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిర్మించారు.. నిర్వహణ.. మరిచారు..!

**ప్రజాధనం పట్ల పట్టింపు లేదు నిర్వహణపై చిత్తశుద్ధి లేదు..!... ప్రజా ఆరోగ్యంపై శ్రద్ధ అసలే లేదు..?**

**సోమందేపల్లి నవంబర్ 11 సుర్య న్యూస్** సోమందేపల్లి మేజర్ పంచాయతీ అధికారుల తీరుపై ప్రజల








అభిప్రాయం.గ్రామపంచాయతీ ఆఫీస్ ఎదురుగా మరుగుదొడ్లు నిర్మించారు.నిర్మించిన పబ్లిక్ టాయిలెట్ల నిర్వహణ గాలికొదిలేయడంతో క్షేత్రస్థాయిలో పరిస్థితులు స్థానికులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయి, అవసరం ఉన్న చోట కాకుండా,రద్దీ లేని ప్రాంతాల్లో మరుగుదొడ్లు నిర్మించి,ప్రజాధనం దుర్వినియోగం చేశారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.






పెద్దమ్మ గుడి, వద్ద ఎక్కువ రద్దీ ఉన్న ప్రాంతం కానీ అక్కడ మరుగుదొడ్లు లేక ప్రజలు, మహిళలు,వృద్ధులు, వికలాంగులు,ప్రయాణికులు, నానా అవస్థలు పడుతున్నారు. ఇప్పటికైనా గ్రామపంచాయతీ అధికారులు ఉన్న మరుగుదొడ్లను క్లీన్ చేయించి, రద్దీ ఉన్న ప్రాంతమైన పెద్దమ్మ గుడి వద్ద మరుగుదొడ్లు నిర్మించాలని ప్రజలకు అందుబాటులో ఉంచాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు. సోమందేపల్లి గ్రామపంచాయతీ ఇంచార్జ్ సెక్రటరీని వివరణ కోరగా మీరు ఏం రాసుకుంటారో రాసుకోండని ఈ సందర్భంగా వివరణ అడగగా ఒక పంచాయతీ ఇంచార్జ్ సెక్రటరీగా ఆయన సమాధానం చెప్పాల్సి ఉండగా,నేను తర్వాత వివరణ ఇస్తానని చెప్పడం ఆయన వీధులను ఏ విధంగా నిర్వహిస్తున్నారో ఆయన అహంకారపూరితమైన మాటలలు మాట్లాడిన ఇంచార్జ్ గ్రామపంచాయతీ సెక్రటరీ, ఇప్పటికైనా పర్మనెంట్ గా గ్రామపంచాయతీ సెక్రటరీని సంబంధిత అధికారులు నియమించాలని సోమందేపల్లి గ్రామపంచాయతీ ప్రజలు కోరుకుంటున్నారు.కాగా ప్రభుత్వం వచ్చిన నాయకులను సరిజేసుకుని గత పది సంవత్సరాలకు పైగా ఆయన ఇదే మండలంలో తిష్ట వేసుకొని కూర్చున్నారు. వివిధ పంచాయతీలలో గత వైసిపి ప్రభుత్వ హయాంలో ఆయన పనిచేయగా హాలో ఆరోపణలు ఆయనపై ఉన్నాయని తెలిసింది, పోలీసు స్టేషన్ల వరకు ఆయన వెళ్లిన సందర్భాలు కూడా ఉన్నాయి...

## నియోజకవర్గ ప్రజలు చల్లగా ఉండాలి

**కనకదుర్గమ్మకు ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే విరుపాక్షి**

**రాయలసీమ కోఆర్డినేటర్ నవంబర్ 11 సూర్య న్యూస్ :** ఆలూరు నియోజకవర్గం ప్రజలు సుఖ





సంతోషాలతో పాడిపంటలతో సంతోషంగా చల్లగా ఉండాలని ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి పేర్కొన్నారు. సోమవారం విజయవాడ కనక దుర్గమ్మ దేవాలయంలో ఎమ్మెల్యే విరుపాక్షి ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు ఎమ్మెల్యే విరుపాక్షిని ప్రత్యేక స్వాగతం పలికి దైవ ఆశీర్వాదంతో ఆశీర్వదించినట్లు ఎమ్మెల్యే విరుపాక్షి రాయలసీమ కోఆర్డినేటర్ తోచరవాణి ద్వారా తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం గాడి తప్పిందని పేర్కొన్నారు. రోజు రోజుకు ఇచ్చిన హామీలను అభివృద్ధిని మరిచి, అధికార పాలకులు ప్రజలను మోసం చేస్తున్నారని వారు ఆరోపించారు. కనకదుర్గమ్మ తల్లి ప్రజలను చల్లగా చూడాలని కోరుకున్నట్లు తెలిపారు. ప్రజల కోసం ప్రజల సమస్యల కోసం ఏప్పుడు ప్రజలతో కలిసి ప్రజల కోసం పనిచేస్తానన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి మంచి ఆరోగ్యం ఆయుస్సు దేవుడు ప్రసాదించాలని కూడా కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ నాయకులు పాల్గొన్నట్లు తెలిపారు

## జనసేన కొత్త సన్మాయకమిటీ నియమికం

**దేవరపల్లి నవంబరు 11సూర్య న్యూస్ :** గ్రామంలో జనసేన పాత గ్రామ కమిటీ రద్దు చేసి...కొత్తగా సమన్వయ కమిటీ వేయడం జరిగినది.ముందు గా దేవరపల్లి జనసేన



గ్రామ గౌరవ అద్యక్షుడిగా పసుపులేటి ప్రసాద్ నియమించారు.అలాగే సమన్వయ కమిటీ సభ్యులుగా కంబాల సత్తిబాబు, కొడమంచిలి శ్రీను,జాజిమొగ్గల శ్రీనివాస్,అనుమారెడ్డి ఆంజనేయులు,మాదవరపు వెంకటేశ్వరరావు ఈ 5 గురిని సమన్వయ కమిటీ సభ్యులుగా నియమించడం జరిగినది.ఈ కార్యక్రమం లో జనసేన గోపాలపురం ఇంచార్జి దొడ్డిగర్ల సువర్ణరాజు,గోపాలపురం నియోజకవర్గ సీనియర్ నాయకులు అనిశెట్టి గంగరాజు, మండల అధ్యక్షులు కాట్నం గణేష్, మండల ఉపాధ్యక్షులు చప్పటి శివ, నాగప్రసాద్, మరియు గ్రామ జనసైనికులు పాల్గొన్నారు.

### దండోరా సత్కార సభ

# కరపత్రాలు విడుదల

**ఎస్సీ వర్గీకరణ కోసం పోరాడిన నాయకులను మరువలేం**

**ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కేవల్ స్వామిదాస్**

**రాయలసీమ కోఆర్డినేటర్ నవంబర్ 11 సూర్య న్యూస్ :** దండోరా ఆధ్వర్యంలో ఈనెల 15న అనంతపురంలో నిర్వహించే సన్మాన సత్కార కార్యక్రమానికి సంబంధించి కరపత్రాలను







సోమవారం ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కేల్ స్వామిదాస్ మాదిగ విడుదల చేశారు. గుంతకల్ పట్టణం మున్సిపల్ ఆఫీస్ పక్కన అంబేద్కర్ విగ్రహం వద్ద దండోరా నాయకులతో కలిసి, అనంతపురంలో ఎస్సీ వర్గీకరణ కు కృషిచేసిన దండోరా జాతీయ నాయకుల సన్మాన సభ 15వ తారీకు న, అనంతపురం జడ్పీ హాల్ ఎదురుగాఅంబేద్కర్ విగ్రహం వద్ద సభ జరుగుతున్నట్లు ఈ సభకు రాష్ట్రంలోని 13 జిల్లాల నుండి మాదిగలు మాదిగ నాయకులు తదితరులు హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కేవల్ స్వామిదాసు , మాట్లాడుతూ,ఎస్సీ వర్గీకరణ కోసం గల్లి నుంచి ఢిల్లీ వరకు ఉద్యమ పోరాటాన్ని నడిపించిన, దండోరా జాతీయ నాయకులు ప్రకాష్ మాదిగకు , సుప్రీంకోర్టులో మాదిగల పక్షాన ఎస్సీ వర్గీకరణ కోసం 2010 లో పిటిషన్ ఫైల్ చేసిన అడ్వకేట్ గుడిమల్లం గిరిధర్ మాదిగకు దండోరా వ్యవస్థాపక సభ్యులైన కృపాకర్ మాదిగకు అనంతపురం జిల్లా వేదికగా సత్కార సభ ను నిర్వహిస్తారన్నారు. ఎస్సీ వర్గీకరణ సాధించడమే ఈ సభ యొక్క ముఖ్య ధ్యేయం అన్నారు.ఈ సభను జిల్లా మాదిగలంతా కూడా ఏర్పాటు చేయడమైనది అన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రం నుండి 13 జిల్లాల నుండి మాదిగ విద్యార్థులు మాదిగ మహిళలు మాదిగ మేధావులు మాదిగ లాయర్స్ మాదిగ యువసేన నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపు నిచ్చారు . ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కేవల్ స్వామిదాస్ మాదిగ , రాయలసీమ కార్యదర్శి ఎం సి సుంకన్న మాదిగ, గుంతకల్ టౌన్ కార్యదర్శి పకీరప్ప మాదిగ, మండల ఉపాధ్యక్షులు జయరాం మాదిగ ,మండల సహాయ కార్యదర్శి బి నాగప్ప మాదిగ, యువసేన నాయకులు రాజేష్ మాదిగ ,రామాంజనేయులు మాదిగ, రమేష్ మాదిగ విజయ్ మాదిగ తదితరులు కరపత్రాల విడుదల కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వడ్లరామాపురం హై స్కూల్లో సమస్యలు పరిష్కరించాలి :AISA

**వడ్లరామాపురం హై స్కూల్ ను సందర్శించిన aisa జిల్లా కార్యదర్శి యస్. నాగార్జున**

**ఆత్మకూరు నవంబర్ 11సూర్య న్యూస్ :**







మండల పరిధిలో ని వడ్లరామాపురం గ్రామంలో ఉన్న ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శి నాగార్జున, ఐసా నాయకులు విష్ణు వర్ధన్ సందర్శించి మధ్యాహ్న భోజనం పరిశీలించి విద్యార్థులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఐసా జిల్లా కార్యదర్శి నాగార్జున మాట్లాడుతూ వడ్లరామాపురం గ్రామంలో ఉన్న హై స్కూల్లో దాదాపుగా 200 నుంచి 250 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తూ ఉన్నారని కానీ అక్కడ మౌలిక వసతులు ఏ మాత్రం లేవని పాఠశాలలో విద్యార్థులకు సరిపడా తరగతి గదులు లేకపోవడం వల్ల విద్యార్థులు బయట చెట్ల కింద క్లాసులు వినే పరిస్థితి ఉందని క్లాస్ రూమ్లలో కూర్చోవడానికి డెస్కు లేక విద్యార్థులు కింద కూర్చుంటున్నారు, ఫ్యాన్లు, సరైన లైట్లు కూడా లేవని విద్యార్థులు ఆడుకోవడానికి ఆట స్థలం లేక విద్యార్థులు ఆటలకు దూరం అవుతున్నారని, పాఠశాల పక్కన ఉన్న కాలువ వల్ల విద్యార్థులు అనారోగ్య సమస్యల బారిన పడే అవకాశం ఉందని అమ్మాయిలకు కనీసం బాత్రూం సౌకర్యం లేక అమ్మాయిలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.హై స్కూల్ కోసం గ్రామంలోనే ప్రభుత్వం కొత్తగా పాఠశాల భవనం ఏర్పాటు చేసినప్పటికీ పాఠశాలలో కొన్ని పనులు అసంపూర్తిగా ఉండడం వల్ల విద్యార్థులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. కావున విద్యాశాఖ అధికారులు స్పందించి వెంటనే కొత్త పాఠశాల భవనంలో అన్ని పనులు పూర్తి చేసి విద్యార్థులు ఆహ్లాదకరమైన వాతావరణ చదువుకోడానికి వీలు కల్పించాలని కోరారు లేకపోతే ఐసా ఆధ్వర్యంలో విద్యార్థులను, తల్లిదండ్రులను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## శ్రీ వెంకటేశ్వర స్వామి వారి...
# 58వ వార్షిక సప్తాహా మహొత్సవం

**కొవ్వూరు నవంబర్ 11 సూర్య న్యూస్ :** మండలములో ఉన్న ఆరికిరేవుల గ్రామములోవెలసియున్న శ్రీ దేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి 58 వ



వార్షిక సప్తాహా మహొత్సవ ములు ఈ రోజు ప్రారంభమైనవి బ్రహ్మశ్రీ కి. శే గుత్త బుల్లిరాజు స్వామి వారి ఆశీస్సులతో జరిగిన ఈ కార్యక్రమం లోపూజారి యనమదల సుబ్రహ్మణ్యం స్వామి చే ఈరోజు ఉదయం గం 4:00 లనుండి శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి పంచామృతములతో అభిషేక కార్యక్రమం నిర్వహించారుఅనంతరం సహస్ర నామార్చన, కుంకుమ పూజ కార్యక్రమములు నిర్వహించారుఅనంతరం సహస్ర నామార్చన, కుంకుమ పూజకార్యక్రమములు నిర్వహిం చారు అనంతరం ఈరోజు సాయంత్రం గం 7.30 ని లనుండి శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి కళ్యాన మహొత్సవం జరుగుతుంది ఈ కార్యక్రమంలో యనమదల తాతలు ,చావా సూర్యారావు గార్ల కుటుంబసభ్యులు ఈ 58 వ వార్షిక కళ్యాణము నిర్వహించినారు ఈ సందర్భంగాఆలయ కమిటీ సభ్యులు శ్రీ గుత్తా వెంకట కృష్ణ, శ్రీ చావా వెంకట రావు, యనమదల రామారావు, పోతుల ఎకోనారాయణ చావా రంగారావు లు, గ్రామములోని భక్తులు విశేముగా పాల్గొని తీర్ధ ప్రసాదములు స్వీకరించారు.ఈ సందర్భంగాఈరోజు ప్రారంభమైన సప్తాహములు వారం రోజులు జరుగును అని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

## మార్కెట్ యార్డు నందు సీసీఐ ద్వారా వెంటనే
# పత్తి కొనుగోళ్లు ప్రారంభించాలి

**ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్**

**ఎన్టీఆర్ బ్యూరో నవంబర్ 11 సూర్య న్యూస్** ఎన్టీఆర్ జిల్లా నందిగామ మార్కెట్ యార్డ్ నందు సీసీఐ ద్వారా వెంటనే పత్తి కొనుగోలు ప్రారంభించాలని ఆంధ్రప్రదేశ్




ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో సిసిఐ ద్వారా మద్దతు ధరకు పత్తి కొనుగోలు జరపాలని ఏఎంసీ కార్యదర్శి వినత పత్రం అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి పీవీ ఆంజనేయులు మాట్లాడుతూ పత్తి రైతులు రాష్ట్రవ్యాప్తంగా తీవ్రంగా నష్టపోయారని అన్నారు బయట వ్యాపారస్తులు క్వింటాకు 5 వేలకు మించి ధర ఇవ్వటం లేదని అన్నారు. అసలే చీడపీడలతో దిగుబడి లేక ఇబ్బంది పడుతుంటే వచ్చిన కొద్దిపాటి పత్తికి కూడా ధర లేక రైతులు నష్టపోతున్నారన్నారు. అంతర్జాతీయ మార్కెట్లో ప్రత్తికి క్వింటాకు 12000/- పలుకుతుంటే మనదేశంలో క్వింటా మద్దతు ధర 7510/- నిర్ణయించడం శోచనీయం అన్నారు. కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి చనుమోలు సైదులు మాట్లాడుతూ ఈనెల 8వ తేదీన నందిగామ శాసనసభ్యురాలు మార్కెటింగ్ యార్డు నందు ఆర్భాటంగా ప్రారంభించిన సీసీఐ కొనుగోలు కేంద్రం పనిచేయకపోవడం శోచనీయమన్నారు. సీసీఐ గుమస్తాలు గ్రామాలలో తిరిగి రైతులను ప్రతి అమ్ముకోవాలంటే గుంటూరు పత్తి మిల్లుకు తీసుకురమ్మని అడుగుతున్నారు. దానివల్ల రైతులకు ట్రాన్స్పోర్ట్ రూపంలో అదనపు భారం పడుతుందని, నందిగామ మార్కెట్ ద్వారానే సిసిఐ పత్తి కొనుగోలు వెంటనే జరపాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు రాయుడి వెంకటేశ్వరరావు తుమ్మల నాగేశ్వరరావు కొండ లక్కి శెట్టి కృష్ణ, కౌలు రైతుల సంఘం నాయకులు గుమ్మల్ల ఏడుకొండలు సిఐటియు నాయకులు కే గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# పంచారామ క్షేత్రంకు ఆర్టీసీ బస్ సేవలు

**ప్రచారం కొరకెనా శ్రీశైలం క్షేత్రం కు నేడు బస్ క్యాన్సిల్**

**డిపో అధికారుల తీరుపై శాపనార్థాలు పెడుతున్న భక్తులు ప్రయాణికులు..!**


**ఎన్టీఆర్ బ్యూరో నవంబర్ 11 సూర్య న్యూస్** ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట బస్ డిపో నుండి శ్రీశైలం కు మల్లన్న స్వామి దేవాలయం కు భక్తులు స్వాములు ప్రయాణికులు వెళు




ళ్ళట కోరకు ఆర్టీసివారు రాత్రి సమయం 12.30 గంటలకు కేటాయించి సీట్లు రిజర్వేషన్ చేసుకోను సదుపాయం కల్పించారు.ఈ రోజు సీట్లు రిజర్వేషన్ చేసుకోను వారికి 12.30 రావలసిన బస్ క్యాన్సిల్ చేసినట్లు 7.00 ఆర్టీసీ వారు తెలిపారని తాము స్వామి వారి దర్శనం కోసం అన్ని ఏర్పాట్లు చేసుకున్నామని ఇప్పుడు ఎలా అంటూ ఆక్షేపణలు తెలుపుతూ డిపో మేనేజర్ అధికారులు పనితీరు ను విమర్శిస్తూ శాపనార్థాలు పెడుతున్నారు గత కొద్ది రోజుల క్రితం శ్రీశైలం క్షేత్రం కు వెళ్ళవలసిన రాత్రి9.00 ఆర్టీసీ బస్ అదిగో వస్తుంది, ఇదిగో వస్తుంది అని రాత్రి సమయం 12.00 కూడా రాక ప్రయాణికులు ఇబ్బందులు పడినట్లు తెలుస్తోంది.బస్ డిపో అధికారుల తీరుపై ఇప్పటికే కార్మికసంఘాల నాయకులు అనేక విమర్శలు ఆరోప ణలు చేశారు.ఆర్టీసీ వారు టెక్నికల్ సమస్య అంటూతప్పించుకుంటున్నారని విమర్శలు.

## ప్రకృతి వ్యవసాయ...
# క్యాలెండర్ ఆవిష్కరణ

**తుగ్గలి నవంబర్ 11సూర్య న్యూస్** మండలం పరిధిలోని రాంపల్లి గ్రామంలో ప్రకృతి వ్యవసాయంలో భాగంగా రాంపల్లి గ్రామ ప్రజలు,గ్రామ రైతుల సమక్షంలో తుగ్గలి



మండలం టిడిపి మండల కన్వీనర్ రాంపల్లి తిరుపాల్ నాయుడు ప్రకృతి వ్యవసాయ క్యాలెండర్ ను సోమవారం రోజున ఆవిష్కరించారు.ఈ సందర్భంగా టీడీపీ మండల కన్వీనర్ రాంపల్లి తిరుపాల్ నాయుడు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం చేయడం వల్ల రైతులకు ఖర్చులు తగ్గుతాయని,అదేవిధంగా ప్రకృతి వ్యవసాయంలో పండించినటువంటి పంటలు, ఆకుకూరలు,కూరగాయలను మనం తినడం వల్ల మన ఆరోగ్యం పదిలంగా ఉంటుందని ఆయన తెలియజేశారు. ప్రకృతిని మనం కాపాడితే ప్రకృతి మనల్ని కాపాడుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ మండల కోఆర్డినేటర్ లింగప్ప,ఐసిఆర్పి రాముడు,రాంపల్లి గ్రామ రైతులు నాగిరెడ్డి,శ్రీనివాసులు,నరసింహులు, మద్దిలేటి,చాకలి లాలప్ప గురుదాస్ రెడ్డి,రైతులు మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సేవలకు అత్యుత్తమ పురస్కారం అందుకున్న పెద్దిరెడ్డి దస్తగిరి రెడ్డి..!

**ఇండియా బుక్ ఆఫ్ రికార్డు సొంతం చేసుకున్న రాఘవేంద్ర విద్యా సంస్థల..చైర్మన్ డాక్టర్ పెద్దిరెడ్డి దస్తగిరి రెడ్డి**

**నిరుపేద విద్యార్థులకు, ప్రజలకు ఆసరాగా నిలిచన మహొన్నతుడు**

**నంద్యాల నవంబర్ 10సూర్య న్యూస్. :** జిల్లా నంద్యాల పట్టణం ఎన్జీవో కాలనీలోని రాఘవేంద్ర విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ పెద్దిరెడ్డి దస్తగిరి రెడ్డి అత్యుత్తమ పురస్కారాన్ని అందుకున్నారు. తాను చేసిన సేవా కార్యక్రమాలను గుర్తించి ఇండియా బుక్ ఆఫ్ రికార్డును ప్రధానం చేశారు. బ్యాంకింగ్ రంగంలో విశిష్ట సేవలు అందించి తన ఉద్యోగానికి రాజీనామా చేసి తనలాగే ఎంతోమంది విద్యార్థులను బ్యాంకింగ్ రంగంలో చూడాలన్న లక్ష్యంతో రాఘవేంద్ర బ్యాంక్ కోచింగ్ సెంటర్ ను స్థాపించిన ఆయన సుమారు 42,500 మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించారు. అలాగే తాను పుట్టిన స్వగ్రామమైన సంజామల మండలం మంగపల్లి గ్రామంలో పేద ప్రజల కోసం తన తండ్రి పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి జ్ఞాపకార్థం తన తండ్రి అందించిన 10 ఎకరాల స్థలంలో ఉచితంగా కార్పొరేట్ ఆసుపత్రిని స్థాపించి స్థానిక ప్రజల కోసం ఉచితంగా వైద్యాన్ని అందిస్తున్నారు. తన సొంత ఖర్చులతో అత్యవసర ప్రమాద స్థితిలో ఉన్న రోగుల కోసం ఉచితంగా అంబులెన్సు నిర్వహిస్తున్న మహొన్నతుడు డాక్టర్ పెద్దిరెడ్డి దస్తగిరి రెడ్డి. అంతేకాక ఎంతో మంది విద్యార్థులకు ఉచితంగా సైకిల్ పంపిణీ, కుట్టు మిషన్లు, కళ్యాణ్ మండపాన్ని ప్రజలకు అందించారు. ఇంతటి సేవా గుణాన్ని కలిగిన వ్యక్తికి ఇండియా బుక్ ఆఫ్ రికార్డును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎన్జీవో కాలనీ రాఘవేంద్ర విద్యాసంస్థల ఆధ్వర్యంలో స్థానిక బృందావనం ఆడిటోరియంలో ఇండియా బుక్ ఆఫ్ రికార్డును అందించారు. సమగ్రత, స్ఫూర్తికి



చిహ్నంగా ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ న్యాయనిర్ణేత డాక్టర్ ఎ.ఎస్. వసుధా రాణి ముఖ్యఅతిథిగా హాజరై అవార్డును అందించనున్నారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా రామకృష్ణ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ రామకృష్ణ రెడ్డి, గుంటూరు, ఎన్టీఆర్ జిల్లాల ఫ్యాక్టరీల డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్, ఇంటాచ్ కన్వీనర్ ఎం.వి.శివ కుమార్ రెడ్డి, టీచర్స్ యూనియన్ కోఆర్డినేషన్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు ఒంటేరి శ్రీనివాసుల రెడ్డి, ఐఎంఏ మాజీ అధ్యక్షుడు డాక్టర్ రవికృష్ణ పాల్గొన్నారు. కార్యక్రమంలో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ సందర్భంగా అతిథి డాక్టర్ వసుధా రాణి మాట్లాడుతూ డాక్టర్ పెద్దిరెడ్డి దస్తగిరి రెడ్డి ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహించారని తాను అందించిన సేవలకు గుర్తుగా విశిష్టమైన ఇండియా బుక్ ఆఫ్ రికార్డును అందించడం సంతోషంగా ఉందని తెలిపారు. నిరుద్యోగుల కోసం తన ఉద్యోగాన్ని కూడా త్యాగం చేసిన మహొన్నత వ్యక్తిని కొనియాడారు. ఇలాంటి వ్యక్తిని సన్మానించుకోవడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. శ్రీ రామకృష్ణ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ జి.రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ రికార్డు స్థాయిలో 50 వేల మందికి ఉద్యోగాలు ఇప్పించడం ఎంతో శ్రమతో కూడుకున్న పని అని తెలిపారు. తన శ్రమకు ఇండియా బుక్ ఆఫ్ రికార్డుతో సార్ధకత చేకూరిందని తెలిపారు. తన స్వగ్రామమైన మంగపల్లిలో ఉచితంగా కార్పొరేట్ వైద్యాన్ని అందించడం, అక్కడ ప్రజల కోసం తను అందిస్తున్న సేవలను ప్రత్యేకంగా అభినందించారు. ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ ఎంతో సేవా కార్యక్రమాలు చేస్తే తప్ప ఇండియా బుక్ ఆఫ్ రికార్డు సొంతం కాదని తెలిపారు. అలాంటి పురస్కారం అందుకున్న డాక్టర్ పెద్దిరెడ్డి దస్తగిరి రెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు. ఎంతోమందికి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించి వివిధ బ్యాంకుల్లో స్థిరపడేలా చేసిన వ్యక్తిగా చరిత్రలో నిలిచిపోతారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాఘవేంద్ర విద్యాసంస్థల డైరెక్టర్లు మౌలాలి రెడ్డి షేక్షావలి రెడ్డి, శ్రీ గురు రాఘవేంద్ర బ్యాంక్ కోచింగ్ లో శిక్షణ పొంది ఉద్యోగాలు సాధించిన బ్యాంకు ఉద్యోగులు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

## మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తికి
# 14 రోజుల జైలు శిక్ష


**నంద్యాల నవంబర్ 11సూర్య న్యూస్:** జిల్లా లోని శ్రీరామ సినిమా హల్ వద్ద రోడ్డుపైన వెళ్ళేటటువంటి మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన నంద్యాల టౌన్ లోని విశ్వనగర్




కు చెందిన షేక్ బషీరుల్ల అనే వ్యక్తి పై నంద్యాల2 టౌన్ పోలీసులో కేసు నమోదు చేసి సోమవారం 2 క్లాస్ మెజిస్ట్రేట్ వద్ద హాజరుపరచగా జడ్జి సదరు వ్యక్తికి 14 రోజులు జైలు శిక్ష విధించడమైనది అని నంద్యాల 2వ పట్టణ సీఐ షేక్ ఇస్మాయిల్ తెలిపారు. మహిళలపట్లఅసభ్యంగా, అమర్యాదగా ప్రవర్తించే వారి పై పోలీసులు కఠినంగా ఉంటాము, ఫోక్సో కేసుల్లో ముద్దయి లందరి పై రౌడి షీట్స్ తెరవాలని ఎస్పీ ఉత్తర్వులు,రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధి లో 7 మంది పై రౌడీ షీట్స్ ఓపెన్ కు ప్రపోజల్స్ ఉన్నతాధికారులకు పంపడం అయినది.ఇలాగే అన్ని పోలీస్ స్టేషన్ పరిధి లోమహిళలు,పిల్లల పై దాడులు,నేరాలకు పాల్పడే వారి పై కఠిన చర్యలు ఉంటాయి అని ఆయన తెలిపారు.

# భక్తులతో కిటికీటలాడిన శివాలయాలు

**నంద్యాల,నవంబర్ 11 సూర్య న్యూస్ :** జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన మహానంది లో కార్తీక మాసం రెండో శనివారం సందర్భంగా తెల్లవారుజాము నుంచి శివనామ స్మరణతో



పులకించింది. వరుసగా సెలవులు రావడంతో భక్తులు అధిక సంఖ్యలో స్వామి అమ్మవారి దర్శనం చేసుకున్నారు. ఉదయం స్వామివారికి అభిషేక కార్యక్రమాలు, అమ్మవారికి కుంకుమార్చన కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మహానంది ఎస్సై రామ్మోహన్ రెడ్డి బందోబస్తు నిర్వహించారు.అలాగే కృష్ణానంది, ఓంకారం, భోగేశ్వరం తదితర శివాలయాల్లో భక్తులు పూజలు నిర్వహించారు.

# నేటి యువత ఆజాద్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

**గోపాలపురం నవంబర్ 11 సూర్య న్యూస్:** నేటి యువత ఆజాద్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని ఎంఈఓ ఏ మహేశ్వరావు విద్యార్థులకు సూచించారు.సోమవారం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల వేళ్ల చింతల గూడెం లో "జాతీయ విద్యా దినోత్సవాన్ని" ప్రధానోపాధ్యాయులు పి. రత్నమణి వారి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.మండల విద్యాశాఖ అధికారి ఏ. మహేశ్వరరావు చిత్రపటానికి పూలమాలలు వేసి



నివాళులర్పించారు.ఎంఈఓ మహేశ్వరరావు మాట్లాడుతూ మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని జాతీయ విద్యా దినోత్సవం"గా ప్రభుత్వం ప్రకటించిందని అన్నారు. ప్రపంచాన్ని మార్చగల అత్యంత శక్తివంతమైన ఆయుధం చదువు ఒక్కటేనని అన్నారు. ఆజాద్ అనేక భాషలలో విద్యనభ్యసించారని, భారత స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక పాత్ర వహించారని, జాతీయ కాంగ్రెస్ లో ప్రముఖ నేతగా, హిందూ, ముస్లిం ఐక్యానికి కృషి చేశారని, బ్రిటిష్ పాలనను వ్యతిరేకిస్తూ మహాత్మా గాంధీతో కలిసి హింస రహిత నిరసనకు ప్రోత్సహించారని అన్నారు. ఆజాద్ జర్నలిస్ట్ అని తన పత్రిల ద్వారా బ్రిటిష్ పాలనను విమర్శిస్తూ, భారతీయులను స్వాతంత్ర ఉద్యమం వైపు ఆకర్షించారని అన్నారు. స్వతంత్ర భారత తొలి "విద్యామంత్రిగా" సేవలందించారని, విద్యా వ్యవస్థకు పునాది వేశారు. ఎల్ ఎల్ టి ఎస్, యు జి సి, వంటి ముఖ్యమైన సంస్థలను స్థాపించారు. ముఖ్యంగా సైన్స్, టెక్నాలజీ విద్యను ప్రోత్సహించారు.అందరికీ ప్రాథమిక, ద్వితీయ విద్యను అందుబాటులో ఉంచారన్నారు. భారతదేశ విభజనను వ్యతిరేకించి సమైక్య భారతదేశాన్ని ఆకాంక్షించారు.ఆయనకు భారత అత్యున్నత పురష్కారం భారతరత్న అవార్డు అందుకున్నారన్నారు. నేటి యువత ఆజాద్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని అధికారి శ్రీలక్ష్మి, సిఆర్పి కొయ్య నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీని కలిసిన దేవరకొండ ఉమాశంకర్

**గోరంట్ల నవంబర్ 11 సూర్య న్యూస్** శ్రీ సత్యసాయి జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మాని టరింగ్ మెంబర్గా ఇటీవల ఎన్నికైన దేవర కొండ ఉమాశంకర్ సోమవారం సత్యసాయి జిల్లా ఎస్పీ వి రత్న ని మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందజేసి



అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలో సివిల్ రైట్స్ ప్రోగ్రామ్స్ అలాగే ఎస్సీ ఎస్టీ అవగాహన సదస్సులు నిర్వహించాలని విన్నవించారు. అనంతరం పలు ఎస్సీ ఎస్టీ సమస్యలపై చర్చించారు.

## రైతులకు పంట పెట్టుబడి సహాయం క్రింద...
# 20 వేల రూపాయలు రైతుల ఖాతాలో జమ చేయాలి

**ఎన్నికల హామీ మేరకు రైతులకు అన్నదాత సుఖీభవ పథకం వర్తింపచేయాలి**

**ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో దేవనకొండ తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా**

**దేవనకొండ నవంబర్ 11సూర్య న్యూస్ :** ఎన్నికల హామీ మేరకు రైతులకు పెట్టుబడి సాయం కింద ఇస్తామన్న 20 వేల రూపాయలు తక్షణమే రైతు ఖాతాలకు జమ చేయాలని ఏపీ రైతు సంఘం మండల ప్రధాన కార్యదర్శి ఎం. వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సోమవారం ఏపీ రైతు సంఘం రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా రైతులతో కలిసి ర్యాలీ నిర్వహించి అనంతరం దేవనకొండ తాసిల్దార్ కార్యాలయం ముందు సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి వి.రాజశేఖర్ అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. ధర్నాను ఉద్దేశించి వారు మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు సూపర్ సిక్స్ హామీలు ఇచ్చిందని దానిలో రైతులకు సంబంధించి "అన్నదాత సుఖీభవ పథకం" కింద పెట్టుబడి సాయం "ప్రతి రైతుకు 20వేల రూపాయలు" ఇస్తామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. ప్రభుత్వం అధికారం చేపట్టి ఆరు నెలలకు కావస్తుంది. రైతులకు ఖరీఫ్ లో, రబీలో వ్యవసాయ పంట పెట్టుబడులకు ఇస్తే ఉపయోగపడుతుందన్నారు. కానీ ఇంతవరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రైతుల ఖాతాల్లో ఒక రూపాయి కూడా జమ చేయలేదన్నారు. ఇప్పటికే




వ్యవసాయం సంక్షోభంలో పడిందని, రైతులు వ్యవసాయం గిట్టుబాటు గాక గంపడంత అప్పులు చేసుకుని రుణభారంతో కృంగిపోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. బ్యాంకులలో సకాలంలో రుణాలు అందక సబ్సిడీ ఎరువులు, విత్తనాలు అందక పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక ఇబ్బందుల్లో ఉన్నారని తెలిపారు.ఈ తరుణంలో ఆదుకోవలసిన ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తున్నదని, నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తున్నదని ఆరోపించారు.ఎన్నికల ముందు రైతే రాజు – రైతే దేశానికి వెన్నెముక, రైతు లేనిదే మేము లేము అని గొప్పలు చెప్పుకున్న పాలకులు నేడు కుంటి సాకులు చెబుతూ కాలయాపన చేస్తున్నయన్నారు. అందుకే ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి గారు ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలంటే వెంటనే రైతుల ఖాతాల్లో "పెట్టుబడి సాయం కింద 20 వేల రూపాయలు" జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి నరసారావు, రైతు సంఘం మండల నాయకులు వై. నాగేశ్వరరావు, అనుమప్ప, దుబ్బన్న, నరసప్ప, నాగేంద్ర, రామాంజనేయులు, నాగరాజు, మజీద్, సిపిఐ నాయకులు వీరాంజనేయులు, రామంజి, అబ్బాస్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య

మంగళవారం 12 నవంబర్, 2024

# మెరుగైన సేవలు అందిస్తాం

**-రీజినల్ మేనేజర్ నరసింహారావు**

**ఆలూరు నవంబర్ 11 సూర్య న్యూస్ :** ఆలూరులో నూతనంగా ఏర్పాటు చేసిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్వారా మెరుగైన సేవలు అందిస్తామని బ్యాంక్ రీజినల్ మేనేజర్ నరసింహ రావు అన్నారు. యూనియన్ బ్యాంక్ ఏర్పాటు చేసి 106 సంవత్సరాల సందర్భంగా ఆలూరు నందు బళ్లారి రోడ్డు లో నూతన బ్యాంక్ ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని రకాల పథకాలు కూడా అమలు చేస్తామని చెప్పారు. రైతులకు, పొదుపు మహిళలకు రుణాలు మంజూరు చేయడం తో పాటు, గృహ , వ్యక్తిగత, వ్యాపార రుణాలు అందిస్తామని అన్నారు. ప్రధానంగా ఖాతాదారులకు మెరుగైన సేవలు అందిస్తామని పేర్కొన్నారు. త్వరలోనే ఏటీఎం ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ మధుసూదన్ రావు, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.



## జాతీయ విద్యా దినోత్సవంగా

# మౌలానా ఆజాద్ పుట్టినరోజు నిర్వహణ

**విద్యా రంగంలో మౌలానా ఆజాద్ సేవలు ఎనలేనివి - హెచ్ ఎం.నజీర్ అహ్మద్**

**హొళగుంద నవంబర్ 11సూర్య న్యూస్:** నవంబర్ 11న మౌలానా అజాద్ పుట్టినరోజు ను జాతీయ విద్యా దినోత్సవం గానూ, ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాలు మైనారిటీల




సంక్షేమ దినోత్సవం గాను నిర్వహించడం ఎంతో గర్వించదగ్గ విషయమని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్.ఎం.నజీర్ అహ్మద్ అన్నారు. ఈ సందర్భంగా సోమవారం పాఠశాలలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ మౌలానా ఆజాద్ భారత విద్యా వ్యవస్థ రూపురేఖలు మార్చిన దార్శినికుడని, స్వాతంత్రోద్యమ సాఫల్యంలో, స్వతంత్ర భారత విద్యా, వైజ్ఞానిక, కళల వికాసానికి బహుముఖప్రజ్ఞతో విసుగు విరతి లేకుండా ప్రవహించే ఉత్తేజంలా శ్రమించిన పోరాటకారుడని, కవి, రచయిత, జర్నలిస్టు, విద్యావేత్త, పరిపాలకుడు, బహుభాషా కోవిదుడుగా, భారతరత్నగా ఎన్నో అంశాలలో మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ తమ వంతుగా కృషి చేశాడని ఆయన సేవలను కొనియాడారు. బాల్యదశ నుంచే సాహిత్యం, తత్వశాస్త్రం, సంస్కృతి, కళలు, మానవ విమోచనాల ఉద్యమ చరిత్రపై ప్రత్యేక అభినివేశం ఏర్పరచుకొని భారతీయ విద్యావికాసాన్ని గొప్ప ముందడుగు వేయించిన నవ్య మానవవాది ఆజాద్ అని అలాంటి వారిని స్మరించుకోవడం ఎంతో గొప్ప విషయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఉల్లాస్ పై వాలంటీర్లకు

# శిక్షణ కార్యక్రమం

**దేవనకొండ నవంబర్ 11 సూర్య న్యూస్:** మండల కేంద్రంలో మహిళా సమాఖ్య కార్యాలయం నందు ఉల్లాస్ పై వాలంటీర్లకు శిక్షణ ఇవ్వడం జరిగింది అని విద్యాశాఖ సూపర్వైజర్ రమణయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యపై వాలంటీర్లకు పూర్తి అవగాహన కలిగించామని ఇందులో వారికి ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ అక్షరాస్యత, వాలంటీర్ వ్యవస్థ ఎలా పనిచేయాలి అక్షర వెలుగు వంటివి వాటి గురించి వివరించారు. నిరక్ష్య రాస్యులైన వయోజనులందరినీ అక్ష్యరాస్యులుగా తీర్చి దిద్దాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఉల్లాస్ పథకంను రూపొందించినట్లు వారు పేర్కొన్నారు. గ్రామాల్లో నిరక్షరాస్యులైన వయోజనులకు చదువు నేర్పించి అక్షరాస్యులుగా దిద్దాల్సిన బాధ్యత వాలంటీర్లపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నరసన్న, మస్తాన్,ముద్ద రంగడు, సోమన్న,యంగన్న,ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



# దినేష్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన టిడిపి అశోక్



**నెల్లూరు/ కోవూరు నవంబర్ 11 సూర్య న్యూస్** ఏపీ రాష్ట్రపర్యావరణ మేనేజ్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నియమితులైన పోలం రెడ్డి దినేష్ రెడ్డికి టిడిపి నాయకుడు అశోక్ శుభాకాంక్షలు తెలిపారు. జాతీయ ప్రధాన కార్యదర్శిగా అంచలంచలుగా ఎదుగుతూఏపీ రాష్ట్ర పర్యావరణ మేనేజ్మెంట్ కార్పొరేషన్ చైర్మన్గా ఎదిగారని మీకు ఎప్పుడు తోడుగా మీ వెంటే ఉంటామనిఅన్నారు. ఇలాగే ఉన్నత పదవులకి ఎదగాలని కోరుకుంటున్నాను.

# అగాపే ఆశ్రమంలో అన్నదానం

**యాడికి నవంబర్ 11 సూర్య న్యూస్ :** మండలంలోని కమలపాడు రోడ్డు గల రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే ఆశ్రమంలో, వెంకటంపల్లె పశువుల ఆసుపత్రిలో అటెండర్ గా




పనిచేస్తున్న చీమల నాగరాజు, భార్య శివలక్ష్మి, కుమారుడు ఉదయ్ కుమార్, కూతుర్లు అంజలి, కీర్తన వీరి కుటుంబం ఆశ్రమంలో వారికి మా వంతుగా, మేము ఏదైనా చెయ్యాలి అని ఆశతో భోజనం సిద్ధపరచుకొని, అగాపే ఆశ్రమంలో ఉంటున్న అందరికీ అన్నదానం చేశారు. ఇందు నిమిత్తమై ఆశ్రమ ఫౌండర్ బత్తల ప్రసాద్, ఆశ్రమంలోని వారంతా వారి కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు.

# మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలు మరువలేనివి

**- జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పరిగెల మురళీకృష్ణ**

**కర్నూలు బ్యూరో నవంబర్ 11సూర్య న్యూస్:** మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలు భారత జాతి ఎన్నటికీ మరువలేనిదని కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు మాజీ మెంబర్ పరిగెల మురళీకృష్ణ అన్నారు. సోమవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ 136 వ జయంతి కార్యక్రమం సందర్భంగా ముందుగా డిసిసి అధ్యక్షులు పి మురళీకృష్ణ ఆధ్వర్యంలో కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల నందు టిబి వార్డులో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేసిన అనంతరం పార్టీ కార్యాలయంలో ఆజాద్ చిత్ర పటమునకు పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం కార్యకర్తల సమావేశంలో మురళీ కృష్ణ మాట్లాడు తూ మౌలానా అబుల్ కలాం ఆజాద్ భారత స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొన్నారని ,1940 సంవత్సరంలో జాతీయ కాంగ్రెస్ అధ్యక్షులుగా పని చేశారని, ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని అరెస్టయ్యాడని, ఖిలాఫత్, సహాయ నిరాకరణ, క్విట్



ఇండియా ఉద్యమాలలో పాల్గొని పది సంవత్సరాలు జైలు జీవితం గడిపారని స్వాతంత్ర్యా నంతరం భారత మొదటి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ మంత్రివర్గంలో విద్యాశాఖ మంత్రిగా పనిచేశారని, విద్యార్థుల సంక్షేమానికి ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి విద్యాభివృద్ధికి మౌలానా అబుల్ కలాం ఆజాద్ కృషి చేశాడని అందుకే ఆయన పుట్టిన రోజును జాతీయ విద్యా దినంగా జరుపు కుంటున్నామని ఆయన మరణానంతరం భారత ప్రభుత్వం భారతరత్న పురస్కారాన్ని ప్రకటించిందని. మౌలానా స్ఫూర్తి ప్రతి ఒక్కరికీ ఆదర్శం కావాలని, ఆయన కీర్తి చిరకాలం నిలవాలని మురళీ కృష్ణ అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎస్సీ బజారన్న, షేక్ ఖాజా హుస్సేన్, ఎన్ చంద్రశేఖర్, కే నాగశేషులు, డివి సాంబశివుడు, డబ్ల్యూ సత్యరాజు, ఖాద్రిపాషా, బి సుబ్రహ్మణ్యం, పగిడాల అమన్, ఎన్ సుంకన్న, ఎస్ ప్రమీల,ఏ వెంకటసుజాత, కరుణమ్మ, తిప్పన్న నాయుడు, ప్రతాపరెడ్డి రమేష్, కే రవి, ఆర్ ప్రతాప్, అక్బర్ మహిళా కాంగ్రెస్ అయ్యమ్మ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# పాలిటెక్నిక్ కళాశాలలో జాబ్ మేళా

**రాయదుర్గం నవంబర్ 11 సూర్య న్యూస్** ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నవంబర్ 13వ తారీఖున బుధవారం జాబ్ మేళా నిర్వహిస్తున్నట్టు ఓ ప్రకటనలో ప్రిన్సిపల్ పేర్కొన్నారు. రాయదుర్గం పట్టణంలోని సోమవారం పాలిటెక్నిక్ కళాశాలలో ప్రిన్సిపల్ డిఆర్ఎం శ్రీనివాసులు మాట్లాడుతూ. ప్రముఖ కంపెనీలు హెచ్డిఎఫ్సి లైఫ్ నవభారత్ మరియు. ఐ ఎఫ్ ఎల్. పర్టీలేజర్స్. జిల్లాకు చెందిన నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని ఆయన తెలిపారు. టెన్త్ క్లాస్ ఇంటర్మీడియట్ డిగ్రీ పూర్తి చేసిన వారు సర్టిఫికెట్. రుజుమ్ జిరాక్సతో నవంబర్ 13వ తారీఖున బుధవారం ఉదయం 9 గంటలకు పాలిటెక్నిక్ కళాశాలలో ఇంటర్వ్యూలకు హాజరుకావాలని ఆయన కోరారు. పూర్తి వివరాలకు ఈ నంబర్ 9182920381కు సంప్రదించలన్నారు.



# శ్రీ ఆంజనేయస్వామి వారి 2వ వార్షికోత్సవం

**రాయదుర్గం నవంబర్ 11 సూర్య న్యూస్** శ్రీ ఆంజనేయస్వామి వారి 2వ వార్షికోత్సవ ఈ వేడుకలు లో భక్తులు తరలిరావాలని ఆలయ కమిటీ వారు పేర్కొన్నారు. రాయదుర్గం మండలం 74 ఉడేగోళం గ్రామంలో ఆలయ కమిటీ వారు మాట్లాడుతూ 13వ తారీఖున బుధవారం ఆంజనేయ స్వామి జాతరకు భక్తులు తరలి రావాలి అని ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 7 గంటలకు గంగపూజ 8 ఎనిమిది గంటలకు స్వామివారికి అభిషేకం మరియు మహా మంగళహారతి 10 గంటలకు రథమునకు కళస మధ్యాహ్నం 12 గంటలకు యావన్మంది. భక్తుధాతలకు అన్నసంతర్పణము. 3 గంటలకు బలి అన్నము సమర్పించుట. సాయంత్రం 4 గంటలకు శ్రీ ఆంజనేయస్వామి రథోత్సవము. జరుగుతుందన్నారు. ఆలయ కమిటీ అధ్యక్షులు మరియు సభ్యులు, సర్పంచ్, ఉపాసర్పంచ్, యం.పి.టి.సి. సభ్యులు గ్రామ పంచాయితి 74 ఉడేగోళం పెద్దలు,ప్రజలు కోరారు.



# రాష్ట్ర బడ్జెట్ అభివృద్ధి సంక్షేమల వారధి

**విద్యా,వైద్యానికి పెద్దపీట ఎమ్మెల్యే సత్యానందరావు**

**ఆత్రేయపురం నవంబర్11 సూర్య న్యూస్:** అభివృద్ధి,సంక్షేమాలకు వారధిగా రాష్ట్ర బడ్జెట్ ఉందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. తెలుగుదేశం, జనసేన,కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మొదటి సారిగా బడ్జెట్ ను ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారథ్యంలో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు, అలాగే అభివృద్ధితో పాటు సంక్షేమాన్ని ప్రజలకు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. ఈ మేరకు ఈరోజు ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశ పెట్టిన బడ్జెట్ పూర్తిగా ప్రజల ఆమోదయోగ్యంగా ఉందని చెప్పారు. గత జగన్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో ముంచిందని,వైసీపీ ప్రభుత్వ చేతగాని పాలనలో రాష్ట్రాన్ని నాశనం చేశారన్నారు. గత ప్రభుత్వ వైఫల్యాలతో అస్తవ్యస్తమైన వ్యవస్థలను గాడిలో పెడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించే బాధ్యతా యుతంగా ప్రభుత్వం పని చేస్తుందని ఆయన పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం పేదల ప్రభుత్వం అని వారికోసం బడ్జెట్ లో విద్యా,వైద్యానికి పెద్దపీట వేశామని తెలిపారు. 2.94 లక్షల కోట్ రూపాయల బడ్జెట్ లో బీసీ లకు,ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేశారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల మీద దృష్టి సారించిన ప్రభుత్వం పంచాయితీ రాజ్ శాఖకు 16 వేల 739 కోట్ల రూపాయలు కేటాయించిందని అలాగే రోడ్ల అభివృద్ధికి 9554 కోట్ల రూపాయలు కేటాయించారని చెప్పారు. విద్యా వ్యవస్థలో నూతన మార్పులు తీసుకొచ్చే విధంగా విద్యార్థుల భవిష్యత్తు కోసం కృషి చేసిన కూటమి ప్రభుత్వం 30 వేల కోట్ల రూపాయలు కేటాయించిందన్నారు. మహిళా శిశు సంక్షేమం కోసం 4280 కోట్ల,ఎస్సీ ల సంక్షేమం కోసం 18497 కోట్ల రూపాయలు,ఎస్టీ అభివృద్ధి కోసం 7557 కోట్ల రూపాయలు,ఎస్టీ ల అభివృద్ధి కోసం 7557 కోట్ల రూపాయలు బడ్జెట్ లో కేటాయించినట్లు సత్యానందరావు వివరించారు.



## మహానంది కామేశ్వరి అమ్మవారికి

# బంగారు కాసుల హారం విరాళం





**మహానంది నవంబర్ 11సూర్యన్యూస్** మహానంది క్షేత్రంలో వెలసిన శ్రీ కామేశ్వరి దేవి అమ్మవారికి భక్తులు 17.5 గ్రాముల బంగారు కాసుల హారం భక్తితో విరాళంగా అందజే శారు. సోమవారంకర్నూలు జిల్లా పెద్దపాడు గ్రామ వాస్తవ్యులు చంద్రకళాధర్ రెడ్డి, వారి కుమారుడు లోకేష్ రెడ్డి,మాధవి దంపతులు ఒక లక్ష ,35 వేలు విలువైన బంగారు కాసుల హారం ఆలయ ఈవో ,నల్ల కాల్వ శ్రీనివాసరెడ్డి కి విరాళంగా అందజేశారు. దాతలను అభి నందించి, వేద పండితులు రవిశంకర్ శర్మ అవధా స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# టిడ్కో ఇల్లు కేంద్రంగా...

# ఇసుక అక్రమ రవాణా..!

**ఇసుక మాత్రమేనా ఇతర నిర్మాణ సామాగ్రి తరలిస్తున్నారా..?**

**వినతి పత్రాలుఇవ్వడానికి టిడ్కో పరిశీలన**

**కోసం అనుమతి ఇవ్వని సెక్యూరిటీ సిబ్బంది గేట్లు ఎందుకు తీసినట్లు..?**

**ఎన్టీఆర్ బ్యూరో నవంబర్ 11 సూర్య న్యూస్** జగ్గయ్యపేట టిడ్కో ఇల్లు కేంద్రంగా ఇసుక అక్రమ రవాణా జరుగుతుందని స్థానికుల ఫిర్యాదు మేరకు, రెవెన్యూ, మీడియా పోలీస్ సిబ్బంది పరిశీలన చేశారు. పగటిపూట ఇతర ప్రాంతాల నుంచి ఇసుకను టిడ్కొ ఇల్లు ఉన్న ప్రదేశానికి తరలించి రాత్రిపూట అక్రమంగా రవాణా చేస్తున్నారనేదిస్థానికుల ఫిర్యాదు. ఎవరైనా ప్రజా సంఘాల వాళ్ళు, పార్టీ ల నాయకులు టిడ్కో ఇల్ల పై వినతి పత్రాలు ఇవ్వడానికి, పరిశీలన చేయడానికి గేటు కూడా తీయని సెక్యూరిటీ సిబ్బంది రాత్రిపూట ఎవరో ఏవో మేడం చెప్పారని గేటు ఓపెన్ చేసి అక్రమ రవాణాకు ఎందుకు సహకరిస్తున్నారనేది స్థానికుల వాదన. ఇసుక మాత్రమేనా మౌలిక సదుపాయాల కోసం ప్రజల డబ్బుతో కొనుగోలు చేసిన ఇతర సామాగ్రి (కంకర, ఐరన్, సిమెంట్ ఇతర కేబుల్) కూడా రాత్రిపూట గుట్టు చప్పుడు కాకుండా తరలిస్తున్నారనేది స్థానికుల వాదన. ఏది ఏమైనా ఇంత జరుగుతున్నా నిర్మాణ సంస్థకు సంబంధించిన సెక్యూరిటీ సిబ్బంది ఏం చేస్తున్నారు అనేది, అనుమతి ఇచ్చిన ఏవో మేడం ఎవరు అనేద అక్రమంగా సామాగ్రి తోలుతున్న వ్యక్తి ఎవరు అనేది మున్సిపల్ అధికారులు వెల్లడిస్తారా లేదా అనేది లోగుట్టు పెరుమాళ్ళకు ఎరుక.

# నాణ్యమైన ఎరువులను, పురుగు మందులను మాత్రమే అమ్మాలి

**గుంతకల్లు నవంబర్ 11 సూర్య న్యూస్ :** ప్రభుత్వం నిర్దేశించిన ధరలకే ఫర్టిలైజర్ యజమానులు ఎరువులు, పురుగుమందులు మరియు విత్తనాలను రైతులకు అమ్మాలని, అధిక ధరలకు విక్రయాలు జరిపి రైతులను మోసగిస్తే కఠిన చర్యలు తప్పవని గుత్తి ఏడిఏ వెంకట రాముడు హెచ్చరించారు. మండలంలోని పలు ఎరువుల దుకాణాలను ఏడిఏ వెంకటరాముడు మరియు గుంతకల్లు మండల వ్యవసాయ అధికారిని కె.స్వాతి తనిఖీ చేశారు. ఇందులో భాగంగా కాశీ విశ్వేశ్వర ఫెర్టిలైజర్ షాప్ లో రికార్డ్ మెయింటైనెన్స్ సరిగా లేని కారణంగా 11,900/- రూ విలువ గల ఎరువును అమ్మకాలను నిలుపుదల చేశారు. ఫర్టిలైజర్ అమ్మకాలకు ఆన్లైన్ అమ్మకాలకు తేడా రాకుండా చూసుకోవాలని దుకాణ యజమానులను హెచ్చరించారు. ఇలాంటివి మళ్ళీ పునరావృతం అయితే యాజమానుల పై చట్ట రీత్య చర్యలు తీసుకుంటామన్నారు. అమ్మిన ప్రతి వస్తువుకు వినియోగదారుడికి కచ్చితంగా బిల్లులు ఇవ్వాలని,రైతులు కూడా కొనిన ప్రతి వస్తువుకు బిల్లు తీసుకోవాలని సూచించారు.






# రైతులకు పెట్టుబడి సహాయాన్ని తక్షణమే అందించాలి... ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం

**2018లో ప్రకటించిన ఇన్పుట్ సబ్సిడీను రైతుల ఖాతాలో జమ చేయాలి**

**డాక్టర్ స్వామినాథన్ కమిషన్ సిఫారసులు తక్షణమే అమలు చేయాలి..సూపర్ సిక్స్ పథకాలను తక్షణమే అమలు చేయాలి**

**తుగ్గలి నవంబర్ 11సూర్య న్యూస్ :** ఎన్నికల హామీలలో భాగంగా రైతుల సంక్షేమం కొరకు ప్రవేశపెట్టిన పెట్టుబడి సహాయం 20,000 రూపాయలను తక్షణమే రైతుల ఖాతాలో జమ చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకురాలు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సోమవారం రోజున మండల కేంద్రమైన తుగ్గలిలోని తహసిల్దార్ కార్యాలయం నందు స్పందన కార్యక్రమంలో తహసిల్దార్ రమాదేవి కు ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం నాయకులు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 2018లో ప్రకటించిన ఇన్పుట్ సబ్సిడీ నగదును తక్షణమే రైతుల ఖాతాలో జమ చేయాలని వారు తెలియజేశారు. అదేవిధంగా 2018లో అసంపూర్ణంగా మిగిలిపోయిన రైతు రుణమాఫీ బకాయిలను తక్షణమే చెల్లించాలి వారు తెలియజేశారు. అదేవిధంగా రైతులకు రెండు లక్షల



రూపాయల వరకు రుణమాఫీ చేయాలని వారు తెలియజేశారు. డాక్టర్ స్వామినాథన్ కమిషన్ సిఫారసులు తక్షణమే అమలు చేయాలని,అదేవిధంగా తుగ్గలి మండలంలో గల చెరువులను హంద్రీనీవా జలాలతో నింపాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికలలో ఇచ్చిన హామీల ప్రకారం కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను తక్షణమే రాష్ట్రంలో అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం తాలూకా అధ్యక్షులు ఉమాపతి, మండల అధ్యక్షుడు రామానాయుడు, తుగ్గలి కార్యదర్శి చదువుల కాశీనాథ్, మండల కోశాధికారి మాబు పీరా, నాగరాజు,లాలన్న,రంగన్న తదితర నాయకులు పాల్గొన్నారు.

### రైతులకు రూ 20 వేల పెట్టుబడి సహాయం

# తక్షణమే అమలు చేయాలి

:-సిపిఐ రైతు సంఘం డిమాండ్

**చిలమత్తూరు నవంబర్11సూర్య న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పిలుపుమేరకు మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం లో సోమవారం సిపిఐ నాయకులు రైతు



సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గోవిందరెడ్డి, మండల నాయకుడు లక్ష్మీనారాయణ తదితరులు రైతులకు రూ 20 వేలు పెట్టుబడి సాయం తక్షణమే అమలు చేయాలని డిప్యూటీ తహసిల్దార్ జగన్నాథ్ కు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం ప్రతి రైతుకు 20వేల రూపాయల పెట్టుబడి సాయం అందివ్వాలని ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి, వరుస కరువులు అతివృష్టి ఒకవైపు అనావృష్టి ఒకవైపు వేధిస్తూ రైతులను అతలాకుతలం చేస్తూ వారు వ్యవసాయం వైపు చూడాలంటే భయపడే పరిస్థితులు నెలకొన్నాయి, మండల వ్యాప్తంగా దాదాపు 18 సంవత్సరాల నుండి ఇప్పటివరకు వేరుశనగ పంట , ఇతర మిశ్రమ పంటలు ఒక జూదంలా మారినాయే తప్ప రైతుకు చేతి కందిన పాపాన పోలేదు, రైతులకు మాత్రం లాభసాటిలేదు క్షేత్రస్థాయిలో ప్రజలు జీవనం కొనసాగాలంటే ప్రభుత్వం వెంటనే చొరవి చూపి రైతుకు ఖచ్చితమైన గిట్టుబాటు ధర, ఇన్పుట్ సబ్సిడీ రుణమాఫీ రైతుకు సబ్సిడీతో ఎరువులు ,విత్తనాలు పంపిణీ చేయాల్సిన అవసరం ఉందని, రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు, విషయం పై సంబంధిత అధికారులు స్పందించి న్యాయం చేయాల్సిన అవసరం ఉందనిఈ సందర్భంగా తెలిపారు, ఈ కార్యక్రమంలో ఆదినారాయణ రెడ్డి, నాగ రెడ్డి, ఆవులు రెడ్డి, సుధాకర్ రెడ్డి, వెంకటేశప్ప, గంగాధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### మాచాపురం పంచాయతీ కార్యదర్శిపై

# చర్యలు తీసుకోవాలి : సర్పంచ్

స్వంత తీర్మానాలు వ్రాసుకుంటూ అవినీతి

**నందవరం నవంబర్ 11 సూర్య న్యూస్** నందవరం మండలం మాచాపురం గ్రామంలో విధులు నిర్వర్తిస్తున్న పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని, మాచాపురం గ్రామ



సర్పంచ్ కిష్టప్ప అన్నారు. సోమవారం నందవరం లో స్థానిక మండలపరిషత్ కార్యలయం నందుపంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో పుల్లయ్య కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కిష్టప్ప మాట్లాడుతూ. పంచాయతీ అంటే సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులతో పాటు పంచాయతీ కార్యదర్శి ప్రభుత్వం తరపున ప్రధాన పరిపాలనా ఉద్యోగిగా ఉంటారు. పరిపాలనాపరమైన నిర్ణయాలను తీసుకునే అధికారం సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులది కాగా, ఆ నిర్ణయాలను అమలు చేసే బాధ్యత మాత్రం కార్యదర్శిది. కాని మాచాపురం గ్రామ కార్యదర్శి పెద్దిరెడ్డి మాత్రం సర్పంచ్ కు తెలియకుండా గ్రామంలో ఎక్కడపడితే అక్కడ పైప్ లైన్ పనులు చేపడుతూ స్వతంత్ర తీర్మానాలు వ్రాసుకుంటూ, అవినీతికి పాల్పడుతున్నాడని ఆరోపించారు. తీర్మానాలు లేకుండా పనులు ఎలా నిర్వహిస్తారని పంచాయితి కార్యదర్శి ని ప్రశ్నిస్తే మీరు చేసిన పనులకు తీర్మానాలు ఇవ్వను అని బెదిరిస్తున్నాడన్నారనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కోటేశ్వర రావు , మోహన్, ఎజికెల్, బసన్న, భీమన్న, తదితరులు పాల్గొన్నారు.

### ఎస్ పి వి ఎం డిగ్రీ కళాశాలలో ఘనంగా

# జాతీయ విద్యా దినోత్సవం

**గోరంట్ల నవంబర్ 11 సూర్య న్యూస్** పట్టణలో గల శ్రీ కృష్ణదేవరాయ జూనియర్ కళాశాల మరియు ఎస్ పి వి ఎం డిగ్రీ కళాశాలలో కళాశాల ప్రిన్సిపాళ్ళు భక్తవత్సలం



మరియు విజయలక్ష్మి అధ్యక్షతన ఎన్ ఎస్ ఎస్ పి ఓ లు ఆజాద్, రఘు నాథరెడ్డి మరియూ బాల మోహన్ గార్ల పర్యవేక్షణలో కళాశాలలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకొని "జాతీయ విధ్యా దినోత్సవం ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వక్తలు ప్రసంగిస్తూ ఆజాద్ గొప్ప విద్యా వేత్త మరియు సాహితీవేత్త గాంధీజీ గారి నేతృత్వంలో స్వతంత్రోద్యమంలో పాల్గొన్న స్వాతంత్ర సమర యోధుడు. భారతదేశానికి స్వతంత్ర్యం వచ్చిన తరువాత భారత ప్రభుత్వం లో మొట్టమొదటి విద్యా శాఖమాత్యులుగా నియమింపబడి విద్యావిధానంలో అనేక సంస్కరణలను తీసుకొచ్చిన గొప్ప మహనీయుడు మరియు భారతరత్న పురస్కారం అందుకొన్న గొప్ప వ్యక్తిగా వెలుగొందాడు. ఉర్దూ, బెంగాలీ, ఇంగ్లీషు, హిందీ, పారసి, అరబ్బీ బాషలలో మంచి పాండిత్యాన్ని సంపాదించిన విద్యావేత్త ఆజాద్. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు జునైడ్, నౌరీన్, శాంతి, శ్వేత, ధనమ్మ మరియు విద్యార్థిని విద్యార్థులు, ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# ఆలయాల్లో మార్మోగిన శివనామస్మరణ

ర్యాలీ క్షేత్రానికి బారులు తీరిన భక్తులు

**ఆత్రేయపురం నవంబర్11 సూర్య న్యూస్:** పవిత్ర కార్తీక మాసం రెండవ సోమవారం మండలంలో గల శైవక్షేత్రాలు ఎక్కడ చూసినా శివనామస్మరణతో మార్మోగాయి.





తెల్లవారు జామున నుంచే పెద్ద ఎత్తున భక్తులు కాలువల్లో పుణ్య స్నానాలు ఆచరించారు. సమీపంలో గల శైవ క్షేత్రాలకు వెళ్లి స్వామి వారిని దర్శించు కొని ప్రత్యేక పూజలు నిర్వహించు కున్నారు. ముఖ్యంగా ప్రసిద్ధిగాంచిన స్వయంభూ క్షేత్రమైన ఆత్రేయపురం మండల పరిధిలోని ర్యాలీ ఉమా కమండలేశ్వర స్వామి దేవాలయం నందు తెల్లవారుజామునుండే విశేష సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలి వచ్చి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు.స్వామి వారికి అర్చకులు ప్రత్యేక అభిషేకాలు చేశారు. తెల్లవారు జామున నుండే స్వామి వారి దర్శనం కోసం శివాలయం నందు బారులు తీరారు. అత్యధిక సంఖ్యలో భక్తులు తరలిరావడంతో ఆలయం భక్తులతో కిక్కిరిసిపోయింది. మరో ప్రక్క ఓం కార నాదంతో శివాలయాలు ఎక్కడికక్కడ మార్మోగాయి. భక్తులు ప్రదక్షిణలు చేస్తూ హర హర మహా దేవ శంభో శంకర అంటూ శివనామ స్మరణతో మర్మోగించారు.స్వామి వారికి పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. ఎక్కువ సంఖ్యలో భక్తులు తరలిరావడంతో దేవస్థానం కార్య నిర్వహణ అధికారి భాగవతుల వెంకటరమణమూర్తి, భక్తులకు ప్రత్యేక ఏర్పాటు చేసి ప్రత్యేక క్యూలైన్లు ద్వారా స్వామి వారి దర్శనం కల్పించారు.

# లక్ష సభ్యత్వాలే లక్ష్యంగా పనిచేయాలి

### టిడిపి నాయకులుబెజవాడ వంశీకృష్ణారెడ్డి

**నెల్లూరు/ కోవూరు నవంబర్ 11 సూర్య న్యూస్** కోవూరు నియోజకవర్గంలో లక్ష్య సభ్యత్వాలను నమోదు చేసే దిశగా నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సహాయ సహకారంతో పనిచేస్తున్నామని విడవలూరు టిడిపి నాయకులు బెజవాడ వంశీకృష్ణారెడ్డి తెలిపారు. నెల్లూరులోని వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి నివాసంలో ఆదివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా గత నెల 26 వ తేదీ నుంచి సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. కోవూరు నియోజకవర్గంలో ఒకటవ తేదీన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. గడిచిన 10 రోజుల్లో నియోజకవర్గంలో 15 వేల సభ్యత్వాలు నమోదు చేశామన్నారు. టిడిపి సభ్యత్వాన్ని తీసుకునేందుకు యువతీ యువకులు, మహిళలు ఎంతగానో ఆసక్తిని



చూపడం చంద్రబాబు నాయుడు పట్ల వారికి ఉన్న అభిమానానికి అద్దం పడుతుందన్నారు. రానున్న రోజుల్లో లక్షల సభ్యత్వాలను నమోదు చేసే దిశగా ప్రతి నాయకుడు కార్యకర్త పనిచేయాలన్నారు. సభ్యత్వ నమోదులో కోవూరు నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలపాలని ఆయన కోరారు సభ్యత్వ నమోదులో ఎంత ఉత్సాహంగా పాల్గొంటున్న ప్రతి నాయకుడికి కార్యకర్తకి ఆయన ధన్యవాదాలు తెలిపారు. విడవలూరు పార్టీ ఇంచార్జ్ అడపాల శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి గ్రామ నాయకులకు కార్యకర్తలు ఎంతగానో పాటుపడుతున్నారాని ఆయన తెలిపారు. విడవలూరు మండలంలో 15 వేల సభ్యత్వాలు నమోదు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ఇప్పటివరకు 5000 సభ్యత్వాలు నమోదు చేయడం జరిగిందన్నారు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి నాయకత్వంలో సభ్యత్వాల నమోదుని విజయవంతంగా ముగిస్తామని అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోవూరు టిడిపి నాయకులు గోపిరెడ్డి పాల్గొన్నారు.

### ఏపీ స్టేట్ ఆర్గానిక్ ప్రొడక్ట్స్ సర్టిఫికేషన్

# అథారిటీ చైర్మన్‌గా శావల దేవదత్

**ఎన్టీఆర్ బ్యూరో నవంబర్ 11 సూర్య న్యూస్** ఏపీ స్టేట్ ఆర్గానిక్ ప్రొడక్ట్స్ సర్టిఫికేషన్ అథారిటీ చైర్మన్ గా శ్రావల దేవ దత్తు నీ తిరువూరు వారి కార్యాలయంలో




మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తిరువూరు మాజీ ఏఎంసీ మాజీ చైర్మన్ సీనియర్ న్యాయవాది తాళ్లూరి రామారావు ఈ సందర్భంగా తాళ్లూరి మాట్లాడుతూ టిక్కెట్ దక్కపోయినా పార్టీ గెలుపు కోసం కృషి చేసిన క్రమశిక్షణ గల నాయకుడు శావల దేవదత్ అని ప్రజలకి మరింత సేవ చేసి మరెన్నో ఉన్నత పదవులు అందుకోవాలని ఆకాంక్షిస్తున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో తిరువూరు బార్ అసోసియేషన్ చేసిన మాజీ అధ్యక్షులు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సంకురాత్రి జనార్దన్ రావు,న్యాయవాది ఇనుగంటి మురహరి రావు(107 బూతు కన్వీనర్) తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సీనియర్ న్యాయవాది మర్సకట్ల కుమార్, తదితరులు పాల్గొన్నారు.

### మహానందీశ్వర స్వామి నిత్యాన్నదానానికి

# విరివిగా విరాళం

**మహానంది నవంబర్ 11 సూర్య న్యూస్** మహానంది పుణ్యక్షేత్రంలో నిత్యం భక్తుల కోసం అమలవుతున్న నిత్యాన్నదాన పథకానికి భక్తులు విరాళాలు అందజేశారు. సోమవారం



మహానంది మండలం మసీదుపురం గ్రామానికి చెందిన శ్రీ వెంకటేశ్వర పాలిమర్స్ వ్యాపార సంస్థ శ్రీనివాస రెడ్డి నిత్య అన్నదానానికి ఒక లక్ష వెయ్యినూట పదహార్లు 1,01,116 రూపాయల చెక్కును విరాళంగా ఆలయ ఈవో నల్ల కాల్వ శ్రీనివాసరెడ్డి కి అందజేశారు. విరాళంగా అందజేసిన దాతను అభినందించి, శేషవస్త్రంతో సత్కరించి, బాండు, స్వామివారి ప్రసాదాలు అందజేశారు. అలాగే నంద్యాల బాలాజీ కాంప్లెక్స్ చెందిన కృష్ణమూర్తి జ్యోతి దంపతులు అన్నదాన పథకానికి రూ.34 వేలు విరాళంగా అందజేశారు. వీరిని స్వామి వారి శేష వస్త్రంతో సత్కరించి, బాండును ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ వై,మధు, ఆలయ పర్యవేక్షకులు శశిధర్ రెడ్డి, వేద పండితులు రవిశంకర శర్మ అవధాని పాల్గొన్నారు.

# బల్లిపాడులో పి.ఎల్.ఏ 1100 పంట కోత ప్రయోగం

**తాళ్ళపూడి నవంబర్ 11 సూర్య న్యూస్ :** మండల పరిధిలోని బాల్లిపాడు గ్రామం లో ఇందుగుమెల్లి పండు వ్యవసాయ పొలం సర్వే నెం 32/1బి6 లో పి. ఎల్ .ఏ 1100 పంట కోత ప్రయోగం జరిగినది కొవ్వూరు ఆర్. డి. ఓ కార్యాలయం నుండి ఉపగణాంక అధికారి పి.సోమరాజు తనిఖీ నిమిత్తం వచ్చి దిగుబడి ని పరిశీలించి ఎకరాకు 27 బస్తాల దిగుబడి వస్తుందని అంచనా వేశారు ఏ.యస్. ఓ జోడాల వేంకటేశ్వర రావు మాట్లాడుతూ తాళ్లపూడి లో మొత్తం 60 వరి పంటకోత ప్రయోగాలు , 6 మినుము పంట కోత ప్రయోగాలు తాళ్ల పూడి మండలం లో చేస్తాం అని ప్రతీ రైతు దిగుబడి అంచనా తెలుసుకోవాలి అని పంట ఇన్స్యూరెన్స్ చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమం లో వ్యవసాయ సహాయకురాలు ఆసిఫ, రైతు ప్రవీణ్, చిన్నా తదితరులు పాల్గొన్నారు .





# మహాత్మా గాంధీ కాలేజీలో మహిళ సంరక్షణ కార్యక్రమం

### మహిళలు ధైర్యంగా సమస్యను ఎదుర్కోవాలి సిఐ విద్యాసాగర్, ఎస్ఐ రాము

**ఆత్రేయపురం నవంబర్11 సూర్య న్యూస్:** విద్యార్థి మహిళలు ఏ సమస్య వచ్చిన ఎదుర్కొనే విధంగా అవగాహనతో మెలగాలని రావులపాలెం రూరల్ సీఐ విద్యాసాగర్ అన్నారు.




మహాత్మా గాంధీ కాలేజీ నందు విద్యార్థులకు మహిళా సంరక్షణ అనే కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ, కొత్తపేట డిఎస్పి సూచనల మేరకు సోమవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రావులపాలెం రూరల్ సీఐ సిహెచ్ విద్యాసాగర్, ఆత్రేయపురం ఎస్ఐ రాము పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా ఆడవారు పిల్లలు ఏ విధంగా ఉండాలో ఎటువంటి పరిస్థితులైన అధిగమించి అప్రమత్తులతో ధైర్యంగా ఉండాలని సీఐ అన్నారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు ఎదురైన తల్లిదండ్రులకు లేదా ఉపాధ్యాయులకు లేదా పోలీసు వారికి తెలిపాలని సూచించారు. ఎవరైనా అల్లరి ముఖాలు మానవ మృగాలు అల్లరి పెట్టిన మీపై ఎటువంటి అసభ్యకరమైన మాటలు మాట్లాడిన అటువంటి వారిపై మీరు ఇచ్చే ఫిర్యాదు పై పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల, ఉపాధ్యాయులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

### సాగుసాయము అన్నధాత సుఖీభవ క్రింద తక్షణమే

# రైతులకు రూ.20,000 అందించాలి

**గుంతకల్లు నవంబర్ 11 సూర్య న్యూస్ :** ఏపి రైతుసంఘము రాష్టసమితి పిలుపుమేరకు గుంతకల్లు ఆర్డిఓ కార్యాలయం దగ్గర జరిగిన ధర్నా కార్యక్రమానికి సిపిఐ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి ఎం వీరభద్ర స్వామి, రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి రామాంజనేయులు యాదవ్ మరియు సిపిఐ పార్టీ మండల కార్యదర్శి పి రాము రాయల్ మాట్లాడుతూ 2024 ఎన్నికల సందర్భంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రతి రైతుకు 20,000/- రూ పెట్టుబడిసాయం అందిస్తామని ప్రకటించారు. గత ప్రభుత్వ విధానాలవల్ల మన రాష్ట్రంలో ప్రతి రైతుకుటుంబంపై సుమారు 2 లక్షల 45 వేల రూ రుణం ఉన్నది. ప్రస్తుత ఖరీఫ్ సీజన్ లో రాయలసీమ జిల్లాల్లో కరువు పరిస్థితి మరో ప్రక్క కోస్తా తీర ప్రాంత జిల్లాల్లో భారీ వర్షాలు, వరదలు ముంచెత్తాయి. రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఖరీఫ్ సీజన్లో సుమారు 12 లక్షల ఎకరాల్లో రైతాంగం పంటలు వేయలేకపోయారు. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ ముగిసింది. రబీ సీజన్ ప్రారంభమై రైతులు పెట్టుబడికోసం ఎదురుచూస్తున్న దశలో మీరు ప్రకటించిన రైతుకు 20,000/- రూ పెట్టుబడిసాయం ఇచ్చి ఆదుకోగలరు.రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం గత 5 సంవత్సరాలుగా అటకెక్కింది. ఈ దశలో పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి నిధులు మంజూరుకు మీరు చేస్తున్న కృషి అభినందనీయం. అలాగే వెనకబడిన ప్రాంతాలైన ఉత్తరాంధ్ర, రాయలసీమ జిల్లాలతోపాటు రాష్ట్రంలోని పెండింగ్ ప్రాజెక్టుల పూర్తికి అవసరమైన నిధులు రాబోయే బడ్జెట్లో కేటాయించి సాగునీటిరంగ అభివృద్ధికి తోడ్పడగలరని,రాష్ట్రంలో సుమారు 40వేలకు పైగా ఉన్న చెరువుల్లో ఉత్తరాంధ్ర జిల్లాల్లో అత్యధికంగా 21 వేలకు పైగా ఉన్నాయి. గత అనేక సంవత్సరాలుగా చెరువులు అక్రమణలకు గురై కనీస మరమ్మత్తులకు నోచుకోలేదు. చెరవుల పునరుజ్జీవనానికి తమరు దృష్టిసారించగలరు.32 మంది విద్యార్థుల ప్రాణ త్యాగాలు, ప్రజాప్రతినిధుల రాజీనామాలతో సాధించుకున్న విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటుపరం కాకుండా నిలువరింప చేసేందుకు కేంద్రంపై ఒత్తిడి తీసుకురాగలరు. ఉక్కుతోపాటు రైతులకు అవసరమైన పుష్కర యూరియా (అమ్మోనియంసల్ఫేట్) క్రూడ్ అయిల్, కోలార్వాష్



అయిల్,గ్యాస్, ఆంధ్రాసిన్ అయిల్, హేవీ క్రూడ్ బెంజాల్ తదితర 20 ఉత్పత్తులను ఉక్కు ఫ్యాక్టరీ అందిస్తూ దేశ ప్రయోజనాలకు ఉపయోగపడుతున్నది. ఇటువంటి ప్రయేజనకర ఉక్కు ఫ్యాక్టరీ అమ్మకాన్ని వ్యతిరేకించాలి.ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా వై.యస్. రాజశేఖర్రెడ్డి ఉన్న సమయంలో పలు జిల్లాల్లో సెజ్ లపేరుతో పరిశ్రమలు, ప్రాజెక్టులకోసం రైతుల నుండి సేకరించిన భూములు వినియోగించనందున ఆ భూములను తిరిగి రైతాంగానికి అప్పగించాలి. ప్రస్తుత రబీ సీజన్లో రైతాంగం సాగు చేస్తున్న పంటలన్నింటికి రాష్ట్ర ప్రభుత్వం పంటల భీమా సొమ్ము ప్రభుత్వమేభరించి రైతాంగాన్ని ఆదుకోవాలి. ఈనెల 11వ తేది నుండి ప్రారంభమై అసెంబ్లీ సమావేశాలలో అనంతపురము వెనుకబడిన జిల్లా అయినందున జిల్లాకు ప్రత్యేక ప్యాకేజీలోభాగంగా 10వేలకోట్లు నిధులు కేటాయించాలి, టైట్లింగ్ యాక్ట్ ను పూర్తిగా రద్దుచేయాలి 2020 అడంగల్ ప్రకారము భూములు అన్ లైన్ లో నమోదుచేయాలి, హార్టికల్చరల్ హబ్ నుఏర్పాటుచేయాలి, బిందూ,తుంపెర సేద్యపరికరములు 90 శాతము సబ్సీడీతో రైతులకు అందించాలి,జీఎస్టీ మొత్తాన్ని ప్రభుత్వమేభరించాలి. చెరువులు, కుంటలు వాగులు,వంకలు,చెక్ డ్యామ్ లుమరమ్మత్తులుచేసి పూడీకలు తీయాలి.ప్రాజెక్టులకు నిధులుకేటాయించి కాలువల అధునీకరణ చేపట్టాలని, పంటలభీమా మొత్తాన్ని ప్రభుత్వమే భరించాలి. ఎయేటికి, యేడుపెట్టుబడి, దిగుబడిత అధారంగా పంటల భీమాను రైతులకు అందించాలి. చెరువులను, ప్రాజెక్టులను పర్యాటకంగా అభివృద్ధి చేయాలి. ప్రతి మండల కేంద్రములో పండ్లు, కాయగూరలు, పూలు అమ్ముకోవడానికి, మార్కెట్ సౌకర్యము కల్పించాలి. నిల్వఉంచడానికి కోల్డ్ స్టోరేజీలు ఏర్పాటు చేయాలి. ప్రతినీయోజవర్గ కేంద్రానికి టమోట, చీనీ, జామ, పండ్లజ్యూస్ ప్యాక్టరీలను ఎర్పాటు చేయాలి, గుత్తి, అనంతపురము కేంద్రాలలో పత్తి కోనుగోలు కేంద్రాలు గిట్టుబాటుధరతో ఎర్పాటుచేయాలి.బోరుబావులకు మీటర్లు బిగించే ప్రక్రియ రద్దుచేయాలి, రైతు కుటుంబాలు తీసుకున్న పంటఋణాలు, పాడిపశువులు, గోర్రెలు, మేకలఋణాలు, మహిళాఋణాలు, విద్యార్థి ఋణాలు మాఫీ చేయాలి, రైతు ఆత్మహత్య కుటుంబాలకు 15 లక్షల ఎక్స్ గ్రేషియామొత్తాన్ని అందించాలి. పంటసాగు చేసి నష్టపోయిన రైతులకు నష్టపోయిన 15 రోజులకే పరిహరము రైతులఖాతాలో జమఅయ్యే విధంగా చట్టముచేయాలి. ఉపాధీ హమీ పథకమును వ్యవసాయానికీ అనుసంధానము చేయాలి. జిల్లాలో 7మండలాలతో పాటు మిగతా 24మండలాలను కరవు మండలాలు ప్రకటించాలి. తక్షణమే కరువు సహాయకచర్యలు చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ రైతుసంఘముద్వారా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ టి యు సి మండల కార్యదర్శి ఈశ్వరయ్య, ఏఐవైఎఫ్ నంద కిషోర్ ఎన్ కొట్టాల సయ్యద్ భాష రాముడు శ్యాంసుందర్, శంకరప్ప తదితరులు పాల్గొన్నారు.

సూర్య
మంగళవారం 12 నవంబర్, 2024

## అంధురాలకు మానవత సేవా సంస్థ ద్వారా

# ఆర్థిక సహాయం

**తాళ్ళపూడి నవంబర్ 11 సూర్య న్యూస్ :** అంధురాలు, ఒంటరి మహిళ, వృద్ధురాలు అయిన తాళ్లపూడి వాసి ఆరాధ్యుల సూర్యభాస్కరలక్ష్మికు (వయస్సు 55) మెడిసిన్



ఖర్చులకు, కుటుంబ పోషణకు మానవత సేవా సంస్థ తరపున 6 వేల రూపాయల ఆర్థికసాయం అందజేయడమైనదని సంస్థ అధ్యక్షుడు అంకెం సురేష్ కుమార్ తెలిపార ఈమెకు భర్త లేరని, ఒంటరిగా ఉంటున్నారని అన్నారు కష్టాలు, బాధల్లో ఉన్నవారికి సాయం అందించడమే మానవత ధ్యేయమని, విద్య, వైద్య ఖర్చులకు సంస్థ అధిక మొత్తంలో ఖర్చు చేస్తుందని తెలిపారు మానవతావాదులు మరింతమంది ముందుకు వచ్చి ఈ వ్యక్తికి సహాయం చేయుటకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు సంస్థ తరపున ఉచితంగా అందించే ఫ్రీజర్ బాక్సులు, శాంతి రథాలను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు సంస్థ పూర్వ అధ్యక్షుడు తుంపూడి నాగభూషణగుప్తా మాట్లాడుతూ కష్టాల్లో ఉన్నవారి ఒక్క కన్నీటి బొట్టునైనా తుడవడమే మానవత ధ్యేయమని, 600 ఇచ్చి సేవా కార్యక్రమాలలో భాగస్వామ్యం అవుతున్న ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో అంకెం సురేష్, సనపల రాజశేఖర్, అప్పన వీరహనుమంతరావు, వాసిబోయిన చంద్రయ్య, సాయన సుబ్బారావు, పెమ్మాడి దుర్గాప్రసాద్, కొప్పాక వెంకటేశ్వరరావు, తుంపూడి నాగభూషణగుప్తా, చెరుకు ఆంజనేయులు, తలారి రామమోహనరావు, అడదాడి వెంకటేశ్, గోళ్ల, అనిల్, మేడూరి శాస్త్రి, కల్లూరి రాఘవశర్మ, జి.రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## చిలమత్తూరులోని అంబేత్కర్ నగర్ నందు

# టిడిపి సభ్యత్వ నమోదు

**చిలమత్తూరు నవంబర్ 11సూర్య న్యూస్** టిడిపి అధిష్టానం పిలుపుమేరకు ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదును



చేపట్టారు.ఈ సందర్భంగా టిడిపి నేతలు మాట్లాడుతూ పార్టీ చేపట్టిన సభ్యత్వ నమోదులో సభ్యునిగా చేరితే భవిష్యత్తుకు భరోసా దక్కుతుందన్నారు. సభ్యత్వ నమోదులో ఐదు లక్ష రూపాయలు ప్రమాద బీమా పాలసీ ఉందన్నారు రూ. 100 రూపాయలు కట్టిన చెల్లించి సభ్యత్వం తీసుకున్న వారికి గతంలో రూ రెండులక్షలు ఉన్న ప్రమాద బీమాను రూ 5 లక్షలకు పెంచినట్లు తెలిపారు. సభ్యత్వం ఉన్న వ్యక్తి చనిపోయిన రోజు అంత్య క్రియకుల కోసం రూ.పదివేల రూపాయలు అందించనున్నట్లు పేర్కొన్నారు. కార్యకర్తల కుటుంబాలకు విద్యా, వైద్యం,ఉపాధి కోసం పార్టీ సాయం అందించినట్లు వివరించారు. నియోజక వర్గం లో ప్రజల సంక్షేమం పై ప్రత్యేక దృష్టి సాధిస్తామని నందమూరి బాలకృష్ణ హామీ ఇచ్చారని వారు తెలిపారు ఈ కార్యక్రమములో మండల టీడీపీ నాయకులు పార్లమెంట్ కార్యదర్శి నాగేంద్ర, నందీశప్ప,నరేంద్ర, అంజి,కదిరప్ప,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భూమిని కబ్జా చేసి ఆన్లైన్ చేసుకున్న వారిపై

# చర్యలు తీసుకోవాలి

**గోపాలపురం నవంబర్ 11 సూర్య న్యూస్ :** మండలంలోని కరి చర్ల గూడెం గ్రామసర్పంచ్ పటాన్ అన్సర్ భాషా 52 సెంట్లు భూమిని కబ్జా చేసి ఆన్లైన్ చేసుకున్న




వానిపై చర్యలు తీసుకోవాలని, వేముల నాగరాజు, పటాన్ మక్బుల్ భాషా, మండల తాసిల్దార్ సిహెచ్. విద్యా పతికి వినతి పత్రం అందించారు. సోమవారం మండల తాసిల్దార్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందజేశారు. వివరాల్లోకి వెళితే కరిచర్ల గ్రామపంచాయతీ సర్వే నెంబరు166, లో 52 సెంట్లు భూమిని ఆక్రమించుకుని ఆన్లైన్ చేసినట్లు తెలిపారు. వైకాపా నాయకుడై, సర్పంచ్ గా అధికారులను, మభ్యపెట్టి ఆన్లైన్ చేయించుకున్నారని ఆరోపించారు. అధికారులు వెంటనే స్పందించి న్యాయం చేయాలని కోరారు. అదేవిధంగా ఎంపీడీవో కార్యాలయంలో, ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా భీమోలు గ్రామ శివారు తొక్కిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన సుమారు 20 కుటుంబాల వారు ఒకే ఇంట్లో రెండు మూడు కుటుంబాలు ఉన్నాయని, ఇళ్ల స్థలాలు కేటాయించాలని, ఎంపీడీవో శ్రీనివాసరావుకు వినతి పత్రం అందజేశారు.

## ఘనంగా ప్రారంభమైన కార్తిక మాస

# ధార్మిక సప్తాహ వేడుకలు

**ఓర్వకల్లు నవంబర్ 11సూర్య న్యూస్** భక్తి భావనకు కార్తిక మాసానికి మించిన మాసంలేదని, హరిహరులకు భేదం లేదని నిరూపించేది కార్తిక మాసమని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ



కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో కార్తిక మాస విశిష్టతపై మండల కేంద్రమైన ఓర్వకల్లు లోని శ్రీ జీవేశ్వర స్వామి దేవస్థానం నందు ఏర్పాటు చేసిన ధార్మిక ప్రవచన కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. తదనంతరం కార్తిక సోమవార విశిష్టతపై తెలుగు పండితులు గరుడాద్రి వనజ కుమారి చేసిన ప్రవచనం భక్తులను తన్మయులను చేసింది. దేహశుద్ధితో పాటు ఆత్మ శుద్ధిని కలిగిఉండా లని పిలుపునిచ్చారు. తదనంతరం శివనామ భజనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఓర్వకల్లు మండల ప్రముఖులు యం. రాంభూపాల్ రెడ్డి, లింగం వెంకట కృష్ణయ్య, ప్రముఖ వ్యాపారవేత్త పచ్చ సాయి వరప్రసాద్, యం.గోవిందరెడ్డి, తోట కాంతారెడ్డి, వై.వి.సుబ్బారెడ్డి, కొవ్వూరు వెంకటేశ్వర్లు, సి.భాస్కర్ రెడ్డి, టి.శ్రీరామి రెడ్డి , సి.వి.రమణా రెడ్డి, పి.మాధవరెడ్డి, పార్థసారథి రెడ్డి, బి. ఎన్. కాంతయ్య, కె.వెంకట రామిరెడ్డి, కె.చిన్నయ్య, కురువ అల్లాస్వామి, చలపతి రెడ్డి, చిన్న నాగేశ్, దామోదర్, డీలర్ రామిరెడ్డి, అయ్యప్ప మరియు శివ దీక్షా స్వాములు తోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమం మేళవింపుకు ప్రతిబింబం రాష్ట్ర బడ్జెట్

### సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణరావు

**విజయవాడ నవంబర్ 11 సూర్య న్యూస్** 2024 - 25 రెవెన్యూ వ్యయం 2.34 లక్షల కోట్ల అంచనాతో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఏ.పి వార్షిక బడ్జెట్



అభివృద్ధి సంక్షేమం మేళవింపునకు ప్రతిభింభంతో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనల మేరకు ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ అద్భుతమైన బడ్జెట్ ప్రవేశపెట్టారని రాష్ట్ర జలవనరుల శాఖ ఎపెక్స్ కమిటీ మాజీ సభ్యులు, జలవనరులరంగ నిపుణులు, సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్ పై స్పందిస్తూ ఈరోజు సాయంత్రం విజయవాడలోని రాష్ట్ర సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య కార్యాలయం నుండి పూర్తి వివరాలుతో ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ రాష్ట్ర బడ్జెట్లో జలవనరుల రంగానికి రూ.16,705 కోట్లు, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధికి 16,739 కోట్లు, వ్యవసాయ రంగానికి మొత్తం 43,422 కోట్లు కేటాయించటం అభివృద్ధికి పెద్దపీట వేసినట్లు అయ్యిందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ జీవనాడి పోలవరం ప్రాజెక్టుకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ ఈ ప్రాజెక్టును ఎన్డీఏ కేంద్ర ప్రభుత్వం జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించడమే కాకుండా ప్రాజెక్ట్ కోసం 55,548 కోట్ల నిధులను సాంకేతిక కమిటీ ఆమోదించిందని, పోలవరం ప్రాజెక్టులో గత వైసిపీ ప్రభుత్వంలో విధ్వంసానికి గురైన డయాఫ్రం వాల్ స్థానంలో 1,396 మీటర్ల పొడవుతో కొత్త డయాఫ్రం వాల్ నిర్మించాలని ప్రతిపాదించి దీని నిర్మాణానికి సన్నాహక పనులు చురుగ్గా సాగుతున్నాయని, నాగార్జునసాగర్ ఎడమ కాలువ మూడో జోన్ లోని 2.10 లక్షల ఎకరాలకు గోదావరి జలాలను తీసుకునివచ్చే చింతలపూడి ఎత్తిపోతల పథకం యొక్క బ్యాలెన్స్ పనులను ఈ బడ్జెట్ లో ప్రతిపాదించడం జరిగిందని అన్నారు. ఈ బడ్జెట్ లో వ్యవసాయ ఉచిత విద్యుత్ కు 7,241 కోట్లు, ఉపాధి హామీ అనుసంధానానికి 5,150 కోట్లు, ఎన్టీఆర్ జలసిరికి 50 కోట్లు కేటాయించడం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘానికి ఎంతో ఉపయోగకరమన్నారు. గత వైసీపీ ప్రభుత్వం 2019-2024 లో రాష్ట్ర ఆర్థిక వ్యవహారాల దుర్వినియోగం, రాష్ట్రవనరుల మళ్ళింపు, లోపభూఇష్టమైన ఎక్సైజ్ మరియు ఇసుక విధానాల వలన, సహజ వనరులు దోపిడీ వలన రాష్ట్ర ఆదాయానికి గండి పడిందని మన రాష్ట్ర ప్రస్తుత ఆర్థిక వ్యవస్థను పునర్నిర్మించటం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దశదిశ నిర్దేశంతో ఈ సవాళ్ళను అధిగమించి, పేదరికం లేని సమాజం కోసం రాబోయే ఐదు సంవత్సరాల్లో ప్రతి ఒక్కరికి ఆరోగ్యం, విద్య, జ్ఞానం, అభివృద్ధి, నైపుణ్యం, మరియు సంపదలు కలగటం ఖాయమని అన్నారు.

## మౌలానా కృషితోనే నేడు జాతీయ విద్యా దినోత్సవం

### జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్

**పాడేరు నవంబర్ 11సూర్య న్యూస్:** భారత దేశపు మొట్ట మొదటి విధ్యాశాఖా మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ దేశంలో ఎడ్యుకేషన్ ఫౌండేషన్ స్థాపించడానికి ఎంతో







కృషి చేసారని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం మౌలానా జన్మ దినాన్ని పురస్కరించుకుని కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ముస్లిం పెద్దలతో కలిసి ఆజాద్ చిత్రపటానికి కలెక్టర్ పూలమాల వేసి నివాళులర్పి0చారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆయన కృషిని గుర్తించడం ద్వారా ప్రతి ఏడాది వారి జన్మ దినాన్ని జాతీయ విద్యా దినోత్సవం గా నిర్వహిస్తున్నామని కలెక్టర్ వివరించారు. మౌలానా ఆజాద్ గా అందరికి పరిచితులైన అబుల్ కలాం పేరులో మౌలానా అంటే మాస్టర్ అని, ఆజాద్ అంటే ఉచితం అని అర్థం చెప్పిన కలెక్టర్ ఆయన పెన్ పేరును ఆజాద్ అని పెట్టుకున్నారని విశ్లేసించారు. మైనారిటీ సంక్షేమ శాఖ ఆద్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా. ఎంజే అభిషేక్ గౌడ్, జిల్లా రెవెన్యూ అధికారి కే. పద్మలత ఎపిఎంఐపి పిడి బి.ఎ. రహీం, వక్ఫ్ బోర్డు ఇన్స్పెక్టర్ ఆడిటర్ అహమద్ మొహిద్దీన్, తితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ విద్యా దినోత్సవం

**రాయదుర్గం నవంబర్ 11 సూర్య న్యూస్** అబ్దుల్ కలాం ఆజాద్ జన్మదినాన్ని ఘనంగా జాతీయ విద్యా దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు రాయదుర్గం మండలంలోని 74




ఉడేగోళం గ్రామంలో ఉన్న కే.టీ.ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ. స్వతంత్ర భారత దేశంలో జాతీయ విద్యా వ్యవస్థకు ప్రతిష్టమైన పూనదలు వేసిన తొలి విద్యాశాఖ మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ పరిపాలనలో ఆయన జైలుకు వెళ్లి జీవితాన్ని అనుభవించాడని పత్రికలు స్థాపించాడని ఆయన భారతదేశానికి చేసిన సేవలు మరువరాన్ని అతన్ని పూర్తిగా తీసుకొని విద్యార్థులు విద్యా యొక్క ప్రధాన్యాతాను గురించి చదువుకోవాలని పిలుపునిచ్చారు. విచ్చేసిన రిటైర్డ్ ఆంగ్ల అధ్యాపకుడు హైబు ఖాన్ మాట్లాడుతూ. విద్యా అంటే జ్ఞానాన్ని సంపాదించుకోవడం మాత్రమే కాదు అని ఇష్టమైన విచారణ సంస్థ పరిష్కారం కోసం విషయాన్ని విద్యార్థుల సభ సందర్భంగా గుర్తుపెట్టుకోవాలని ఆయన చెప్పారు. సినిమా నాలెడ్జ్ పైన ఉన్న దాక్షాన్ని విద్యాసంబంధిత కొత్త విషయాలు తెలుసుకోవడం పైన దృష్టి పెట్టాలని ఆయన తెలిపారు విద్యార్థులకు ప్రైజ్ మనీ అందజేయడానికి నేను సిద్ధంగా ఉన్నానని ఆయన చెప్పారు ఈ సందర్భంగా అధ్యాపక బృందం మరియు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు మోలాన అబ్దుల్ కలాం గొప్పతనాన్ని విద్యా ప్రాధాన్యతను సభకు వ వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా. శ్రీనివాసులు అధ్యాపకులు డా. కె లక్ష్మీనారాయణ ,రాజనీతి శాస్త్ర అధ్యాపకులు బాబు,దేవదాసు, గురుమూర్తి, రఘు, మల్లికార్జున, ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రామ్ ఆఫీసర్లు జి. కోదండరాములు డి నారాయణ ఎన్సిసి క్యాడేట్లు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## మౌలానా కృషితోనే నేడు

# జాతీయ విద్యా దినోత్సవం

### జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్

**పాడేరు నవంబర్ 11సూర్య న్యూస్:** భారత దేశపు మొట్ట మొదటి విధ్యాశాఖా మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ దేశంలో ఎడ్యుకేషన్ ఫౌండేషన్ స్థాపించడానికి ఎంతో కృషి చేసారని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం మౌలానా జన్మ దినాన్ని పురస్కరించుకుని కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ముస్లిం పెద్దలతో కలిసి ఆజాద్ చిత్రపటానికి కలెక్టర్ పూలమాల వేసి నివాళులర్పి0చారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆయన కృషిని గుర్తించడం ద్వారా ప్రతి ఏడాది వారి జన్మ దినాన్ని జాతీయ విద్యా దినోత్సవం గా నిర్వహిస్తున్నామని కలెక్టర్ వివరించారు. మౌలానా ఆజాద్ గా అందరికి పరిచితులైన అబుల్ కలాం పేరులో మౌలానా అంటే మాస్టర్ అని, ఆజాద్ అంటే ఉచితం అని అర్థం చెప్పిన కలెక్టర్ ఆయన పెన్ పేరును ఆజాద్ అని పెట్టుకున్నారని విశ్లేసించారు. మైనారిటీ సంక్షేమ శాఖ ఆద్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా. ఎంజే అభిషేక్ గౌడ్, జిల్లా రెవెన్యూ అధికారి కే. పద్మలత ఎపిఎంఐపి పిడి బి.ఎ. రహీం, వక్ఫ్ బోర్డు ఇన్స్పెక్టర్ ఆడిటర్ అహమద్ మొహిద్దీన్, తితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి వివిధ ఆటల పోటీలకు

# గోరంట్ల జడ్పీహెచ్ బాలికల పాఠశాల విద్యార్థినిలు ఎన్నిక

**గోరంట్ల నవంబర్ 11 సూర్య న్యూస్** పట్టణ కేంద్రంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినిలు వివిధ ఆట పోటీలలో రాష్ట్రస్థాయి ఆట పోటీలకు ఎంపికైనట్లు, అదేవిధంగా రాష్ట్రస్థాయిలో ఇటీవల 9 10వ తేదీలలో రాష్ట్రస్థాయిలో జరిగిన బాల్ బ్యాడ్మింటన్ లో ద్వితీయ స్థానం సంపాదించినట్లు పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు మాధవి లత, వ్యాయామ ఉపాధ్యాయురాళ్లు సూర్యనారాయణమ్మ,, యమున తెలిపారు. ఈ సందర్భంగా వ్యాయామ ఉపాధ్యాయురాళ్లు




మాట్లాడుతూ సాఫ్ట్ బాల్ అండర్ 14 విభాగంలో ఎనిమిదవ తరగతి విద్యార్థిని శ్వేత రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు, అదేవిధంగా 8వ తరగతి విద్యార్థిని పవిత్ర మరియు ఎనిమిదవ తరగతి విద్యార్థిని రూప బేస్ బాల్ లో రాష్ట స్థాయికి ఎంపికైనట్లు, సాఫ్ట్బాల్ అండర్ 17 విభాగంలో పదవ తరగతి విద్యార్థిని సాహిత్య ఎంపికైందని, బాల్ బ్యాడ్మింటన్ అండర్ 14 విభాగంలో 8వ తరగతి విద్యార్థిని పల్లవి రాష్ట్రస్థాయి ఎంపికైనట్లు, బాల్ బ్యాడ్మింటన్ అండర్ 17 విభాగంలో కళ్యాణి రాష్ట్రస్థాయికి ఎంపికైంది, గత త 9వ తేదీ 10వ తేదీ లలో ఏలూరు జిల్లా పెద్దవేగిలో జరిగిన రాష్ట్ర స్థాయి ఆట పోటీలలో గోరంట్ల పట్టణానికి చెందిన పెనుగొండ డిపో ఆర్టీసీ కండక్టర్ రమేష్ పద్మావతి దంపతుల కుమార్తె పదవ తరగతి విద్యార్థిని భవిష్యలక్ష్మి ద్వితీయ శ్రేణిలో నిలచినట్టు వ్యాయామ ఉపాధ్యాయురాళ్లు తెలిపారు. అదేవిధంగా ఈ విద్యార్థినిలు రాష్ట్రస్థాయి నుండి దేశ స్థాయి ఆట పోటీలకు ఎన్నిక కావాలని పాఠశాల ఉపాధ్యాయురా ఆకాంక్షించారు. ఈతరణంలో గోరంట్ల బాలికల పాఠశాల విద్యార్థినులు రాష్ట్రస్థాయికి ఎన్నిక కావడం పట్ల మండల విద్యాధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థి విద్యార్థినులు మరియు ప్రజలు బాలికల పాఠశాల విద్యార్థినిలకు అభినందనలు తెలియజేస్తూ.. హర్షం వ్యక్తం చేశారు.

# క్యాన్సర్ పరీక్షలు పోస్టర్ ఆవిష్కరణ

**పాడేరు నవంబర్ 11సూర్య న్యూస్:** వైద్య ఆరోగ్య మరియుకుటుంబ సంక్షేమ శాఖ ఆంధ్రప్రదేశ్ వారి ఆదేశానుసారంఅందరికి క్యాన్సర్ పరీక్షలు క్యాన్సర్ పై విజయం-స్క్రీనింగ్ తో సాధ్యం పోస్టర్ ఆవిష్కరణ జిల్లా కలెక్టర్ అల్లూరి సీతారామరాజు జిల్లా వారితో తమ కార్యాలయంలో నిర్వహించడం జరిగిందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. జమాల్ భాషా తెలియజేసారు.అల్లూరి సీతారామరాజు జిల్లా లోని 64 పి.హెచ్ సి ల పరిధి 350 టీములను ఏర్పాటు చేయడం జరిగిందని ఈనెల 14. నుండి ఉప కేంద్రాల పరిధి గ్రామాలలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరునికి ప్రత్యేక శిక్షణ కలిగిన యం.యల్.హెచ్.పి, ఎ.ఎన్.ఎం, వైద్య సిబ్బంది ఆశా కార్యాకర్తల సహాయంతో ఇంటింటికి వెళ్లి ఉచితంగా క్యాన్సర్ పరీక్షలు ఇంటి వద్దనే నిర్వహించడం జరుగునని తెలియజేసారు. ఈ స్క్రీనింగ్ పరీక్షలు ద్వార రొమ్ము క్యాన్సర్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్, నోటి క్యాన్సర్ ను ముందస్తు పరీక్షలతో గుర్తించి మొదటి మరియు రెండవ దశలో ఉన్న రోగులకు స్పెషలిస్ట్ పర్యవేక్షణలో పి.హెచ్.సి, సి.హెచ్.సి, ఏరియా ఆసుపత్రి, జి.జి.హెచ్ పాడేరులలో మెరుగైన వైద్యం అందించడం జరుగునని



మూడు మరియు నాలుగవ స్టేజి రోగులకు కె.జి.హెచ్. విశాఖపట్నం లేదా క్యాన్సర్ ఆసుపత్రికి రిఫర్ చేసి మెరువైన వైద్యం అందించడం జరుగునని తెలిపారు. వీటితో పాటు బి.పి, షుగర్, హిమోగ్లోబిన్ పరీక్షలు ఉచితంగా నిర్వహించ చికిత్సలు నిర్వహించ బడునని కావున 18 సం. లు నిండిన ప్రతి ఒక్కరు సంకోచించకుండా పరీక్షలు చేయించు కోవాలని తెలియ జేసారు.పి.హెచ్.సి, డివిజన్ మరియు జిల్లా స్థాయిలో పర్యవేక్షణ టీములను ఏర్పాటు చేసి గ్రామ స్థాయిలో 18 సం. లు నిండిన ప్రతి ఒక్కరికి క్యాన్సర్ పరీక్షలు జరునట్లు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యాక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. జమాల్ బాషా గారు మరియు వైద్య సిబ్బంది పాల్గున్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## ఉమా సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో అన్న సంతర్పణ

**గోపాలపురం నవంబర్ 11 సూర్య న్యూస్:** కార్తీక మాసం పర్వదినాన్ని పురస్కరించుకొని శివాలయాల్లో అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించారు.సోమవారం మండలంలోని జగన్నాధపురం గ్రామంలో శ్రీ ఉమా సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో సుమారు 1500 మందికి అన్న సందర్భంగా నిర్వహించినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. అదేవిధంగా గుడ్డిగూడెం, గోపాలపురం, చిట్యాల, పలు గ్రామాలలో అన్న సంతర్పణ కార్యక్రమం వందలాదిమంది భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొని తీర్థ ప్రసాదాలుప్రసాదాలు స్వీకరించారు.

### గుంతకల్లు నియోజకవర్గానికి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిగా

## దౌల్తాపురం కే ప్రభాకర్ ఎన్నిక

**గుంతకల్లు నవంబర్ 11 సూర్య న్యూస్ :** గుంతకల్లు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గుంతకల్లు నియోజకవర్గానికి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిగా దౌల్తాపురం కే ప్రభాకర్ ని



ఎన్నుకున్నందుకు గుంతకల్లు పట్టణం లోని మైనార్టీ పరిరక్షణ హక్కుల పోరాట సమితి అధ్యక్షులు, కార్యద ర్శులు రక్తనిధికి సంబంధించిన కార్యదర్శులు మాలిక్ వారి మిత్ర బృందం అందరూ కలిసి గుంతకల్లు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ అయినటువంటి దౌల్తాపురం కె ప్రభాకర్ ని శాలువాతో సత్కరించి పూలమాలలతో సమర్పించి వారందరూ ఆయనను అభినందించారు. 2029 ఎన్నికల్లో గుంతకల్లులో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి విజయ డంకా మోగించాలని ఆయన అత్యధిక మెజారిటీతో గెలుపొందాలని మేమందరం మైనార్టీ వర్గాలు ఈ నియోజకవర్గంలో ప్రతి ఇంట తిరిగి ఆయనకు విజయం చేకూరుస్తామని హామీ ఇచ్చారు. ఆయనకు మూడవసారి గుంతకల్లు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిగా ప్రకటించినందుకు మా ప్రియతమ నాయకుడు రాహుల్ గాంధీకి మరియు ఏపీ సీసీ గౌరవ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

### మెరుగైన వైద్యం అందిస్తున్న...

## ప్రభుత్వ డాక్టర్లు

**పామిడి నవంబర్ 11 సూర్య న్యూస్** పట్టణంలో ఉన్నటువంటి ప్రభుత్వ వైద్యశాల నందు రోగులకు ఎక్కడ ఏమాత్రం ఒక్క రూపాయి కూడా డబ్బులు తీసుకోకుండా మెరుగైన




వైద్యం అందిస్తున్నారని రోగులు సోమవారం సూర్య న్యూస్ కి తెలియజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ ప్రైవేటు వైద్యం వద్దు ప్రభుత్వ వైద్యం ముద్దు అనే విధంగా ఇక్కడ పనిచేస్తున్నటువంటి డాక్టర్ శివ కార్తీక్ రెడ్డి ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది ప్రతి ఒక్కరూ వచ్చిన పేషెంట్లను సొంత బంధువుల చూసుకొని అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ అభిమానం పొందుతూ ఏ మాత్రం ఎవరి దగ్గర మనసు నొప్పించకుండా పనిచేస్తున్నటువంటి హెడ్ నర్స్ నర్సులు కమలాకర్ డాక్టర్ వీరితోపాటు చాలామంది డాక్టర్లు కూడా కుల మతాలకు అతీతంగా ఎక్కడ ఎవరిని లేకున్నా అందరిని కోసం సొంత బంధువులకు వారి ఇళ్లలో అనారోగ్యాలు పాలైన పట్టించుకోకుండా డ్యూటీ సమయంలో డ్యూటీ చేస్తూ అందరి కోసం పని చేస్తున్నటువంటి వైద్య సిబ్బంది కొంతమంది లేనిపోని ఆరోపణలు చేసి బ్రష్టు పట్టిస్తున్నారు ఎందుకంటే బయట డాక్టర్లు డబ్బులు తీసుకున్న తర్వాత కూడా గంటల తరబడి క్యూలో నిలబడతారు ఇక్కడ మాత్రం ఒక పది నిమిషాలు సమయం అలస్యం అయితే పట్టుమని అభం శుభం ఎరుగని వారు కలెక్టర్లకు ఫిర్యాదులు చేస్తున్నారు.గతంలో పనిచేసిన వారు ఏ మాత్రం మెరుగైన వైద్యం చేయకుండా వారి దగ్గర లాలూచీపడి కొంతమంది పామిడి పట్టణ ప్రజలు గాలికి వదిలేసేవారు ఇప్పుడు మొరిగిన వైద్యం చేస్తుంటే ఇలాంటి వారిపై ఆరోపణలు చేస్తే ఎలా అని వారి విజ్ఞతకే వదిలేస్తున్నారు ఎందుకంటే ఏమాత్రం పని పాట లేని వారు ప్రజల్లో లేని పోనీ ఆరోపణలు చేస్తూ బ్రష్టు పట్టిస్తున్నారు అవేం పట్టించకుండా మంచి చేసే వారిని ప్రోత్సహిస్తే బాగుంటుందని రోగులు తెలియజేశారు.


### మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్

## సహకారం అపారమైనది

**రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**

**అసెంబ్లీ ఆవరణలో చిత్ర పటానికి పూల మాలలు నివాళి**

**రాజమహేంద్రవరం (సిటీ) నవంబర్ 11సూర్య న్యూస్:** దేశ స్వాతంత్ర్య సముపార్జన,దేశ నిర్మాణంలో మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ సహకారం అపారమైనదని



రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు), తదితరులు పేర్కొన్నారు. మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జయంతి ని పురస్కరించుకుని అసెంబ్లీ ఆవరణలో స్పీకర్ అయ్యన్న పాత్రుడు, ఎమ్మెల్యేలు తదితరులతో కలిసి ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఏటా నవంబరు 11న మన దేశంలో జాతీయ విద్యా దినోత్సవాన్ని నిర్వహిస్తారని, దేశానికి మొదటి విద్యా మంత్రిగా పనిచేసిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ గౌరవార్థం ఈ దినోత్సవాన్ని నిర్వహిచడం జరుగుతుందన్నారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ దూరదృష్టి కారణంగానే దేశంలో ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ), యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) ఏర్పడి, ఉన్నత విద్యకు అత్యున్నత మార్గం ఏర్పడిందన్నారు. ఆజాద్ను దేశంలో ఉన్నత విద్యకు ఊపిరిపోసిన మహనీయునిగా అభివర్ణిస్తుంటారని పేర్కొన్నారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ విద్యాశాఖ మంత్రిగా ఉన్న సమయంలో విద్యా రంగంలో ఆయన చేసిన కృషిని చేశారని కొనియాడారు. మొదటి విద్యా మంత్రిగా, స్వాతంత్ర్యానంతరం దేశంలోని గ్రామీణ పేదలకు, బాలికలకు విద్యను అందించడంపై ఆయన దృష్టి సారించారని గుర్తు చేశారు. దేశాభివృద్ధిలో ఆజాద్ అదించించిన సహకారం స్వాతంత్ర్య ఉద్యమానికి మించినదని కొనియాడారు. దేశానికి, ఉన్నత విద్యకు ఎనలేని సేవ చేసిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ ను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.

# అసెంబ్లీలో కనిపించని శాసన సభ్యులు

**గిరిజన ప్రజానీకానికి సమాధానం చెప్పాలి ...బీజేవైఎం అరకు పార్లమెంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాంగి మత్స్య కొండ బాబు**

**పాడేరు నవంబర్ 11సూర్య న్యూస్:** ప్రజలు ఇచ్చిన పదవులు బాధ్యత అనుకోని" ఈ పదకొండు మంది శాసన సభ్యులు వాళ్ళ నాయకుడు రాష్ట్రానికి అవరసమా..? అనే రోజు లు దగ్గరపడ్డాదని బీజేవైఎం అరకు పార్లమెంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాంగి. మత్స్య కొండ బాబు అన్నారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ ప్రజా సమస్యలు తీర్చే దేవాలయం లాంటిది అసెంబ్లీఅని, కనీస ఆలోచన లేని వాళ్ళకు ఈ పదవులు అవసరమా...? సమావేశం లో పాల్గొనక పోతే రాజీనామా చెయ్యాలని డిమాండ్ చేసారు, ప్రజా గొంతుకై అసెంబ్లీ లో గళం వినిపించాల్సిన శాసన సభ్యులు అసెంబ్లీ సమావేశం లో పాల్గొనక పోవటం బాధాకరమని ఆవేదన వ్యక్తంచేశారు,రాష్ట్ర అభివృద్ధికి ఊతం ఇచ్చే బడ్జెట్ సమావేశం లో పాల్గొని గిరిజన ప్రాంతం అభివృద్ధికి కావాల్సిన నిధులు పై మాట్లాడాల్సిన అవసరం వున్నా నిమ్మకు నీరెత్తి నట్లు ఉండటం దేనికి



సంకేతం అని ప్రశ్నించారు, అసెంబ్లీ కి డుమ్మా కొట్టి అరకు, పాడేరు ఏంఎల్ఏ లు వారి గౌరవ వేతనం వదిలేస్తారా...? లేక తీసుకుంటారా అని ఏద్దేవ చేసారు,అసెంబ్లీ లో గళం వినిపిస్తామని ప్రగల్బాలు పలకడం,తీరా సమావేశం జరిగే సమయం లో అసెంబ్లీ లో పాల్గొనక పోవటం హాస్య స్పదంగా ఉందని అన్నారు, గిరిజన ప్రజలు, యువత శాసన సభ్యులపై పెట్టుకున్న నమ్మకం వమ్ము చేసారన్నారు. అలాగే ఈ రోజు అసెంబ్లీ సమావేశం లో గిరిజన సంక్షేమం కోసం రూ 7,557కోట్లు ,ఆరోగ్య శాఖ కు రూ 18,421కోట్లు, పంచాయతీ రాజ్ శాఖ కు రూ 16,739 కోట్లు వ్యవసాయం అనుబంధ శాఖ రూ 1,855 కోట్ల రూపాయలు బడ్జెట్ కేటాయించడం పట్ల హార్షం వ్యక్తం చేస్తున్నామని అన్నారు.రాష్ట్ర అభివృద్ధి కి ఊతం ఇచ్చేలా ఎన్డిఏ ప్రభుత్వ బడ్జెట్ ఉందని అన్నారు.

## విద్యుత్ ట్రూ అప్ ఛార్జిలను రద్దు చేయాలి:సిపిఎం

**ఆలూరు నవంబర్ 11 సూర్య న్యూస్ :** అధికారంలోకి వచ్చిన తరువాత విద్యుత్ చార్జీలు పెంచమని చెప్పిన ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారం చేపట్టాగానే ట్రూ అప్ ఛార్జి



పేరుతో రాష్ట్ర ప్రజల పై 6వేల కోట్లు రూపాయలు వేశారని తక్షణమే రద్దు చేయాలని సిపిఎం సీనియర్ నాయకులు కెపి.నారా యణ స్వామి ప్రభుత్వని డిమాండ్ చేశారు. సోమవారం సిపిఎం అద్వార్యంలో రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన ప్రజా పోరు కార్యక్రమంలో భాగంగా ఆలూరు మండలంలోని పెద్దహెూతురు, మరకట్టు, మనేకుర్తి, హత్తి బెళగల్, కురవల్లి, అగ్రహారం గ్రామాలలో ప్రజాపోరు కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా కెపి. నారాయణ స్వామి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను వెంటనే అమలు చేయాలనీ ఇం తవరకు ఒక్క పెన్షన్ తప్ప ఏది అమలు చేయలేదన్నారు.గ్యాస్ సిలిండర్లు కూడా ఉచితమన్నారు కానీ చాలామందికి డబ్బులు పడలేదన్నారు. బడికి వెళ్లే పిల్లలకు తల్లికి వందనం,రైతులకు రైతు భరోసా కింద 20వేలు రూపాయలు ఇస్తామని అది అమలు చేయలేదు.ట్రూ ఆఫ్ చార్జీల పేరుతో కరెంటు చార్జీలు విపరీతంగా పెంచి ప్రజల నడ్డి విరుస్తున్నారు. ఒకపక్క పెరిగిన నిత్యావసర వస్తువుల ధరల వల్ల ఉపాధి లేక పేదలు అల్లాడుతుంటే ప్రభుత్వం నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించడంలో విఫలమైందన్నారు. అనంతరం ఆలూరు చెకపోస్ట్ నందు ప్రజాపోరు పోస్టర్లు విడుదల చేశారు.ప్రజా సమస్యలను తెల్సుకుంటూ వచ్చిన సమస్యలన్నిటిని కలిపి ఈ నెల 14వ తేదీన తహసీల్దార్ కార్యాలయం ముందు జరిగే ధర్నాలో ప్రజలు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి షాకీర్,మండల నాయకులు కృష్ణ,మైన,విఠల్,అకిరా నందన్ పాల్గొన్నారు.

### బీజేపీ సంస్థగత నిర్మాణం, కార్యశాల కొరకు సభ్యతం

## వేగవంతం చేయాలి

**బీజేపీ మండల సంస్థగత ఎన్నికల అధికారి సాగెని సింహాచలం**

**పాడేరు నవంబర్ 11సూర్య న్యూస్** పాడేరు మండలం బీజేపీ కార్యాలయంలో బీజేపీ సంస్తాగత నిర్మాణం మరియు కార్యశాల కొరకు మండలం పదధికారులు సమావేశం



జరిగింది .పాడేరు బీజేపీ మండల అధ్యక్షులు పాంగి రవి చంద్ర ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమనికి ముఖ్యతిధిగా జిల్లా బీజేపీ సంస్థగత ఎన్నికల అధికారి పుట్టా గంగయ్య నిమించిన మండల అధికారి సాగెని సింహాచలం మరియు సహా అధికారి లకే అబ్బాయి దొర పాల్గొని పాడేరు మండలంలోగాలా ప్రతి బూత్ కమిటీ వేసి శక్తి కేంద్ర ఇంచార్జి నిమించి మండలం కమిటీ వేయాలని చెప్పడం జరిగింది. ఆ తరువాత మండలం కమిటీ ధ్వారా జిల్లా అధ్యక్షులుఎన్నిక చేయాలనీ వివరించడం జరిగింది.ఈ కార్యక్రమనికి బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు కురుసా ఉమామహేశ్వరరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కురుసా రాజారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి సల్లా రామకృష్ణ, పాడేరు అసెంబ్లీ నాయకుడు కుడుముల వెంకట రమణ, ముఖ్యమైన నాయకులు నాందోలి ఉమామహేష్, కురుసా లక్మయ్యా,పాంగి ఈశ్వరరావు, పాపిటి రాజు మరియు పాడేరు నాయకులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్లు శంకుస్థాపన కార్యక్రమం

**దగదర్తి నవంబర్ 11 సూర్య న్యూస్ :** మండలంలో పెదపుత్తేడు పంచాయతీ లోని రామాలింగాపురం లో సిమెంట్ రోడ్డు పనుల నిమిత్తం కావలి నియోజకవర్గ ఎమ్మెల్యే కావ్యా కృష్ణారెడ్డి ఆదేశాను ప్రకారం స్థానిక టీడీపీ నాయకులు ఆధ్వర్యంలో దగదర్తి మండల టీడీపీ ఇంచార్జి పమిడి రవికుమార్ చౌదరి సిమెంట్ రోడ్లు శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో నెల్లూరు పార్లమెంట్ రైతు ప్రధాన కార్యదర్శి జలదంకి శ్రీహరి నాయుడు, మండల



పార్టీ అధ్యక్షుడు అల్లం హనుమంతరావు, చెన్నూరు గ్రామ యూనిట్ ఇంచార్జి పాపన మల్లిఖార్జున రెడ్డి,బి. టి శ్రీనివాసులు రెడ్డి,ఈదల రావికృష్ణారెడ్డి,నలుబోలు రాధాకృష్ణారెడ్డి, రెడ్డిమాచు రవీంద్ర,గాలిసురేష్,గాలి రమేష్,మల్లిఖార్జున, హజరతయ్య,మరియు టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

### వాడపల్లి వెంకన్న భక్తులకు...

## మరింత భద్రత కల్పించాలి

**రావులపాలెం సీఐ, ఎస్సై తో ఆలయ కమిషనర్ చక్రధరావు**

**ఆత్రేయపురం నవంబర్11 సూర్య న్యూస్:** మడవీధుల్లో ఏడు ప్రదక్షిణాలు చేసే భక్తులకు మరింత కట్టుదిట్టమైన భద్రత కల్పించేందుకు ఏర్పాట్లు నిర్వహించారు. సోమవారం ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్ల సూర్య చక్రధరావు, రావులపాలెం రూరల్ సీఐ సిహెచ్ విద్యాసాగర్, ఎస్ఐ రాము తో కలిసి మడ వీధుల్లో తిరిగి ప్రశ్నించారు. భక్తులు ఏడు ప్రదక్షిణాలు చేస్తున్నప్పుడు, దొంగతనాలు జరుగుతూ కొన్ని వస్తువులు పోవడం తరచు మా





దృష్టికి వస్తుందని కమిషనర్ వివరించారు. భక్తుల మనోభావాలకు ఆటంకం కలగకుండా మరింత భద్రత కల్పించేందుకు రావులపాలెం సీఐ, ఎస్ఐలతో మాట్లాడారు. అనుమానం కలిగిన ప్రతిచోట పోలీస్ భద్రత పెంచి దొంగలపై మరింత నిఘా పెట్టాలని కోరారు.

## మామిడి పూత తెగుళ్ళను నివారించండి

**రైతులకు పంట దిగుబడుల పై రైతులకు అవగాహన సదస్సు**

**ఉద్యాన శాఖ అధికారి శివకుమార్**

**చిన్నగొట్టిగల్లు నవంబర్ 11 సూర్య న్యూస్ :** రైతులు మామిడి పూతకు వచ్చే తెగుళ్ళను నివారిస్తే అధిక దిగుబడులను సాధించవచ్చునని మండల ఉద్యాన శాఖాధికారిణి శివకుమారి తెలిపారు. సోమవారం హెచ్.వో శివకుమారి రైతులకు మామిడి పంట దిగుబడులు పై విస్తృత అవగాహ నలు కల్పించారు.ఈ సందర్భంగా శివకుమారి రైతులతో మాట్లాడుతూ మామిడి తోటల్లో పూత అక్కడక్కడ వస్తుందన్నారు.పూతకు వచ్చిన తోటల్లో తేనె మంచు పురుగులు, పూత గూడు పురుగులు, పక్షి కన్ను తెగులు ఉధృతి పెరుగుతుందన్నారు . నివారణకు



అసిఫేట్ 0.5 గ్రాములు, టెప్లూ బెంజురాన్ 0.5 మిల్లీ మరియు కార్బండాజిమ్ 1 గ్రాము లీటర్ నీటి కి జిగురుకలిపి పిచికారి చేయాలి.పూత రాని తోటల్లో పూత రావడానికి 13-0-45 (మల్టీకే)-10 గ్రాములు మరియు బోరాన్ 1 గ్రాముం యూరియా 5గ్రాములు లీటర్ నీటి కలిపి పిచికారి చేయవలెనన్నారు . మందులు పిచికారి చేసేటప్పుడు చెట్టు మొత్తం తడిచే విధంగా పిచికారి చేయాలి. పూత బాగా విచ్చుకున్నప్పుడు ఎలాంటి మందులు వాడరాదన్నారు.

# వినియోగదారులు తమ హక్కులను తెలుసుకోవాలి

**ఏపీ సిఆర్పియఫ్ రాష్ట్ర అధ్యక్షులు కుడారి తిరిపాలు**

**నెల్లూరు నవంబర్ 11 సూర్య న్యూస్** ఆంధ్రప్రదేశ్ కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు తిరిపాలు రాష్ట్ర రెండవ ఆఫీస్ పి పి కుంట దగ్గర సోమవారం విలేకరులతో మాట్లాడుతూ వినియోగదారులు తమ హక్కులను తెలుసుకోవాలని సూచించారు ఎక్కడా మోసపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు అధికారులు ప్లాస్టిక్ నిషేధాన్ని కఠినంగా అమలు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు ప్లాస్టిక్ తిని ఎన్నో జంతువులు చనిపోయిన సంఘటనలు ఉన్నాయని ఆయన తెలియజేశారు పర్యావరణానికి మానవాళికి ముప్పు అని చెప్పారు విక్రయదారులు నాణ్యత కలిగిన వస్తువులను విక్రయించాలని అధిక ధరలకు విక్రయించడం చట్ట ప్రకారం నేరం అన్నారు గడువు ముగిసిన మందులు వాడకూడదని తెలిపారు కల్తీ ఆహార పదార్థాలు విక్రయించరాదని తెలియజేశారు ప్రభుత్వ మరియు ప్రైవేటు శాఖల్లో సేవల్లో లోపాలపై పరిశీలించాల్సిన అవసరం ఉందని అన్నారు లేస్లు,కుర్ కురే ఇతర జంక్ ఫుడ్స్ తినడం వల్ల చిన్న పిల్లలు అనారోగ్యాలతో బాధపడుతున్న విషయం బాధాకరం అని అన్నారు ఈ విషయంపై ఈమధ్య జిల్లా ఫుడ్ కంట్రోలర్ తో మాట్లాడినట్లు తెలియజేశారు రాష్ట్ర వ్యాప్తంగా అధికారులు ఈ విషయంలో చొరవ తీసుకుని పరిశీలించాలని కోరారు ఫోరం సభ్యులు కూడా బాధ్యతగా ఈ విషయాన్ని పరిశీలించి అధికారులకు, రాష్ట్ర కమిటీకి సమాచారం అందించాలని తెలియజేశారు అధికారులు స్పందించి ప్రతి పాఠశాలల్లో విధిగా అవగాహన బోర్డులను ఏర్పాటు చేస్తే



బాగుంటుందని అభిప్రాయపడ్డారు బాధ్యతగా ఫోరం సభ్యులను సమన్వయం చేసుకుంటూ వినియోగదారుల సమస్యలపై పోరాడుతూ వారికి అందుబాటులో ఉంటూ సమస్యలకు పరిష్కారం చూపుతున్న రాష్ట్ర జాయింట్ సెక్రటరీ నగళ్ళ ఉదయ్ కుమార్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చీదర్ల మల్లిఖార్జున రాష్ట్ర సలహాదారు బసిరెడ్డి రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ చల్లగాలి వెంకట మోహన్ మరియు సభ్యులను ఈ సందర్భంగా ఆయన పత్రికా ముఖంగా అభినందించారు ప్రతి ఒక్కరూ బాధ్యతగా పని చేయాలని కోరారు వినియోగదారులు తమ సమస్యల్ని ఫోరం సభ్యులకు సమాచారం అందించాలని కోరారు. 24/7 ఎప్పుడూ అందుబాటులో ఉంటారని ఆయన తెలియజేశారు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు త్వరలో రాష్ట్ర కమిటీ సమావేశం ఏర్పాటు చేసి సమావేశంలో జంక్ ఫుడ్, ప్లాస్టిక్, తదితర వినియోగదారుల సమస్యలపై చర్చించడం జరిగుతుందని ఆయన తెలియజేశారు.

## టిడిపి సభ్యత్వంతో కార్యకర్తకు
# కొండంత అండ

**సంక్షేమాలతో ప్రజలు సుభిక్షం అంటూ మాట మంతి**

**చిన్న గొట్టిగల్లు మండల క్లస్టర్ ఇన్చార్జ్ కొట్టే శివకుమార్**

**చిన్నగొట్టిగల్లు నవంబర్ 11సూర్య న్యూస్ :** పార్టీ సభ్యత్వం తీసుకొనే ప్రతి కార్యకర్తకు తెలుగుదేశం పార్టీ కొండంత అండగా నిలుస్తుందని క్లస్టర్ ఇన్చార్జ్ కొట్టే శివకుమార్



అన్నారు. శనివారం చిన్నగొట్టిగల్లు మండల కేంద్రంలో కొట్టే శివకుమార్ టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తున్న టీడీపీ పార్టీ సభ్యత్వాన్ని ప్రతి ఒక్కరు తీసుకోవాలని కోరారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన అతి కొద్ది సమయంలోనే ప్రజలకు అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు. పింఛన్ల పెంపు, అన్న క్యాంటీన్లు, మెగా డీఎస్సీ, ఉచితంగా గ్యాస్ సిలిండర్లు వంటి మరెన్నో పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. పనిచేస్తున్న ప్రభుత్వానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.. తెలుగుదేశం పార్టీ అధికార%శీ%లో ఉన్నా లేకున్నా సభ్యత్వ కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని నిర్వహిస్తుందన్నారు. ఈసారి చేపట్టే సభ్యత్వ కార్యక్రమం ఎంతో ముఖ్యమైనది అన్నారు. సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికి ప్రమాదంలో మృతిచెందితే ఐదు లక్షలు రూపాయలును అందజేస్తారని, అలాగే ప్రమాదంలో గాయపడితే నష్టపరిహారం అందిస్తారని అన్నారు. ఇలాంటి సదవకాశాన్ని దేశంలో ఏ పార్టీ అమలు చేయడం లేదన్నారు. అలాగే మండలంలోని ప్రతి తెలుగుదేశం పార్టీ కార్యకర్త, నాయకులు, సభ్యత్వ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొనాలని కోరారు.. ప్రధానంగా మన నాయకులు, శాసనసభ్యులు పులివర్తి నాని ఆదేశాల మేరకు లక్ష్యసాధనకు ప్రతి ఒక్కరూ అంకితభావంతో కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల మైనారిటీ నాయకుడు చోటా మస్తాన్ ఎస్సీ మండల నాయకుడు కాకి రమణ చిట్టి బాబు నాయుడు ఆనంద్ రాజగోపాల్ నాయుడు సురేంద్ర నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ కార్పొరేషన్ రుణాలు అర్హులకే అందాలి

**ప్రజా దర్బార్ పల్నాడు జిల్లా కలెక్టర్ కు వినతి**

**గుంటూరు, పల్నాడు జిల్లాల అధ్యక్షులు చింతరాల మీరయ్య మాదిగ**

**రాయలసీమ కోఆర్డినేటర్ నవంబర్ 11 సూర్య న్యూస్ :** ఎస్సీ కార్పొరేషన్ రుణాలు గుంటూరు పల్నాడు జిల్లాల్లో అర్హులైన వారికే అందేలా చర్యలు తీసుకోవాలని





ఎమ్మార్పీఎస్ఎస్ గుంటూరు పల్నాడు జిల్లాల అధ్యక్షుడు చింతరాల వీరయ్య మాదిగ పేర్కొన్నారు. సోమవారం ఉమ్మడి గుంటూరు పల్నాడు జిల్లా నరసరావుపేట కలెక్టరేట్ లో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో పల్నాడు జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు గారికి వినతి పత్రం అందజేశారు. ఎమ్మార్పీఎస్ఎస్ ఉమ్మడి గుంటూరు పల్నాడు జిల్లాల అధ్యక్షులు చింతిరాల మీరయ్య మాదిగ మాట్లాడుతూ, ఎమ్మార్పీఎస్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మాన్యశ్రీ గౌరవనీయులైన బుంగ సంజయ్ మాదిగ , రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ టి.యం రమేష్ మాదిగ ,ఆదేశాలు మేరకు ,ఎస్సీకార్పొరేషన్ రుణాలను నిజమైన లబ్ధిదారులుకు అందేలాగా చూడాలని, కోరినట్లు తెలిపారు. అలాగే గ్రామాల్లో సంచివాలయం సిబ్బంది రాజకీయ పార్టీలకు అతీతంగా మండలం ఎంపీడీఓ లు గాని కమిటీలు పేరుతో ఎస్సీలను వేధించకుండా రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ప్రవేశపెట్టిన రుణాలను నిజమైన ఎస్సీలబ్ధిదారులుకు అందేలాగా చూడాలని ఆ బాధ్యత గ్రామ స్థాయి సచివాలయం సిబ్బంది పైన, మండలం ఎంపీడీఓ ల పైన ఆధారపడి ఉంటుందన్నారు. వాళ్ళు సక్రమంగా అమలు చేస్తే నిజమైన లబ్ధిదారులుకు రుణాలు అందుతాయి. ఎస్సీలకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా న్యాయం జరుగుతుందన్నారు. అలాగే ఎస్సీ మహిళలకు డ్వాక్రా ద్వారా సబ్సిడీ రుణాలను మంజూరు చేయాలని కలెక్టర్ ను కోరారు.. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ఎస్ పల్నాడు జిల్లా కమిటీ సిహెచ్.సాల్మన్ రాజు, జి. ప్రభుదేవా,నరేష్, రత్నంకుమార్ , గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్ లోపు జాతీయ రహదారుల
# పనులు పూర్తి కావాలి

**వివిధ ప్రాజెక్టుల భూసేకరణ వేగవంతం చేయాలి**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్**

**అనంతపురం నవంబర్ 11సూర్య న్యూస్:** జిల్లాలో ఎన్.హెచ్- 544డి, ఎన్.హెచ్- 67, ఎన్.హెచ్- 544డిడి, ఎన్.హెచ్- 42, ఎన్.హెచ్- 150ఎ జాతీయ రహదారులకు సంబంధించి వచ్చే డిసెంబర్ నెలాఖరులోపు భూసేక రణ పనులు పూర్తి కావాలని జిల్లా కలెక్టర్



డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సంబంధిత అధికా రులను ఆదేశిం చారు. సోమవారం అనంతపురం కలెక్టర్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ఎన్.హెచ్- 544డి, ఎన్.హెచ్- 67, ఎన్.హెచ్- 544డిడి, ఎన్.హెచ్- 42, ఎన్.హెచ్- 150ఎ జాతీయ రహదారులు, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, పవర్ గ్రిడ్ టవర్స్, ఏపీ ట్రాన్స్కో, జెన్కో, ఏపీ సోలార్ కార్పొరేషన్, రైల్వేస్, తదితర ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్.హెచ్- 544డి, ఎన్.హెచ్- 67, ఎన్.హెచ్- 544డిడి, ఎన్.హెచ్- 42, ఎన్.హెచ్- 150ఎ జాతీయ రహదారులకు సంబంధించి సకాలంలో భూమి అప్పగింతలో ఎలాంటి పెండింగ్ ఉంచరాదన్నారు. ఎన్.హెచ్- 67 రహదారికి సంబంధించి ప్రత్యేక టీం ఏర్పాటు చేసి పనులు చేయాలని, అధికారులు నిర్లక్ష్యం వీడి పనిచేయాలని, లేకపోతే చర్యలు తీసుకుంటామన్నారు. భూసేకరణలో ఎదురవుతున్న సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. పవర్ గ్రిడ్ కార్పొరేషన్, పవర్ గ్రిడ్ టవర్స్, ఏపీ ట్రాన్స్కో, జెన్కో, ఏపీ సోలార్ కార్పొరేషన్, రైల్వేస్, తదితర ప్రాజెక్టులకు సంబంధించి క్షేత్రస్థాయిలో పరిశీలించి భూసేకరణ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, డిఆర్ఓ ఏ.మలోల, కలెక్టరేట్ ఈ సెక్షన్ సూపరింటెండెంట్ రియాజుద్దీన్, పవర్ గ్రిడ్ డిజిఎం వెంకన్న, ఎన్.హెచ్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఎడి పై స్కూలు ను ప్రారంభించిన మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి

**ప్రొద్దుటూరు నవంబర్ 11 సూర్య న్యూస్** నూతనంగా నిర్మిస్తున్న ఏడు పై స్కూల్ ను స్థానిక మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి సోమవారం ఉదయం ప్రారంభించారు. స్థానిక కొర్రపాడు రోడ్డులోని ఆదిత్య కాంప్లెక్స్ ఆవరణంలో ఏడి పై స్కూల్ ను జ్యోతి ప్రజలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి మాట్లాడుతూ ఎడిపై స్కూల్ ను కామునూరు గ్రామం సమీపంలో ఏర్పాటు చేయడం వల్ల రాష్ట్రస్థాయిలో పేరు నలుమూలల తెలుస్తుందని తెలిపారు. మరో ముఖ్య అతిథి ఏకే అగర్వాల్ మాట్లాడుతూ టీచింగ్ క్వాలిటీ, గుడ్ కమ్యూనికేషన్, స్కిల్స్ ను విద్యార్థులకు అందుతాయని తెలిపారు. ఎడిపై స్కూలు ముందంజలో ఉందన్నారు. దేశవ్యాప్తంగా ఎడిపై స్కూల్స్ ద్వారా విద్యార్థులకు క్రమశిక్షణ తో కూడిన విద్యను అందిస్తామన్నారు. రాయలసీమలో అనంతపురం, మదనపల్లి తో పాటు ప్రొద్దుటూరు ఎడిపై స్కూల్ ను ఈ ప్రాంతంలోని విద్యార్థులకు అందుబాటులో తీసుకొస్తున్నామని పేర్కొన్నారు. విత్తపు అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ మండల పరిధిలోని






కామునూరు గ్రామం సమీపంలో ఏడి పై స్కూల్ ను 13 ఎకరాల విస్తరణ స్థలంలో నిర్మిస్తున్నామని తెలిపారు. ఈ స్కూల్ మొత్తం ఏసీ క్యాంపస్ రెసిడెన్షియల్ ఏర్పాటు చేస్తున్నామన్నారు . గురుదేవ్ రరామి రెడ్డి మాట్లాడుతూ ఏడి పై చదివే విద్యార్థులు మేధావులుగా తీర్చిదిద్దడమే కాకుండా ఉన్నత స్థితికి చేరుకునేలా విద్యార్థులను తయారు చేసేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో అంతర్ కళాశాలల
## పురుషులు మహిళల వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్షిప్ పోటీలు

**తూర్పుగోదావరి /రాజానగరం నవంబర్ 11 సూర్య న్యూస్:** ఆదికవి నన్నయ్య వర్సిటీ ప్రాంగణంలో పోటీలు జరిగాయి. ముఖ్య అతిథి యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ వై




శ్రీనివాసరావు, రిజిస్టర్ ప్రొఫెసర్ జి సుధాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వి. సి. మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని యువత క్రీడల్లో రాణించాలని పేర్కొన్నారు. అనంతరం నిర్వహించిన ఎంపికల్లో యూనివర్సిటీ పరిధిలోని పలు కళాశాల నుంచి క్రీడాకారులు హాజరై బరువులు ఎత్తారు. ఈ పోటీల్లో పురుషుల విభాగంలో పి ఆర్ డిగ్రీ కళాశాల (కాకినాడ), మహిళలు విభాగంలో కాకినాడకు చెందిన అన్నవరం సత్య దేవి మహిళా డిగ్రీ కళాశాల ఓవరాల్ ఛాంపియన్షిప్ కైవసం చేసుకున్నాయి. అనంతరం గుంటూరు నాగార్జున యూనివర్సిటీ లో జరిగే దక్షిణ భారత వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్షిప్ పోటీల్లో పాల్గొనే ఉత్తమ క్రీడాకారుల జట్టును రిజిస్టర్ జి సుధాకర్ ప్రకటించారు.

## పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం కార్యక్రమంలో
# 26 అర్జీల స్వీకరణ

**రాజమహేంద్రవరం (సిటీ) నవంబర్ 11సూర్య న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక "పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్



సిస్టం" (పి.జి.ఆర్.ఎస్) కార్యక్రమాన్ని జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ నిర్వహించి జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుంచి వివిధ రకాల అర్జీలను స్వీకరించి, వారి కష్టాలను, బాధలను స్వయంగా అడిగి తెలుసుకుని, వెనువెంటనే నేరుగా సంబంధిత స్టేషన్ పోలీసు అధికారులతో జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి ఫిర్యాది దారుల సమస్యలను చట్ట పరిధిలో పరిష్కరించి, సత్వరమే న్యాయం చేయవలసినదిగా ఉత్తర్వులు ఇచ్చినారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గల సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (మీకోసం) కార్యక్రమంలో జిల్లా ఎస్పీ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి విజ్ఞప్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ అర్జీలకు నాణ్యతతోపాటు నిర్దేశించిన సమయంలో పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వివిధ సమస్యల పరిష్కారం కోసం అర్జీదారులు అందించిన వినతులను పరిశీలించి నాణ్యతతో చట్ట పరిధిలో వాటినీ పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. "పి.జి.ఆర్.ఎస్" కార్యక్రమానికి 26 ఫిర్యాదులు రాగా, వీటిలో సివిల్ కేసులు, కుటుంబ సమస్యల గురించి, చీటింగ్ కేసులు, కొట్లాట కేసులు, దొంగతనం కేసులు మరియు ఇతర కేసులకు సంబంధించిన ఫిర్యాదులు స్వీకరించడమైనది. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి (లా అండ్ ఆర్డర్) అల్లూరి వెంకట సుబ్బరాజు ఇన్స్పెక్టర్( ఎస్ బి) శ్రీనివాస రావు,ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## వెటర్న్ జర్నలిస్ట్ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తా..

**: ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి**



**అనంతపురం :** వెటర్న్ జర్నలిస్టు సమస్యలో రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తారని ఆదివారం నాడు అనంతపురం సత్యసాయి జిల్లాల వెటర్న్ జర్నలిస్టుల అసోసియేషన్ అధ్యక్షులు కే బాబ్జాన్, ప్రధాన కార్యదర్శి టి డి జయరామి రెడ్డితో అన్నారు. అన్ని రాష్ట్రాల సీనియర్ జర్నలిస్టులకు నెలకు పదివేల రూపాయల నుండి 15వేల రూపాయలు పెన్షన్ సౌకర్యం ఉన్నదని కానీ ఆంధ్రప్రదేశ్లో వెటర్న్ జర్నలిస్టులకు ఆ సౌకర్యం లేదని అసోసియేషన్ నాయకులు పల్లె సింధూర రెడ్డికి వివరించారు. మన రాష్ట్రంలో జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యం గాని, ఇంటి నివేశ స్థలాలు గాని, పక్కా గృహాలు గాని నిర్మించి ఇవ్వలేదని, మన రాష్ట్రంలో 600కు పైగా వెటర్న్ జర్నలిస్టులు ఉన్నారని ఆమె దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరించే విధంగా ప్రయత్నం చేస్తానని వెటర్న్ జర్నలిస్టు నాయకులకు ఆమె హామీ ఇచ్చారు.

## స్విమ్మింగ్ పోటిల్లో ప్రతిభ చాటుకున్న
# ప్యాపిలి విద్యార్థినిలు

**ప్యాపిలి నవంబర్ 11 సూర్య న్యూస్ :** రాష్ట్ర స్థాయి స్విమ్మింగ్ పోటిల్లో ప్యాపిలి బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినిలు రికార్డ్ స్థాయిలో పథకాలు సాధించినట్లు ప్రధానోపాధ్యాయులు సరళాదేవి, పిడి విజయలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీల్లో ప్యాపిలి స్థానిక బాలికల ఉన్నత పాఠశాల పిడి విజయలక్ష్మి ఆధ్వర్యంలో స్విమ్మింగ్ పోటీల్లో



పాల్గొన్న విద్యార్థులు అద్భుత ప్రదర్శనతో రికార్డు స్థాయిలో పథకాలు సాధించారన్నారు . ఈ నెల 05 నుంచి 07వ తేది వరకు పల్నాడు జిల్లా నరసరావుపేటలో నిర్వహించిన 68వ ఎస్ జిఎఫ్ఐ అంతర్ జిల్లా బాలికల స్విమ్మింగ్ పోటీల్లో అండర్ 17 బాలికల విభాగంలో కే.వైశాలి 100 మీటర్ల ఫ్రీ స్టైల్ , 50 మీటర్ల బ్యాక్ స్ట్రోక్ లలో రెండు బంగారు పథకాలు, ఎం.అర్చన 100 మీటర్ల ఫ్రీ స్టైల్ లో కంస్యం, బి. సురేఖ 50 మీటర్ల బ్యాక్ స్ట్రోక్, 50 మీటర్ల ఫ్రీ స్టైల్ లలో వెండి మరియు కాంస్యం పథకాలు సాధించినట్లు తెలిపారు. విజేతలైన విద్యార్థినిలకు పథకాలు మరియు ప్రశంసా పత్రాలు ప్రధాన ఉపాధ్యాయులు అందజేశారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పథకాలు సాధించిన విద్యార్థినిలను అభినందించారు.

## చట్టం ఎవరికి చుట్టం కాదు: ఎస్సై నిరంజన్ రెడ్డి

**పెద్దకడబూర్ నవంబర్ 11 సూర్య న్యూస్** మండల పరిధిలో ని కల్లుకుంట గ్రామం నందు ఎమ్మిగనూరు సబ్ డివిజన్ పోలీస్ ఆఫీసర్ ఎం ఉపేంద్ర బాబు గ్రామాన్ని సందర్శించి గ్రామ ప్రజలతో సమావేశం ఏర్పాటు చేసి ప్రజలందరూ కూడా గొడవలు కొట్లాటలకు దూరంగా ఉండాలని డి.ఎస్.పి ఉపేంద్ర బాబు తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ చట్టం ఎవరికి చుట్టం కాదని కేసు



నమోదు కావడంవల్ల ఏవిధంగా నష్టపోతారో పూర్తిగా వివరించి ఆయన తెలియజేశారు. గొడవపడే ముందు కొద్దిసేపు ఆలోచన చేస్తే దాదాపు చాలావరకు నేరాలు తగ్గుతాయని చెప్పారు. దానితోపాటు వాహనాలు నడిపినప్పుడు అన్ని జాగ్రత్తలు తెలుసుకొని రోడ్డు ప్రమాదాలు నివారించాలని అలాగే ఈ మధ్యకాలంలో నేరాలు ఎక్కువ అవుతున్నాయని అవగాహన లేకుండా చాలామంది మోసపోతున్నారు కాబట్టి ఎవరైనా ఫోన్ చేసి ఓటిపులు అడగడం పార్ట్ టైం జాబ్ చేయమనడం అలాంటి వంటి వారికి రెస్పాన్స్ ఇవ్వరాదని మోసపోయిన వారు వెంటనే 19 30 నెంబర్ కు ఫోన్ చేసి వారి యొక్క ఫిర్యాదు నమోదు చేయవలసినదిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోసిగి సర్కిల్ ఇన్స్పెక్టర్ బి ఏ మంజునాథ్ , ఎస్సై నిరంజన్ రెడ్డి , అలాగే పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా
# వేడుకలు నిర్వహించిన లయన్స్ క్లబ్

**యాడికి, నవంబర్ 11 సూర్య న్యూస్** మండలంలోని రాయల చెరువు క్లబ్ నందు లయన్స్ క్లబ్ నందు జాతీయ విద్యా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ముందుగా లయన్స్ అధ్యక్షులు చల్లా సూర్యనారాయణ జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడుతూ మనదేశంలో విద్య అభివృద్ధికి బాటలు వేసిన తొలి బాటసారి అబ్దుల్ కలాం ఆజాద్. ఆయన భారతదేశ మొదటి విద్యా శాఖ మంత్రిగా పని చేశారు. నవంబర్ 11న ఆయన జన్మదినం సందర్భంగా




మన దేశంలో జాతీయ విద్యా దినోత్సవాన్ని జరుపుకుంటారు. 1888 నవంబర్ లో జన్మించిన మౌలానా 1947 ఆగస్టు 15 నుండి అంటే స్వతంత్రం వచ్చిన నాటి నుండి ఫిబ్రవరి రెండు వరకు కేంద్ర విద్యా శాఖ మంత్రిగా సేవలు అందించారు. ఈయన సేవలను గుర్తించిన భర్త ప్రభుత్వం ఈయనకు భారతరత్న అవార్డు సైతం ఇచ్చింది. అంతేకాదు ఈయన పేరిట పలు విద్యాసంస్థలు కూడా నెలకొల్పబడ్డాయి అని చెప్పుకొచ్చారు .2008 న భారత ప్రభుత్వం ఈయన సేవలను గుర్తించి ఆయన జన్మదినాన్ని జాతీయ విద్యా దినోత్సవం గా నిర్ణయించింది. ఈ కార్యక్రమంలో లయన్ సత్యనారాయణ,కుల శేఖరన్న, ఇస్మాయిల్, మురళీకృష్ణ, అల్లా బకాష్ , రామకృష్ణ తదితరులు పాల్గొనడం జరిగింది.

# రాజమండ్రి కలక్టరేట్ పిజిఆర్ఎస్ లో 144 అర్జీలు స్వీకరణ

**స్వీకరించిన అర్జీలను పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలి..జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు**

**రాజమహేంద్రవరం (సిటీ) నవంబర్ 11సూర్య న్యూస్:** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా ప్రజల నుంచి వొచ్చే అర్జిల పరిష్కారం కోసం అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి తెలియ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, సమస్యలు పరిష్కారానికి వచ్చిన ప్రతి ఒక్క అర్జీని 24 గంటల్లోగా అధికారి చూసి పరిష్కార దిశగా చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ లోబడి కలిగి ఉన్న అర్జీలను సత్వరం పరిష్కారం చేయాలని ఈ దిశలో జిల్లా అధికారులు, డివిజన్ , మండల స్థాయి అధికారులు వ్యక్తిగత బాధ్యత తీసుకోవాలని ఆదేశించారు. ఈరోజు స్వీకరించినఅర్జీలు రెవెన్యూ 59, పంచాయతీరాజ్ 22, వ్యవసాయ శాఖ 18, పోలీస్ 18, ఇతర శాఖలు 27 అర్జీలను స్వీకరించటం జరిగింది. అలాగే రాజమహేంద్రవరం రూరల్ ధవళేశ్వరం కు చెందిన షా కృష్ణా కుమారి కి జగనన్న పేదలందరికీ ఇళ్ల స్థలాలు కింద స్థలం కేటాయించినా, ఇప్పటి వరకు స్థలం అప్పగించి



ఉండలేదని అర్జీ అందచేశారు. అలాగే జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం తరపున సంక్షేమ బోర్డ్ ఏర్పాటు చెయ్యాలని, ఇసుక ర్యాంపు లని ప్రభుత్వమే నిర్వహించాలని, భవన నిర్మాణ సామగ్రి ధరలను నియంత్రించాలని అర్జీ అందచేశారు. అలాగే కొవ్వూరు మండలం పసివేదల కి చెందిన షేక్ మూసా తనకు దివ్యాంగుల కేటగిరి కింద సామాజిక భద్రత పెన్షన్ విస్తోందని, స్వయం ఉపాధికి ప్రధాన మంత్రి యోజన కింద యూనిట్ స్థాపన కోసం ప్రోత్సాహం అందివ్వాలి, ఋణ సౌకర్యం కల్పించాలని కోరారు. సోమవారం స్థానిక కలెక్టర్ సమావేశ మందిరంలో జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు , డిఆర్ఓ టి శ్రీరామచంద్రమూర్తి , జిల్లా కోపరేటివ్ అధికారి ఆర్. శ్రీరాములు నాయుడు , సిపివో ఎల్. అప్పల కొండ , డీఎల్ డివోలు పి. వీణా దేవి, స్లివా రెడ్డీ , తదితరులు పాల్గొన్నారు.